APTEL 2009/31957

# నీలగిరి వార్త

మన కోసం మన వార్త తెలుగు దినపత్రిక



భద్రత లేని బతుకులు 2 లో..

**రిపోర్టర్లు కావలెను**

తెలంగాణ, ఏపీ వ్యాప్తంగా 'నీలగిరి వార్త' దినపత్రి కలో పనిచేయడానికి రిపోర్టర్లు కావలెను. వివరాలకు 96765 49223 నంబర్‌లో సంప్రదించగలరు.

-ఎడిటర్

ఏపీ & తెలంగాణ | ఎడిటర్ : గుంటోజు విష్ణుమూర్తి | గురువారం | 18- 09- 2025 | సంపుటి : 16 | సంచిక : 23 | పేజీలు : 13 | వెల : 5/- | అసోసియేట్ ఎడిటర్ : చెన్నూరి అన్వేషి



## తీన్మార్ మల్లన్న కొత్త పార్టీ

- తెలంగాణ రాజ్యసాధన పార్టీగా నామకరణం

హైదరాబాద్- నీలగిరివార్త:

తెలంగాణలో ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న అలియాస్ చింతపండు నవీన్ కుమార్ కొత్త రాజకీయ పార్టీని పెట్టారు. తన పార్టీకి తెలంగాణ రాజ్యసాధన పార్టీగా నామకరణం చేశారు. ఈ మేరకు బంజారాహిల్స్‌లోని తాజ్ కృష్ణా హోటల్‌లో నిర్వహించిన ఒక కార్యక్రమంలో కొత్త రాజకీయ పార్టీ పేరు, జెండాను ఆవిష్కరించారు. తీన్మార్ మల్లన్న పార్టీ జెండాను రెండు రంగులతో ప్రత్యేకంగా రూపొందించారు. కాంగ్రెస్ తరపున ఎమ్మెల్సీ అయిన తీన్మార్ మల్లన్న ఆ తర్వాత పార్టీ వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడినట్లు- పెద్దఎత్తున ఆరోపణలు వచ్చాయి. బీసీ కులగణన సర్వేపై అనుచిత వ్యాఖ్యలు, పార్టీ విధానాలు ఉల్లంఘించడం వంటి చర్యలకు పాల్పడినట్లు కాంగ్రెస్ అధిష్ఠానం సీరియస్ అయ్యింది. దీంతో టీపీసీసీ క్రమశిక్షణ కమిటీ ఈ ఏడాది ఫిబ్రవరి 5న ఆయనకు షోకాజ్

మిగతా 2వ పేజీలో..

## ప్రజలే రాసుకున్న పోరాట
# చరిత్ర మనది

- దాని స్ఫూర్తి ఆధారంగానే తెలంగాణ పోరాటం
- సాయుధ పోరాటంలో మహిళల పాత్ర ఎనలేనిది
- బంధుప్రీతి, ఆశ్రిత పక్షపాతానికి తావులేకుండా పాలన
- విద్యారంగంలో సమూల మార్పులు తీసుకుని వస్తున్నాం
- సరికొత్త ఒరవడిని సృష్టిస్తున్న రైతు సంక్షేమ పథకాలు
- కృష్ణా, గోదావరి నదీజలాలపై రాజీ పడేది లేదు
- తెలంగాణ ప్రజాపాలన దినోత్సవంలో సిఎం రేవంత్ రెడ్డి
- అమరులస్థూపం వద్ద ముఖ్యమంత్రి ఘనంగా నివాళి



### విద్యావిధానంలో సమూల మార్పులు

- పేదరిక నిర్మూలన జరిగేలా ఉండాలి
- దేశానికి రోల్‌మోడల్‌గా తీర్చి దిద్దండి
- అధికారులకు సిఎం రేవంత్ సూచన

2 లో..



హైదరాబాద్- నీలగిరివార్త :

ప్రజలే రాసుకున్న పోరాట చరిత్ర మనదని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. ప్రపంచ ఉద్యమాల్లో సువర్ణాక్షరాలతో లిఖించదగిన పోరాటం మనది. సాయుధ పోరాట స్ఫూర్తితో నిన్నటి నియంత పాలనను పక్కనపెట్టాం అని అన్నారు. పబ్లిక్ గార్డెన్‌లో నిర్వహించిన తెలంగాణ ప్రజా పాలన దినోత్సవంలో జాతీయ జెండాను ఆవిష్కరించిన అనంతరం ఆయన ప్రసంగించారు. బంధుప్రీతి, ఆశ్రిత పక్షపాతానికి మా పాలనలో తావులేదు. స్వేచ్ఛ, సమాన అవకాశాలు, సామాజిక న్యాయంలో రోల్‌మోడల్‌గా ఉన్నాం. ఉన్నత చదువుల ద్వారా మన యువత సత్తా చాటాలి. భవిష్యత్తులో పాఠశాలల రూపురేఖలు మారబోతున్నాయి. విద్యతో పాటు- క్రీడలకు ప్రాధాన్యత ఇస్తున్నాం. త్వరలో రాష్ట్ర విద్యా విధానం తెస్తున్నాం అని అన్నారు. సాయుధ పోరాటంలో మహిళల పాత్ర ఎనలేనిది. చాకలి ఐలమ్మ, మల్లు

మిగతా 2వ పేజీలో..



## జూబ్లీహిల్స్ బైపోల్‌లో ఆ పార్టీదే గెలుపు..
# తేల్చేసిన సర్వే!

- జూబ్లీహిల్స్ బై పోల్ ఇప్పుడు కీలకం
- ఇక్కడ గెలుపు పార్టీలకు ప్రతిష్ఠాత్మకం
- హోరాహోరీ పోరులో గెలుపు ఎవరిది?
- ఇంతకీ గెలుపెవరిది? విజయం వారిదేనా?



చెన్నూరి అన్వేషి-
ప్రత్యేక ప్రతినిధి, నీలగిరివార్త

తెలంగాణ రాజకీయాల్లో జూబ్లీ హిల్స్ బైపోల్ ఇప్పుడు కీలకంగా మారుతోంది. ఇక్కడ గెలుపు ప్రధాన పార్టీలకు ప్రతిష్ఠాత్మకంగా మారుతోంది. అధికార కాంగ్రెస్ ముగ్గురు మంత్రులను రంగంలోకి దించింది. బీఆర్ఎస్ నుంచి కేటీఆర్ గెలుపు బాధ్యతలు స్వీకరించారు. బీజేపీ మద్దతు పార్టీలతో కలిసి గెలుపు కోసం వ్యూహాలు సిద్ధం చేస్తోంది. ఈ సమయంలోనే ఒక ప్రముఖ సర్వే సంస్థ జూబ్లీ హిల్స్ బై పోల్‌లో ఏ పార్టీకి గెలుపుకు అవకాశం ఉందనే అంశాలను వెల్లడించింది. పబ్లిక్ మూడ్ పైన పలు విషయాలను ప్రస్తావించింది.

**హోరాహోరీ పోరులో గెలుపు ఎవరిది?**

జూబ్లీహిల్స్ బై పోల్ లో గెలుపు ఎవరిది. ఇప్పుడు తెలంగాణ రాజకీయాల్లో ఆ విషయం ఆసక్తికరంగా మారుతోంది. వచ్చే నెలలో ఈ ఉప ఎన్నిక షెడ్యూల్ విడుదలయ్యే అవకాశం కనిపిస్తోంది. దీంతో, ముందస్తుగానే ప్రధాన పార్టీలు కసరత్తు

మిగతా 2వ పేజీలో..



## దేశ చరిత్రలో ఆపరేషన్ పోలో
# అతి ప్రధాన ఘట్టం

- నిజాం మెడలు వంచిన సర్దార్ పటేల్
- భారత్ స్వయం సమృద్ధిని సాధిస్తోంది
- ఆపరేషన్ సిందూర్‌తో పాక్‌కు బుద్ధి చెప్పాం
- తెలంగాణ విమోచన దినోత్సవంలో కేంద్రమంత్రి రాజ్‌నాథ్ సింగ్

నిజాం పాలనలో రజాకార్లు అనేక దారుణాలు చేశారని రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అన్నారు. సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్‌లో నిర్వహించిన తెలంగాణ విమోచన దినోత్సవంలో ఆయన జాతీయ జెండాను ఆవిష్కరించి మాట్లాడారు.

2 లో..



### పటేల్ చొరవతో హైదరాబాద్‌కు విముక్తి

- పాక్ అణు బెదిరింపులకు లొంగేది లేదు
- ఆపరేషన్ సిందూర్‌తో మన సత్తా చాటాం
- మధ్యప్రదేశ్ పర్యటనలో ప్రధాని మోడీ



### రైతులు మంచివారే!

- వారి వల్లే మనకు ఆహారం లభ్యం
- పంట వ్యర్థాలతో పర్యావరణ విధ్వంసమా
- కొందరినైనా జైలుకు తరలిస్తే బుద్ధి వచ్చేలా లేదు
- సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ గవాయ్ కీలక వ్యాఖ్యలు

2 లో..

## తెలంగాణ అంటేనే
# త్యాగాల అడ్డా.. పోరాటాల గడ్డ

- అదే పోరాట స్ఫూర్తితో కాంగ్రెస్ నియంతృత్వంపై పోరు
- తెలంగాణ భవన్‌లో జాతీయ జెండా ఎగరేసిన కెటిఆర్



హైదరాబాద్- నీలగిరివార్త :

తెలంగాణ అంటేనే త్యాగాల అడ్డా.. పోరాటాల గడ్డ అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ నియంతృత్వ పోకడలను ఆనాటి తెలంగాణ సాయుధ పోరాటస్ఫూర్తితో ఎదురిద్దాం అన్నారు. మళ్లీ కేసీఆర్ నాయకత్వంలో తిరిగి తెలంగాణను సంక్షేమ బాటలో తీసుకెళ్దామని కేటీఆర్ పిలుపునిచ్చారు. సెప్టెంబర్ 17 జాతీయ సమైక్యతా దినోత్సవం సందర్భంగా తెలంగాణ భవన్‌లో కేటీఆర్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా

మిగతా 2వ పేజీలో..

## మహిళల భద్రతలో
# విశాఖ అగ్రస్థానం

- పివి ఆర్థిక సంస్కరణలతో ముందడుగు
- ఐటి రంగంలో భారత్ బలంగా ఉంది
- వికసిత్ భారత్ లక్ష్యంతో మోడీ కృషి
- సిఎం చంద్రబాబు నాయుడు



విశాఖపట్నం- నీలగిరివార్త :

మహిళల భద్రతలో విశాఖ అగ్రస్థానంలో ఉన్నట్లు ఇటీవల సర్వేలో తేలిందని ఎపి సిఎం చంద్రబాబు నాయుడు తెలిపారు. వివిధ వ్యాపార ఆలోచనలతో యువత ముందుకొచ్చిందని అన్నారు. విశాఖలో అద్భుత వాతావరణం ఉందని, సముద్రం, అందమైన కొండలు ఉన్నాయని, అరకు కాఫీ కూడా చాలా ప్రసిద్ధి చెందిందని కొనియాడారు. 1991 లో పివి నరసింహారావు ఆర్థిక సంస్కరణలు తీసుకువచ్చారని, రెండో తరం సంస్కరణలను తాను తీసుకువచ్చానని చెప్పారు. ఎపికి చెందిన ఆర్థిక మంత్రి దేశ పురోగతిలో తన వంతు పాత్ర పోషిస్తున్నారని అన్నారు. సరైన సమయంలో సరైన నాయకుడు ప్రధాని నరేంద్ర మోడీ అని ప్రధాని మోడీ 75 వ జన్మదిన శుభాకాంక్షలు చంద్రబాబు తెలియజేశారు. ప్రధాని మోడీ దేశానికి అతిపెద్ద ఆస్తి అని ప్రశంసించారు. గత నాయకులు టెలికామ్ రంగంలో సంస్కరణలు చేపట్టలేదని, వాజ్‌పేయీ హయాంలో టెలికామ్ రంగంలో సంస్కరణలు మొదలయ్యాయని పేర్కొన్నారు. మౌలిక సౌకర్యాల రంగంలో అనేక సంస్కరణలు

మిగతా 2వ పేజీలో..



## గడ్చిరోలిలో ఎన్‌కౌంటర్
### ఇద్దరు మహిళా మావోయిస్టుల మృతి

ముంబై- నీలగిరివార్త :

మహారాష్ట్రలో భారీ ఎన్‌కౌంటర్ జరిగింది. గడ్చిరోలి దండకారణ్యంలో భద్రత బలగాలు, నక్సల్స్ మధ్య ఎదురుకాల్పులు చోటుచేసుకున్నాయి. ఇందులో ఇద్దరు మహిళా మావోయిస్టులు మృతి చెందారు. ఎటపల్లి తాలూకాలో మోదస్కే గ్రామాన్ని ఆనుకుని ఉన్న అడవిలో మావోయిస్టుల గట్టా లాస్ సభ్యులు ఉన్నారనిపోలీసులకు సమాచారం అందింది. అప్రమత్తమైన భద్రత బలగాలు, పోలీసులు కూంబింగ్ నిర్వహించాయి. గడ్చిరోలి పోలీసుల ప్రత్యేక యాంటీ-నక్సల్ కమాండో స్క్వాడ్ సీ60 ఐదు యూనిట్లతో పాటు,

మిగతా 2వ పేజీలో..

## ఆరోగ్యశ్రీ నెట్‌వర్క్ ఆస్పత్రుల్లో
# కొనసాగుతున్న సేవల నిలిపివేత

- నెలకు100 కోట్లు ఇస్తామన్న హామీని ఒప్పుకోని నెట్‌వర్క్ ఆస్పత్రులు
- నెలకు కనీసం 500 కోట్లు విడుదల చేయాలని సంఘం డిమాండు
- సమ్మెపై వెనక్కి తగ్గేది లేదని చెప్పిన సంఘం ప్రెసిడెంట్ వద్దిరాజు రాకేష్
- ఆరోగ్యశ్రీ సేవలు నిలిపివేయడం బాధాకరం : సంఘం నేతలు
- తెలంగాణలో వైద్య సేవలు ఆపొద్దు ప్లీజ్ : సీఈవో ఉదయ్ కుమార్ విజ్ఞప్తి



(ప్రత్యేక ప్రతినిధి నీలగిరివార్త) :

తెలంగాణలో అర్ధరాత్రి నుంచే ప్రైవేట్ ఆస్పత్రుల్లో ఆరోగ్య సేవలు నిలిచిపోయాయి. ప్రభుత్వం నెలకు వంద కోట్ల రూపాయలు ఇస్తామని హామీ ఇచ్చినా పట్టువీడని నెట్ వర్క్ ఆస్పత్రులు. నెలకు కనీసం 500 కోట్లు విడుదల చేయాలని పట్టుబడుతున్న నెట్ వర్క్ ఆస్పత్రుల అసోసియేషన్ సమ్మెపై వెనక్కి తగ్గేది లేదని నెట్ వర్క్ ఆస్పత్రుల అసోసియేషన్ ప్రెసిడెంట్ వద్దిరాజు రాకేష్ తెలిపారు. ఆరోగ్యశ్రీ సేవలు యథావిధిగా కొనసాగించాలని ప్రైవేట్ హాస్పిటళ్ల యాజమాన్యాలకు ఆరోగ్యశ్రీ సీఈవో

మిగతా 2వ పేజీలో..

### ఆరోగ్యశ్రీ నిలిపివేయడం బాధాకరం : సంఘనేతలు



ఆరోగ్యశ్రీ పథకం నిలిపివేయడం బాధాకరం. డబ్బులు చెల్లించి వైద్యం చేయించుకోలేని నిరుపేదలు చాలా ఇబ్బంది పడతారు.ఇలాంటి పరిస్థితులు పునరావృతం కాకుండా ప్రభుత్వం చర్యలు చేపట్టాలి.

– బి.రాజాకిషన్‌గౌడ్, కరీంనగర్

### బకాయిలతో భారం



ఆరోగ్యశ్రీ సేవలు అందిస్తున్న ఆసు పత్రులకు ప్రభుత్వం నుంచి రావాల్సిన బకాయిలు పెరిగిపోయాయి. నిర్వహణ భారంగా మారింది. దీంతో సేవలు నిలిపివేశాం.

– విష్ణువర్ధన్‌రెడ్డి, ఆరోగ్యశ్రీ నెట్‌వర్క్ ఆసుపత్రుల అధ్యక్షుడు, ఉమ్మడి జిల్లా



# దేశ చరిత్రలో ఆపరేషన్ పోలో అతి ప్రధాన ఘట్టం

**తెలంగాణ విమోచన దినోత్సవంలో కేంద్రమంత్రి రాజ్‌నాథ్ సింగ్**

**హైదరాబాద్-నీలగిరివార్త :** నిజాం పాలనలో రజాకార్లు అనేక దారుణాలు చేశారని రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అన్నారు. సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్‌లో నిర్వహించిన తెలంగాణ విమోచన దినోత్సవంలో ఆయన జాతీయ జెండాను ఆవిష్కరించి మాట్లాడారు. నిజాం పాలనలో రజాకార్లు అనేక దారుణాలు చేశారు. వారి ఆగడాలు తట్టుకోలేక ప్రజలు తిరగబడ్డారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ సమర్థత వల్ల హైదరాబాద్ సంస్థానం భారత్‌లో కలిసింది. ఆపరేషన్ పోలో దేశ చరిత్రలో గొప్ప ఘట్టం. పటేల్ ముందు నిజాం తన ఓటమిని ఒప్పుకొన్నారు. ఎన్ని ఆటంకాలు ఎదురైనా ధర్మ మార్గంలోనే నడుస్తాం. జాతీయ సమగ్రతను దెబ్బతీసే కుట్రలను తిప్పికొట్టాలని అన్నారు. పటేల్ కలలుగన్న దేశాన్ని నిర్మించేందుకు ప్రధాని మోదీ కృషి చేస్తున్నారు. దేశాన్ని అగ్రస్థానంలో నిలిపేందుకు చర్యలు తీసుకుంటున్నారు. ఇవాళ భారత్ అంటే సాదాసీదా దేశం కాదు. ప్రపంచాన్ని శాసించే స్థాయికి చేరుకుంటున్నాం అని అన్నారు.

# రైతులు మంచివారే!

**సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ గవాయ్ కీలక వ్యాఖ్యలు**

**న్యూఢిల్లీ- నీలగిరివార్త :** పంట వ్యర్థాల దహనంపై దాఖలైన పిటిషన్లపై తాజాగా విచారణ జరిపిన సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. ఇందుకు పాల్పడుతున్న కొంతమందినైనా జైలుకు పంపితేనే మిగితా వారికి గట్టి సందేశం ఇచ్చినట్టవుతుందని వ్యాఖ్యానించింది. రైతులు మనకు అన్నం పెడుతున్నారని, అయితే దాని అర్థం పర్యావరణాన్ని పాడు చేస్తుంటే సైలెంట్‌గా చూస్తూ ఉండమని కాదని సీజేఐ బీఆర్ గవాయ్ అన్నారు.

## మహిళల భద్రతలో విశాఖ అగ్రస్థానం

మొదటిపేజీ తరువాయి..

తీసుకువచ్చారని, ఐటి రంగంలో భారత్ చాలా బలంగా ఉందని అన్నారు. గణితం, ఆంగ్లంలో ముందుండడం కలిసి వస్తోందని చంద్రబాబు స్పష్టం చేశారు. 2047 నాటికి వికసిత్ భారత్ సాధించడానికి, పేదరికాన్ని పూర్తిగా నిర్మూలించేందుకు ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ కంకణం కట్టుకుని పనిచేస్తున్నారని చంద్రబాబు నాయుడు అన్నారు. స్వస్థ్ నారీ స్వశక్తి పరివార్ అభియాన్ కార్యక్రమంలో సీఎం మాట్లాడుతూ.. ఆబిడ్డల ఆరోగ్యం ఏ విధంగా కాపాడాలనే ఉద్దేశంతోనే ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు- తెలిపారు. ప్రధాని మోదీ 11 ఏళ్ల పాలనలో భారత్ ను 11వ ఆర్థిక వ్యవస్థ నుంచి నాలుగో ఆర్థిక వ్యవస్థకు తీసుకువచ్చారని... 2047 నాటికి నెంబర్ వన్ గా తయారవుతామని స్పష్టం చేశారు.

# తెలంగాణ అంటేనే త్యాగాల అడ్డా.. పోరాటాల గడ్డ

మొదటిపేజీ తరువాయి..

కేటీఆర్ మాట్లాడుతూ.. కొందరు విమోచనం అని, మరికొంత మంది విలీనం అని, ఇంకొంత మంది విద్రోహమని రకరకాలుగా అనవచ్చు గాక, కానీ తెలంగాణ సాయుధ పోరాటంలో ఆనాడు లక్షలాది మంది పాల్గొని వేలాది మంది అసువులు భాసారు. ఆనాటి రాచరిక వ్యవస్థకు వ్యతిరేకంగా పోరాడి మనకు స్వేచ్ఛా వాయువులు వచ్చాయంటే ఆనాటి అమరవీరుల త్యాగాలు మనందరికి ఆదర్శం. వారందరికి బీఆర్ఎస్ తరపున, కేసీఆర్, ప్రతి గులాబీ సైనికుడి తరపున వారి అమరత్వానికి శిరసు వంచి వినమ్రంగా నివాళులర్పిస్తున్నాం అని కేటీఆర్ పేర్కొన్నారు. సాయుధ పోరాటం నుంచి మొదలుపెడితే తొలి దశ తెలంగాణ ఉద్యమమైనా, ఆ తర్వాత కేసీఆర్ నాయకత్వంలో జరిగిన మలిదశ పోరాటమైనా, ఇవాల్టికి కూడా ఈ నియంతృత్వ కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా జరుగుతున్న పోరాటమైనా.. వీటన్నింటికి బీజం పడ్డది తెలంగాణ సాయుధ పోరాటంతోనే. ఒక షేక్ బందగీ, దొడ్డి కొమురయ్య, ఆరుట్ల కమలమ్మ, ఆరుట్ల రామచంద్రారెడ్డి, రావి నారాయణరెడ్డి లాంటి ఎంతో మంది పెద్దలు ఆనాడు పోరాట స్ఫూర్తితో బండెనక బండికట్టి అని అద్భుతమైన కవితలు రాశారు. ఆ పెద్దల స్ఫూర్తితో, మరి భవిష్యత్‌లో కూడా ప్రజాస్వామిక ఉద్యమాలు నిర్మిస్తూ తెలంగాణలో తిరిగి సంక్షేమ రాజ్యం రావాలని, రైతు రాజ్యం రావాలని, తెలంగాణ ప్రజలు స్వేచ్ఛగా ఊపిరి పీల్చుకునే, నియంతృత్వ పోకడలు లేని ప్రజాస్వామ్య వాతావరణం రావాలని ఆశయంతో కేసీఆర్ నాయకత్వంలో పోరాటం చేస్తూనే ఉంటామని కేటీఆర్ స్పష్టం చేశారు.

## జూబ్లీహిల్స్ బైపోల్‌లో ఆ పార్టీదే గెలుపు..

మొదటిపేజీ తరువాయి..

మొదలు పెట్టాయి. కాంగ్రెస్ నుంచి బీసీ అభ్యర్థిని బరిలోకి దించాలని భావిస్తున్నారు. అజహరుద్దీన్ ను మండలికి పంపటంతో మరో ఇద్దరు బీసీ అభ్యర్థుల మధ్య పోటీ నెలకొంది. ఎంఐఎం పోటీ పైన స్పష్టత రావాల్సి ఉంది. బీఆర్ఎస్ నుంచి మాగంటి గోపీనాథ్ సతీమణి పోటీ చేయటం దాదాపు ఖాయమైంది. ఇప్పటికే ప్రచారం మొదలు పెట్టారు. బీజేపీ నుంచి అభ్యర్థి ఖరారు పైన చర్చలు జరుగుతున్నాయి. టీడీపీ సైతం ఇక్కడ బీజేపీకి మద్దతుగా నిలవనుంది.

**విజయం వరించేది వారిదేనా? ఇంతకీ గెలుపెవరిది?**

జూబ్లీహిల్స్ బై పోల్ పైన 'కోడ్‌మో-కనెక్టింగ్ డెమోక్రసీ' అనే సంస్థ నిర్వహించిన సర్వే సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఇక్కడ బీఆర్ఎస్ విజయకేతనం ఎగురవేయనుందని ఆ సర్వే వెల్లడించింది. బీఆర్ఎస్ 42.8 శాతం ఓట్లతో ముందంజలో నిలువగా.. హస్తం, కమలం పార్టీలు రెండు, మూడుస్థానాలకు పరిమితం అయినట్లు విశ్లేషించింది. కోడ్‌మో సంస్థ గతంలో కాంగ్రెస్ రాజస్థాన్, మహారాష్ట్ర వంటి రాష్ట్రాల్లో సర్వే చేసిన ఈ సంస్థ ఆంధ్రప్రదేశ్‌లో తెలుగుదేశం పార్టీ తరపున సర్వే నిర్వహించింది. తాజాగా జూబ్లీహిల్స్ ఉపఎన్నికపై ఇటీవల కోడ్‌మో స్వతంత్రంగా టెలిఫోన్ ద్వారా సర్వే చేపట్టింది. దాదాపు రెండు వేలమంది నుంచి అభిప్రాయాలు సేకరించింది. వీరిలో 22.9 శాతం మంది మహిళలు ఉన్నారు. నియోజకవర్గంలోని 19 ప్రాంతాల్లో అన్ని వర్గాల ప్రజల్లో కొత్త ఓటరు మొదలు 50ఏండ్లుపైబడిన వారు ఇందులో ఉండేలా జాగ్రత్తలు తీసుకున్నట్లు వెల్లడించారు.

# భద్రత లేని బతుకులు

- ఆరు దశాబ్దాలుగా మరుగుదొడ్లుకు నోచుకోని ప్రజలు
- అడవి పందులు, విష సర్పాలు నడుమ నివాసం










**నీలగిరి వార్త - ఆదిలాబాద్ ప్రతినిధి :** మంచిర్యాల జిల్లా మందమర్రి కేకే 5 గని అంటే ఓ ప్రత్యేక గుర్తింపు పొందింది. నల్ల నేల నుండి కోల్ ఇండియా స్థాయిలో అనేక హక్కులు సాధించుకున్న ఘనత కార్మికుల ఆరాట పోరాటాలకు చిరునామాగా నిలుస్తుంది ఆ గని అంటే అతిశయోక్తి కాదు. ఆరు దశాబ్దాల క్రితం పురుడుపోసుకున్న మందమర్రి కేకే 5 అనంతరం కొన్నేళ్ల పాటు నడిచిన మరో 5 ఏ భూగర్భ గనులు ఎంతోమంది ఉద్యమ లేదా రాజకీయ నాయకులను తయారు చేసుకున్న ఘనమైన చరిత్ర గనులకు ఉంది. కార్మికులకు కనీస వసతులు సదుపాయాలు లేని సమయం నుండి గడిచిన కొన్నేళ్ల క్రితం వరకు అక్కడ గని కార్మికులకు సైకిల్ షెడ్, తినుబండారాలు హెూటళ్లు, కిల్లీ పాన్ డబ్బాలు, క్షవరం దుకాణాలను జీవనాధారం చేసుకొని ఉన్న కుటుంబాల భద్రతకు బరోసా లేకుండా పోతుంది. వేలాది మంది కార్మికులతో వెలుగు వెలిగిన గనులు కాలక్రమేణా కార్మికుల సంఖ్య తగ్గుముఖం పట్టడంతో కేవలం కార్మికుల పై ఆధారపడిన నిరుపేదలు ఎలాంటి ఆధారం లేకుండా పోతున్నాం అని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కేకే 5 గని పరిసరాలలో నివసిస్తున్న బాధిత కుటుంబాలు మాట్లాడుతు మరో రెండు మూడు సంవత్సరాలలో మూతపడనున్న కేకే 5 గని ప్రాంతంలో సుమారు ముప్పై కుటుంబాలు ఆరు దశాబ్దాలకు పైగా నివసిస్తున్నారని అన్నారు. మాజీ ఎమ్మెల్యేలు నల్లాల ఓదెలు, బాల్క సుమన్ లకు గతంలో తమ బాధలు చెప్పుకున్నట్లు రెండు పడకల ఇళ్లను మొదటి ప్రాధాన్యతలో తమకు కేటాయిస్తామని అన్నారని గుర్తు చేశారు. ఇటీవల కాంగ్రెస్ ప్రభుత్వంలో మంత్రి డాక్టర్ వివేక్ వెంకటస్వామి చొరవతో సుమారు పదిహేడు కుటుంబాలకు రెండు పడకల ఇల్లు కేటాయించడంతో నిలువ నీడ లేని తమ వారికి గూడు దొరికిందని అన్నారు. మరో పద్నాలుగు కుటుంబాలకు డబల్ బెడ్ రూమ్ ఇళ్ళు కేటాయింపు జరగలేదని తద్వారా అడవి పందులు, విష సర్పాలు నడుమ నివాసం ఉంటున్నాం అని అన్నారు. సోలార్ పవర్ ప్లాంట్ నిర్మాణం చేయడం అందుకోసం అక్కడ అడవి ప్రాంతాన్ని చేదును చేయడంతో నిత్యం విష సర్పాలు, తేళ్లు తమ ఇళ్లలోకి వస్తున్నాయి అని గతంలో ఓ గృహిణి పాము కాటుకు గురై మృతి చెందిన ఘటన గుర్తు చేశారు. ముప్పై కుటుంబాలకు కేవలం ఒకేఒక్క త్రాగునీరు పంపు కుళాయి ఉందని తమకు ఊహ తెలిసినప్పటి నుండి మరుగుదొడ్లు లేక బహిర్భూమి కోసం అడవిలోకి వెళ్తున్నట్లు మహిళలు కనపడని ప్రాంతంలో కార్మికులుగా పురుషులు మాత్రమే సంచరించే ప్రాంతంలో ఆత్మగౌరవ సమస్యతో అల్లాడి పోతున్నాం అని మహిళలు బోరుమన్నారు. ఇటీవల కాలంలో గని అధికారులు గని పరిసరాలలో నివసించడం నిషేధం అంటూ నిషేధాజ్ఞలు విధించారని కొన్ని నెలల క్రితం ఏర్పడిన సర్ఫేస్ సబిస్టెన్స్ కారణంగా సుమారు యాభై లారీల మట్టిని ఉపరితల ప్రాజెక్ట్ నుండి తెచ్చి సబిస్టెన్స్ ను మూసివేసినట్లు తెలిపారు. తమకు గత్యంతరం లేక లాంగ్ వాల్ ప్రభావిత ప్రాంతంలో ఉంటున్నట్లు గూడు కోసం తమ గోడు వెళ్లబోసుకున్నారు.

## డబుల్ బెడ్ రూమ్ ఇళ్ళు కేటాయిస్తాం

**- తహసిల్దార్ సతీష్ కుమార్ శర్మ..**

కేకే 5 గని ప్రాంతంలో సుమారు ముప్పై కుటుంబాలకు పైగా నివాసం ఉంటున్నారని వారిలో కొన్ని కుటుంబాలకు డబుల్ బెడ్ రూమ్ ఇల్లు కేటాయించడం జరిగింది అని అన్నారు. మరో మూడు వందల ఇల్లు ఉన్నాయి అని అందులో కేటాయించడం జరుగుతుందని అందుకోసం అర్హులైన వారి జాబితా పరిశీలిస్తున్నట్లు తెలిపారు.

# పటేల్ చొరవతో హైదరాబాద్‌కు విముక్తి

- **పాక్ అణు బెదరింపులకు లొంగేది లేదు**
- **ఆపరేషన్ సిందూర్‌తో మన సత్తా చాటాం**
- **మధ్యప్రదేశ్ పర్యటనలో ప్రధాని మోడీ**

**భోపాల్- నీలగిరివార్త :** నిజాం పాలనలో హైదరాబాద్ సంస్థానంలో అనేక దారుణాలు జరిగాయని ప్రధాని నరేంద్ర మోదీ గుర్తుచేశారు. బుధవారం మధ్యప్రదేశ్‌లోని ధార్ జిల్లాలో నిర్వహించిన బహిరంగ సభలో ఆయన మాట్లాడారు. ఈ రోజు సెప్టెంబర్ 17. ఇది మరో చరిత్రాత్మకమైన రోజు. సర్దార్ వల్లభాయ్ పటేల్ ఎంతో ధైర్య సాహసాలు చూపించి హైదరాబాద్‌ను దేశంలో విలీనం చేశారు. దీంతో నిజాం అకృత్యాల నుంచి సంస్థానానికి విముక్తి లభించింది. దానికి గుర్తుగా హైదరాబాద్ విమోచన దినం నిర్వహిస్తున్నాం అని మోదీ అన్నారు. దేశ ఐక్యత కోసం మన సైనికులు అనేక త్యాగాలు చేశారని కొనియాడారు. అణు ముప్పులకు నవ భారతం భయపడదని మోదీ అన్నారు. ఇది నవభారతం. ఎవరికీ భయపడదు. శత్రువుల భూభాగంలోకి వెళ్లి వారిని మన బలగాలు మట్టుపెట్టాయి. అణుబెదిరింపులకు తలొగ్గదని స్పష్టం చేశారు. పాకిస్థాన్ ఆర్మీ చీఫ్ ఆసీం మునీర్ అణు బెదిరింపులపై మరోసారి స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు. పహల్గాం ఉగ్రదాడికి ఆపరేషన్ సిందూర్ తో భారత్ గట్టి బదులు ఇచ్చిన సంగతి తెలిసిందే. ఈ దాడుల్లో జైషే మహ్మద్ చీఫ్ మసూద్ అజార్ కుటుంబంలోని పలువురు ప్రాణాలు కోల్పోయినట్లు కథనాలు వచ్చాయి. తాజాగా ఈ విషయాన్ని జైషే కమాండర్ మసూద్ ఇలియాస్ కశ్మీరీ అంగీకరించిన సంగతి తెలిసిందే. భారత్ ఆర్మీ తమ రహస్య స్థావరాల్లోకి ప్రవేశించి ఎలా దాడులు చేసిందనే విషయాలను వెల్లడించాడు. పాకిస్థాన్ బుద్ధిని వారు బయటపెట్టారంటూ దీనిని ఉద్దేశించి మోదీ వ్యాఖ్యలు చేశారు. పుట్టిన రోజున మధ్యప్రదేశ్‌లో పర్యటిస్తోన్న ప్రధాని మోదీ.. స్వస్థ్ నారీ - సశక్త్ పరివార్, రాష్ట్రీయ పోషణ్ మాహ్ కార్యక్రమాలను ప్రారంభించారు. మహిళల ఆరోగ్యాన్ని మెరుగుపరచడం, మెరుగైన వైద్య సేవల ద్వారా కుటుంబాలను, దేశాన్ని బలోపేతం చేసే లక్ష్యంతో ఈ పథకాలను తీసుకొచ్చారు.



# ఆరోగ్యశ్రీ నెట్‌వర్క్ ఆస్పత్రుల్లో కొనసాగుతున్న సేవల నిలిపివేత

మొదటిపేజీ తరువాయి..

ఉదయ్ కుమార్ కోరారు. వైద్య సేవల నిలిపివేత నిర్ణయాన్ని వెనక్కు తీసుకోవాలని సీఈవో ఉదయ్ కుమార్ సూచించారు. గడిచిన 21 నెలల్లో 1779 కోట్లను హాస్పిటళ్లకు ప్రభుత్వం చెల్లించిందని ఆయన వెల్లడించారు. ప్రభుత్వం ఏర్పడిన వెంటనే 1375 వైద్య చికిత్సల చార్జీలను సగటున 22 శాతానికిపైగా పెంచము. చార్జీల పెంపు, కొత్త ప్యాకేజీల చేర్పుతో అదనంగా 487.29 కోట్లు పేషెంట్ల కోసం ప్రభుత్వం ఖర్చు చేస్తోందని వెల్లడించారు.

**వైద్య సేవలు ఆపొద్దు : సీఈవోఉదయ్ కుమార్ విజ్ఞప్తి**

ఆరోగ్యశ్రీ నెట్ వర్క్ ఆసుపత్రుల నిర్ణయంపై ఆరోగ్యశ్రీ సీఈవో ఉదయ్ కుమార్ స్పందించారు. తెలంగాణలో ఆరోగ్యశ్రీ సేవలు యథావిధిగా కొనసాగించాలని ప్రైవేట్ హాస్పిటల్స్ యాజమాన్యాలకు విజ్ఞప్తి చేశారు. వైద్య సేవల నిలిపివేత నిర్ణయాన్ని వెనక్కు తీసుకోవాలన్నారు. తెలంగాణలో కొత్త ప్రభుత్వం ఏర్పడిన వెంటనే ఆరోగ్యశ్రీ కింద ఉచిత వైద్య పరిమితిని 5 లక్షల నుండి 10 లక్షలకు పెంచడంతో పాటు, గడిచిన 21 నెలల్లో 1779 కోట్ల రూపాయలు ఆరోగ్యశ్రీ నెట్ వర్క్ హాస్పిటళ్లకు ప్రభుత్వం చెల్లించిందని తెలిపారు. ప్యాకేజీల చార్జీల పెంపు కోసం ప్రైవేటు హాస్పిటళ్ల యాజమాన్యాలు దశాబ్దకాలం ఎదురుచూశాయని, ఈ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే 1375 వైద్య చికిత్సల చార్జీలను సగటున 22 శాతానికిపైగా తెలిపారు. కొత్తగా 163 రకాల ఖరీదైన వైద్య సేవలను ఆరోగ్యశ్రీలో చేర్చి, పేషెంట్లను ప్రభుత్వం ఆదుకుందన్నారు. చార్జీల పెంపు, కొత్త ప్యాకేజీలు చేర్చడంతో అదనంగా 487.29 కోట్లు పేషెంట్ల కోసం ప్రభుత్వం ఖర్చు చేస్తోందన్నారు. ఇదిలా ఉంటే 2014 నుండి 2023 నవంబర్ వరకూ సగటున నెలకు 57 కోట్ల ర్నూపాయల బిల్లుల రూపంలో హాస్పిటళ్లకు చెల్లించామన్నారు. 2023 డిసెంబర్ నుండి 2024 డిసెంబర్ వరకూ సగటున నెలకు 75 కోట్ల రూపాయలు చెల్లించామన్నారు. ప్రస్తుతం నెలకు 95 కోట్లు చెల్లిస్తున్నామని, హాస్పిటళ్ల యాజమాన్యాల విజ్ఞప్తి మేరకు నెలకు వంద కోట్లు చెల్లించేందుకు ప్రభుత్వం అంగీకరించిందని తెలంగాణ ఆరోగ్యశాఖ సీఈవో ఉదయ్ కుమార్ తెలిపారు. హాస్పిటల్స్ యాజమాన్యాలు కోరిన ఇతర సమస్యల విషయంలోనూ తెలంగాణ ప్రభుత్వం సానుకూలంగా ఉందని తెలిపారు. ఈ నేపథ్యంలో ప్రవేటు ఆసుపత్రులలో ఆరోగ్యశ్రీ వైద్య సేవల నిలిపివేత నిర్ణయాన్ని విరమించుకోవాలని హాస్పిటళ్ల యాజమాన్యాలకు విజ్ఞప్తి చేశారు.

## ప్రజలే రాసుకున్న పోరాట చరిత్ర మనది

మొదటిపేజీ తరువాయి..

స్వరాజ్యం, ఆరుట్ల కమలాదేవి సత్తాచాటారు. డ్వాక్రా ఉత్పత్తుల విక్రయానికి మరిన్ని మహిళా మార్టులు ఏర్పాటు చేస్తాం. రైతుల కోసం తెచ్చే పథకాలు సరికొత్త ఒరవడిని సృష్టిస్తున్నాయని అన్నారు.

## విద్యావిధానంలో సమూల మార్పులు

**అధికారులకు సిఎం రేవంత్ సూచన**

**హైదరాబాద్- నీలగిరివార్త :** విద్యావిధానంలో సమూల మార్పులు, ప్రక్షాలళనకు నిర్ణయం తీసుకున్నామని సిఎం రేవంత్ రెడ్డి తెలిపారు. విద్యా విధానంలో మార్పులతో పాటు పేదరిక నిర్మూలన జరగాలని అన్నారు. అంతేగాకుండా తెలంగాణ విద్యావిధానం దేశానికి రోల్ మోడల్ కావాలని అన్నారు. తెలంగాణ నూతన విద్యా విధానంపై సిఎం సమీక్ష జరిపారు. ఈ సందర్భంగా సిఎం మాట్లాడుతూ.. పేదరిక నిర్మూలన జరగాలంటే విద్య ఒక్కటే మార్గం అని అంతర్జాతీయ స్థాయికి మన విద్యా విధానం సరితూగట్లేదని తెలియజేశారు. ఏటా లక్షా 10 వేల మంది ఇంజనీరింగ్ గ్రాడ్యుయేట్లు వస్తున్నారని, ఇంజనీరింగ్ గ్రాడ్యుయేట్లతో 15 శాతం మందికే ఉద్యోగాలు వస్తున్నాయని అన్నారు.

## తీన్మార్ మల్లన్న కొత్త పార్టీ

మొదటిపేజీ తరువాయి..

నోటీసు జారీ చేసింది. అయితే మల్లన్న నుంచి ఎలాంటి వివరణ రాకపోవడంతో మే 1న కాంగ్రెస్ పార్టీ నుంచి ఆయన్ని సస్పెండ్ చేశారు. ఈ మేరకు బీసీ భావజాలాన్ని ప్రజల్లోకి మల్లన్న బలంగా తీసుకెళ్లే ప్రయత్నం చేస్తున్నారు. ఈ క్రమంలోనే తాజాగా తెలంగాణ రాజ్యాధికార పార్టీని ప్రకటించారు. అయితే ఈ పార్టీ తెలంగాణ రాజకీయాల్లో ఎలాంటి పాత్ర పోషిస్తుందో వేచి చూడాల్సిందే.

## గడ్చిరోలిలో ఎన్‌కౌంటర్

మొదటిపేజీ తరువాయి..

అహేరి నుంచి సీఆర్పీఎఫ్ బృందం వెంటనే సెర్చ్ ఆపరేషన్ చేపట్టింది. ఈక్రమంలో మావోయిస్టులు వారిపై విచక్షణారహితంగా కాల్పులు జరిపారు. ఈఘట నలో ఇద్దరు మహిళా మావోయిస్టులు మృతి చెందారు. వారి వద్ద నుంచి ఆటోమేటిక్ ఏకే 47 రైఫిల్ సహా పెద్ద ఎత్తున ఆయుధాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈప్రాంతంలో నక్సల్ వ్యతిరేక కూంబింగ్ కార్యకలా పాలు ఇంకా కొనసాగుతున్నాయని పోలీసులు తెలిపారు.

printed, Published and Owned by GUNTOJU VISHNU MURTHY, Printed at V.M. PRINTERS Plot No : 08, Shiva shankar colony, Kuntloor( vil), Abdulpurmet(mdl), Rangareddy(dist). Telangana. Published at V.M.PUBLICATIONS Plot No : 108, Shiva shankar colony, Kuntloor( vil), Abdulpurmet(mdl),Telangana State. Pin : 501505, Editor : GUNTOJU VISHNU MURTHY, RNI No : APTEL/31957/2009. Cell No : 96765 49223.

## ఘనంగా భీమదేవరపల్లి మండల గ్రామాలలో తెలంగాణ విమోచన వేడుకలు సంబరాలు

**భీమదేవరపల్లి నీలగిరి వార్త న్యూస్ ప్రతినిధి సెప్టెంబర్ 17:**

హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం గ్రామాలలో బుధవారం రోజున తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా ముల్కనూర్ మేజర్ గ్రామపంచాయతీ లో ఎంపీడీవో వీరేశం, కార్యదర్శి పూర్ణచందర్ కాంగ్రెస్ నాయకులు గ్రామ ప్రజలు జాతీయ జెండాను విమోచన దినం సందర్భంగా ఎగురవేసి సంబరాలు జరుపుకున్నారు ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు కొలుగుర్రాజు మీడియా సమావేశంలో మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాటం అనే యుద్ధ స్ఫూర్తి రజాకార్ల వ్యతిరేక పోరాటా ఉనికి ఈ రోజులలో తెలంగాణ ప్రజలు స్వేచ్ఛగా జీవిస్తున్నారంటే ఎంతోమంది త్యాగమూర్తుల ఫలితం అని గుర్తు చేశారు తెలంగాణ విముక్తి విమోచన దినం సెప్టెంబర్ 17 అనే తేదీ గుర్తుకు వస్తే ప్రతి ఒక్క తెలంగాణ పౌరుడికి గుర్తుకొచ్చేది ఆనాటి నైజాం ప్రభుత్వం తెలంగాణ ప్రజలను భయభ్రాంతులకు చేస్తున్న నైజాం ప్రభుత్వం తెలంగాణ ప్రజలను అనగ తొక్కిన తెలంగాణ సాయుధ పోరాట యోధులు నైజాం ప్రభుత్వానికి తిరగబడిన చాకలి ఐలమ్మ కొమరం భీమ్ ఎంతోమంది త్యాగమూర్తులు భూమికోసం భుక్తి కోసం విముక్తి కోసం మరియు దొరలు దొర పెత్తందారు విధానాన్ని నైజం ప్రభుత్వాన్ని ఎదురుగా నిలిచి పోరాడిన త్యాగ మూర్తులు ఎంతో పోరాడినసందర్భంలో ఉన్న అప్పటి హోం మంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ 1947లో ఢిల్లీ నుంచి లక్షల మిల్ట్రీ సాయుధ బలగాలతో హైదరాబాద్ చేరుకొని నైజాం ప్రభుత్వాన్ని అణిచివేసి తెలంగాణ ప్రజానీకం కు స్వేచ్ఛను అందించినసందర్భమే సెప్టెంబర్ 17 తేదీన గుర్తు చేసుకుంటామని ముల్కనూర్ మేజర్ గ్రామపంచాయతీ పూర్ణచందర్ ముస్తాపూర్ కార్యదర్శి వీరన్న కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఆధార రవి మాజీ ఎంపీపీ సరోజన గుర్తు చేశారు ఈ కార్యక్రమంలో అన్ని రాజకీయ పార్టీలు కార్యకర్తలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు



## స్థానిక సంస్థల ఎన్నికలను ప్రభుత్వం వెంటనే నిర్వహించాలి

### తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర కార్యదర్శి కండె సుధాకర్

**భీమదేవరపల్లి నీలగిరి వార్త న్యూస్ ప్రతినిధి సెప్టెంబర్ 17)**



హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ముల్కనూర్ లో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికలను వెంటనే నిర్వహించాలని తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర కార్యదర్శి కండె సుధాకర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికలు తక్షణం నిర్వహించలేని కాంగ్రెస్ ప్రభుత్వం...... ప్రజాపాలన సంబరాలు జరుపుకోవడం విడ్డూరమన్నారు.తెలంగాణ నాలుగున్నర కోట్ల ప్రజల ఆకాంక్ష మేరకు ఏర్పడ్డ తెలంగాణ రాష్ట్రం ఎందరో మేధావుల ప్రాణత్యాగం, విద్యార్థుల బలిదానం, ఉద్యమకారుల పోరాటం, కళాకారుల ఆవేదన,14 సంవత్సరాల సుధీర్గ పోరాట ఫలితంగా తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందన్నారు.అలాంటి తెలంగాణ రాష్ట్రంలో అధికారం చేజిక్కించుకోవడం కోసం ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం అబద్ధాలను ఆడి, ప్రజలను మోసం చేసి,ఆరు గ్యారంటీలు 420 హామీలు,ప్రజలకు ఆశ చూపిన కాంగ్రెస్ ప్రభుత్వం, ప్రజా పాలన పేరిట మార్పు కావాలని ప్రజల్లోకి వెళ్లి ప్రజాస్వామ్య బద్ధంగా ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలు గా వస్తున్న స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించడంలో ఎందుకు వెనకాడుతుందో ప్రజలకు పూర్తిగా అర్థమయిపోయిందన్నారు,

ప్రజా పాలన అంటే ప్రజాస్వామ్య బద్ధంగా వ్యవహరించ బడాలి, గ్రామాల్లో సర్పంచుల పదవీకాలం పూర్తయి,రెండు సంవత్సరాలు గడుస్తున్నా గ్రామాల్లో ప్రత్యేక అధికారుల పరిపాల నడుస్తుందన్నారు.. ఇదేనా ప్రజాస్వామ్యం అని ప్రశ్నించారు.స్వాతంత్ర్యం ఏర్పడి 76 సంవత్సరాల గడుస్తున్నా,భారత రాజ్యాంగం ప్రకారం 28 రాష్ట్రాలు ప్రజాస్వామ్య బద్ధంగా పరిపాలన నడిపిస్తున్నాయన్నారు.29వ రాష్ట్రంగా తెలంగాణ ఏర్పడి 12 సంవత్సరాలు అవుతున్న కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజాస్వామ్యాన్ని మరిచిపోయినట్టేనా అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం జరుపుతున్న ప్రజా పాలన సందర్భంగా ప్రజాస్వామ్యం వర్ధిల్లాలని ఎలా నినదీస్తారన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రజలకు వివరించాలని డిమాండ్ చేశారు.రాష్ట్రంలో యూరియా లేక రైతులు అరిగోష పడుతున్నారు,వేసిన పంటలు ఎర్రబడిపోయి పంటలకు ఎరువులు లేక రైతులు రాత్రి 10 గంటల వరకు ఫర్టిలైజర్ షాపుల ముందు లైన్ లో కట్టి నిల్చోని నిల్చోని ఇబ్బందులు పడుతున్నారన్నారు.ఇదేనా ప్రజా పరిపాలన ప్రశ్నించారు.ఇప్పటికైనా ప్రభుత్వం ప్రజాస్వామ్య బద్దంగా స్థానిక సంస్థల ఎన్నికలలు నిర్వహించాలని డిమాండ్ చేశారు.

## ఒకేరోజు అత్తా అల్లుడు మృతి

### ఫుల్ మద్ది గ్రామంలో ఘటన గ్రామస్తుల కంటతడి

**నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి**





ఒకే రోజు అత్త అల్లుడు మృతిచెందిన ఘటన వికారాబాద్ మండలంలో చోటుచేసుకుంది పూర్తి వివరాల్లోకి వెళితే వికారాబాద్ మండలం పుల్మద్ది గ్రామానికి చెందిన జోగు లక్ష్మమ్మ 60 గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో హైదరాబాదులోని ఒక ఆసుపత్రిలో చికిత్స పొందుతూ బుధవారం ఉదయం మృతి చెందింది మృతురాలు లక్ష్మమ్మ తన కూతురు స్వప్నను తన సొంత గ్రామమైన పులమద్యలోనే శ్రీనివాస్ అనే రైల్వే హోంగార్డుకు ఇచ్చి పెళ్లి చేసింది అత్త చనిపోవడంతో శ్రీనివాస్ వికారాబాద్ పట్టణంలోని ఫ్లెక్సీ ప్రింటింగ్ చేయించుకోవడానికి తీసుకొని తిరిగి వస్తుండగా కొత్తగాడి కనకదుర్గ బార్ దగ్గర రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు.

స్థానికులు ప్రయాణికులు తెలిపిన వివరాల ప్రకారం బైక్పై వెళ్తున్న మృతుల శ్రీనివాస్ (40) యొక్క ద్విచక్ర వాహనం గుంతలో పడడంతో అటుగా వెళుతున్న డిసిఎం టైర్ కిందకి తల వెళ్లి అక్కడికక్కడే మృతి చెందాడు ఇలా ఒకే కుటుంబంలో ఒకేరోజు ఇద్దరు మృతి చెందడంతో ఉల్మది గ్రామంలో త్రీవర విషాదం నెలకొంది మృతుడు శ్రీనివాస్ కు భార్య ఇద్దరు కొడుకులు ఉన్నారు రోడ్డు ప్రమాదంపై కేసు నమోదు చేసుకుని పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు ఇదిలా ఉంటే కొత్తగాడిలోని కనకదుర్గ బార్ నుంచి వచ్చే మురుగునీరు మొత్తం నిరంతరం రోడ్డుపైకి రావడంతో అనేకసార్లు రోడ్డుకు గుంతలు పడడంతో సర్వసాధారణంగా అయిందని దీని కారణంగానే అనేకమంది రోడ్డు ప్రమాదాల గురై ప్రాణాలు కోల్పోతున్నారని. అయినా కూడా సంబంధిత ఆర్ అండ్ బి మున్సిపల్ అధికారులు పట్టించుకోవడంలేదని స్థానిక ప్రజలు మృతుడి కుటుంబ సభ్యుల అగ్రహ వ్యక్తం చేస్తున్నారు ఇప్పటికైనా అధికారులు గుంతల మయమైన రోడ్డును సమస్యను శాశ్వత పరిష్కారం చూపించి మరోసారి రోడ్డు ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

## వర్షానికి కూలిన ఇండ్లు పరిశీలించిన ఎంఐఎం అధ్యక్షుడు మొహీద్ పటేల్

**నీలగిరి వార్త నారాయణఖేడ్ సెప్టెంబర్ 17 :**

నారాయణఖేడ్ మున్సిపాలిటీ పరిధిలోని 12వ వార్డులో ఖాళీగా ఉన్న పాత ఇల్లు వర్షాల కారణంగా కూలిపోయింది. కూలిన ఇంటి గోడలు పక్క ఇళ్లలో నివసిస్తున్న కుటుంబాలకు ఇబ్బందులు కలిగిస్తున్నాయని కాలనీవాసులు తెలిపారు.

ఈ సమస్యపై స్పందించిన నారాయణఖేడ్ ఎంఐఎం అధ్యక్షుడు, న్యాయవాది మొహీద్ పటేల్ అక్కడికి వెళ్లి పరిస్థితిని పరిశీలించారు. అనంతరం మున్సిపల్ అధికారుల దృష్టికి తీసుకెళ్లి, మున్సిపల్ కార్మికుల సహకారంతో కూలిన ఇంటి అవశేషాలు, చెత్తాచెదారాన్ని మరియు గోడలను తొలగింపజేశారు.ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు, ఆహద్ పటేల్, నసీబ్, మున్సిపల్ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.



## నారాయణఖేడ్ మున్సిపాలిటీలో రోడ్డుపై వరి నాట్లు వేసిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు

**నీలగిరి వార్త నారాయణఖేడ్ సెప్టెంబర్ 17 :**

నారాయణఖేడ్ మున్సిపాలిటీలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన నుండి ఏ ఒక్క రూపాయి పని కూడా చేయలేదని నారాయణఖేడ్ బైపాస్ రోడ్ లో గుంతలు పడి ఇటీవల కురిసిన వర్షాలకు గుంతలలో నీరు ఆగి పట్టణ ప్రజలకు తీవ్రంగా ఇబ్బందులు గురవుతున్నారని రోడ్డు పైన వరి నాట్లు వేసి నిరసన తెలిపిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు..

ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ నజీబ్, వైస్ చైర్మన్ పరశురాం పట్టణ పార్టీ అధ్యక్షులు నగేష్ సెట్ మాజీ ఎంపీటీసీ ముజామిల్, మాజీ మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు లాయక్, గోపాల్,మనూర్ మండల పార్టీ అధ్యక్షులు విఠల్ రావు పటేల్, ఖేడ్ మండల పార్టీఉపాధ్యక్షులు నర్సింలు యాదవ్, మాజీ సర్పంచ్లు సంగప్ప, సంజీవ్, మండల పార్టీ యువత అధ్యక్షులు మచ్చేందర్, నాయకులు మాల్గొండ, బషీర్, విఠల్,రాజు ముదిరాజ్, నర్సింలు, తదితరులు ఉన్నారు.



## దాతల సహకారంతో కొనసాగుతున్న అన్నదాన కార్యక్రమాలు

### మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్

### అన్నదాతా సుఖీభవ

**నీలాగిరి వార్త వేములవాడ ప్రతినిధి**



ట్రస్టు ఆధ్వర్యంలో దాతల సహకారంతో 1608 రోజులుగా నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమంలో భాగంగా బుధవారం రోజున లక్ష్మీగణపతి రాజన్న భీమేశ్వర ఆలయం అభాగ్యులకు పేదలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని నేటి అన్నదాతలుగా కూతురి పుట్టినరోజు సందర్భంగా హైదరాబాద్ వాస్తవ్యులు ఆముల్ల కిషన్ రావు జ్యోత్స్న దంపతులు, మోడీ పుట్టినరోజు సందర్భంగా రాపెల్లి శ్రీధర్ లావణ్య దంపతులు పితృపక్షాల సందర్భంగా పెద్దల పేర అన్నదానానికి సహకారం అందించిన దాతలు రాంపల్లి నర్సయ్య శర్మ ప్రసూన కొమ్మిటి బాల్ రెడ్డి బాలలక్ష్మి యామ దేవరాజు సమత శాశ్వత దాతలుగా జువ్వాడి వెంకటేశ్వరరావు స్నేహలత ప్రతాప స్వప్న సంపత్ నగుబోతు రవీందర్ జ్యోతి గణాచారి మఠం శైలజ సాంబశివు దేవరాజు ఉమ బాలచందర్ రాజు రామడుగు శ్రీలత, కొడుకులు కోడళ్లు: ప్రజ్ఞ శరత్చంద్ర శిరీష సాయిచంద్ర దంపతులు, శర్వాణి రవిచంద్ర దంపతులు, హైదరాబాద్ వాస్తవ్యులు చిన్నారులు శ్రీహర్ష సాయికృష్ణ ఉన్నారని, ఒక్క పూటైనా పేదలకు భోజనం అందించ డానికి సహకారం అందించే దాతలు ట్రస్టు సభ్యులను గాని 9246939388 నంబరుకు సంప్రదించాలని ట్రస్టు నిర్వాహకులు మధు మహేష్ కోరారు ఈ కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు మధు మహేష్, వొడ్యాల వేణు, ప్రతాప నటరాజ పసుల శ్రీనివాస్, సగ్గు రాహుల్ రాపెల్లి శ్రీధర్ పిన్నింటి హనుమాండ్లు బిల్ల కృష్ణ, కొల కృష్ణస్వామి తదితరులు పాల్గొన్నారు.

## విజ్ఞాన్ స్కూల్‌లో షీటీమ్ పై అవగాహన కార్యక్రమం

**నీలగిరి వార్త నారాయణఖేడ్ సెప్టెంబర్ 17:**

నారాయణఖేడ్ పట్టణంలోని విజ్ఞాన్ ప్రైవేట్ పాఠశాలలో బుధవారం షీటీమ్ ఏఎస్సై తులసి రామ్ నాయకత్వం ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా షీటీమ్ సభ్యులు విద్యార్థులకు భద్రతా చర్యలు, నేర నివారణ, అత్యవసర పరిస్థితుల్లో తీసుకోవలసిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. అలాగే డయల్ 100, షీటీమ్ హెల్ప్‌లైన్ నంబర్ల వినియోగంపై వివరించారు. ఎటువంటి సమస్యలు ఎదురైనా భయపడకుండా ధైర్యంగా ముందుకు రావాలని విద్యార్థులను ప్రోత్సహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరెస్పాండెంట్ గైనికాడి సురేష్ గౌడ్, ప్రిన్సిపల్ విశ్వనాథ్, అధ్యాపకులు సాయిలు, పి.టి. సురేష్, విద్యార్థినులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## తెలంగాణ విమోచన దినోత్సవం మరియు మోడీ జన్మదినం పురస్కరించుకొని రక్తదాన శిబిరం

**ఎల్కతుర్తి నీలగిరి వార్త ప్రతినిధి**

ఎల్కతుర్తి మండలంలో తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా జెండా ఎగరావేసి దేశ ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ జన్మదినాన్ని పురస్కరించుకొని ఎల్కతుర్తి మండల బీజేపీ అధ్యక్షులు మంతుర్తి శ్రీకాంత్ యాదవ్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు ఈ సందర్భంగా మంతుర్తి శ్రీకాంత్ యాదవ్ మాట్లాడుతూమోడీ కేవలం రాజకీయ నాయకుడు మాత్రమే కాదు సేవా తత్వానికి ప్రతీక చిన్న వయసు నుండి కష్టాలను ఎదుర్కొని సాధారణ టీ అమ్మే బాలుడి నుండి దేశ ప్రధానిగా ఎదగడం ఆయన పట్టుదలకి నిదర్శనం అని పేర్కొన్నారు దేశ అభివృద్ధి కోసం మోడీ చేపట్టిన డిజిటల్ ఇండియా స్వచ్ఛ భారత్ మేక్ ఇన్ ఇండియా ఉజ్వల యోజన జల్ జీవన్ మిషన్ వంటి కార్యక్రమాలు కోట్లాది ప్రజల జీవితాలను మార్చాయని తెలిపారు రక్తదానం ఒక ప్రాణాన్ని కాపాడే పుణ్యకార్యం అని మోడీ ఆశయాలకు తగ్గట్టే ఈ సేవా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని ఆయన అన్నారు రక్తదానానికి ముందుకు వచ్చిన స్వచ్ఛంద దాతలను ఆయన అభినందిస్తూ, "సేవే పరమో ధర్మః" అనే మోడీ స్ఫూర్తిని అనుసరిస్తూ సమాజానికి ఉపయోగపడే పనులు చేయాలని మనం ప్రతిజ్ఞ చేయాలి అని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు కార్యకర్తలు రక్తదాతలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు



## రాష్ట్ర స్థాయి SGF హ్యాండ్ బాల్ క్రీడలకు ఎంపికైన ఖేడ్ మైనారిటీ గురుకుల బాలుర పాఠశాల విద్యార్థులు

**నీలగిరి వార్త నారాయణఖేడ్ సెప్టెంబర్ 17 :**

సంగారెడ్డి అంబేద్కర్ స్టేడియం లో జరిగిన ఉమ్మడి మెదక్ జిల్లా SGF హ్యాండ్ బాల్ క్రీడల్లో నారాయణఖేడ్ పట్టణం లోని మైనారిటీ గురుకుల బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థులు సత్తా చాటారు. అండర్-17 విభాగంలో నలుగురు షారుక్ , ఫయాజ్, ఇర్ఫాన్, షావనజ్ విద్యార్థులు ఉమ్మడి జిల్లా స్థాయిలో మంచి ప్రతిభ కనబరిచారని వీరు రాష్ట్ర స్థాయి హ్యాండ్ బాల్ పోటీలకు ఎంపిక అయినట్టు జిల్లా SGF ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్, జితేందర్, విజయ్, రమేష్ తెలిపారు. వీరు త్వరలో జరగబోయే రాష్ట్ర స్థాయి హ్యాండ్ బాల్ పోటీల్లో పాల్గొంటారని తెలిపారు. జిల్లా స్థాయిలో విజేతగా నిలిచి రాష్ట్ర స్థాయి కి ఎంపిక అయిన విద్యార్థులకు ఖేడ్ మైనారిటీ గురుకుల బాలుర పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి.రాములు వ్యాయామ ఉపాధ్యాయులు అజీజ్, సంతోష్ మరియు పాఠశాల సిబ్బంది విద్యార్థులను అభినందించారు.

ఈ కార్యక్రమంలో ఉమ్మడి మెదక్ జిల్లా నుంచి పి.డి మరియు పి.ఇ.టి లు ఇతర ఉపాధ్యాయులు, విద్యార్థులు, క్రీడా అభిమానులు పాల్గొన్నారు.



# ప్రతి విద్యార్థి అన్ని సబ్జెక్టులపై పట్టు సాధించాలి
# విద్యాలయం ఆవరణ పరిశుభ్రంగా ఉండాలి

- కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఇల్లంతకుంట మండలం

రహీంఖాన్ పేట మోడల్ స్కూల్ లో ఆకస్మిక తనిఖీ

**నీలాగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

ప్రతి విద్యార్థి అన్ని సబ్జెక్టులపై పట్టు సాధించాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు. ఇల్లంతకుంట మండలం రహీంఖాన్ పేట గ్రామంలోని తెలంగాణ మోడల్ పాఠశాలను బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా తరగతి గదులు పరిశీలించి, విద్యార్థులకు ఉపాధ్యాయులు పాఠాలు బోధిస్తున్న తీరును, మధ్యాహ్న భోజనం, పాఠశాలలో విద్యార్థులకు కల్పిస్తున్న మౌలిక సదుపాయాలు, పారిశుద్ధ్య నిర్వహణపై ఆరా తీశారు.

అనంతరం కలెక్టర్ మాట్లాడారు. అన్ని సబ్జెక్టుల పాఠ్యాంశాలు నిత్యం చదివించాలని, రాయించాలని సాధన చేయించాలని సూచించారు. విద్యాలయం ఆవరణ నిత్యం పరిశుభ్రంగా ఉండేలా చూసుకోవాలని అన్ని పాఠ్యాంశాలపై విద్యార్థులకు పట్టు వచ్చేలా మెరుగైన రీతిలో బోధించాలని ఆదేశించారు.



# మహిళల ఆరోగ్యమే కుటుంబానికి బలమైన పునాది

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

మెరుగైన ఆరోగ్య సంరక్షణ సేవల ద్వారా మహిళలు పిల్లల సంపూర్ణ ఆరోగ్యమే లక్ష్యంగా స్వస్థ నారీ స్వసక్తి పరివార్ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం అని శాసనసభ్యులు ముప్పిడివెంకటేశ్వరరావు అన్నారు "స్వస్థ నారీ%-%స్వసక్తి పరివార్" కార్యక్రమం లో భాగంగా కొవ్వూరు టోల్ గేట్ దగ్గర ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ కె ప్రణీత ఆధ్వర్యంలో బుధవారం మెడికల్ క్యాంపు నిర్వహించారు. ఈ క్యాంపు డిప్యూటీ డిఎంహెచ్ఓ జె సంధ్య పర్యవేక్షణలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కొవ్వూరు శాసనసభ్యులు ముప్పిడి వెంకటేశ్వరరావు మున్సిపల్ చైర్ పర్సన్ భావన రత్నకుమారి మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ సూరపనేని చిన్ని హాజరయ్యారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు మాట్లాడుతూ ప్రతి ఇంటిలో ఉన్న మహిళలు ఆరోగ్యంగా ఉంటే ఇంటిలో ఉన్న వారందరూ ఆరోగ్యంగా ఉంటారని ఈ క్యాంపు ద్వారా గర్భిణీ స్త్రీలకు ఉచిత టెస్టులు మందులు అందజేస్తారని గర్భిణీ స్త్రీలకు ప్రత్యేక పోషణ ఆహారం అందజేస్తున్నామని కూటమి ప్రభుత్వం ప్రజల ఆరోగ్యమే లక్ష్యంగా పనిచేస్తుందని ఆయన అన్నారు. ఐసిడిసి సిడిపిఓ కే నాగలక్ష్మి ఆధ్వర్యంలో గర్భిణీ స్త్రీలకు పోషకాహార కిట్టును శాసనసభ్యులు అందజేశారు.

ఈ సందర్భంగా 15 మంది గర్భిణీ స్త్రీలకు ప్రత్యేక వైద్య సేవలు, అలాగే 55 మంది చిన్న వ్యాధులతో బాధపడుతున్న రోగులకు చికిత్సలు అందించబడ్డాయి. మొత్తం 120 మందికి వైద్య సేవలు అందించబడినట్లు వైద్యాధికారిణి తెలిపారు. ఈ కార్యక్రమంలో కొవ్వూరు పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు దాయన రామకృష్ణ, 16వ వార్డ్ కౌన్సిలర్ కండెల రామారావు ఏఎంసీ డైరెక్టర్ జొన్న బాలకృష్ణ 14వ వార్డు బ్రిడ్జిపేట టిడిపి ఇన్చార్జ్ వి ప్రతాప్ డాక్టర్స్ ఎస్ ధర్మరాజు, థెరిసా పాల్ స్పెషలిస్ట్ డాక్టర్స్ కూటమి నాయకులు వైద్య సిబ్బంది, ఆశ కార్యకర్తలు, ఏఎన్ఎంలు పాల్గొన్నారు.



# మహిళలకు క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు

**చీడికాడ నీలగిరి వార్త ప్రతినిధి.**

ప్రభుత్వ ఆదేశాల మేరకు మహిళలకు క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహిస్తున్నట్లు పెదగోగాడ వైద్య అధికారిని కే ఉష చైతన్య తెలిపారు. ఈ పరీక్షల వల్ల మహిళలలో ఉన్న సమస్యలు గుర్తించడమే కాకుండా వారికి ఉన్న రోగ లక్షణాలను గుర్తించి నివారణకు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈ శనివారం నుండి తమ పీహెచ్సీ పరిధిలోగల సచివాలయాల్లో ఈ చికిత్స శిబిరం నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్లు ఏఎన్ఎంలు పాల్గొన్నారు



# అక్రమంగా తరలిపోతున్న రేషన్ బియ్యం పట్టించు కోని రెవిన్యూ అధికారులు

**డుంబ్రిగుడ,: నీలగిరి వార్త ప్రతినిధి**

మండలంలోని అక్రమంగా కోట బియ్యం తరలిపోతున్న రెవెన్యూ శాఖ అధికారులు పట్టించుకోవడంలేదని, ఆదివాసి గిరిజన సంఘం జిల్లా జిల్లా ఉపాధ్యక్షుడు టి సూర్యనారాయణ చెప్పారు. ఈ సందర్భంగా ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ. పాడువ.బంజాలపుట్వరకు ప్రతి రోజు వేకువజామున సమయం 3.%శీశీ%. గంటల నుంచి తెల్లవారు .6.00.వరకు సుమారు5.నుంచి6 ఆటో మీద కోటబియ్యం అక్రమంగా తరలిస్తున్నారు.దీనిపైరెవిన్యూఅధికారులుపట్టించుకోకపోవడంచాలాదుర్మర్గం.ఇప్పట్టికైనసంబంధించిన అధికారులు జోక్యం చేసుకొని అక్రమంగా తరలిస్తున్నకోటబియ్యం ని అడ్డుకట్ట వేయాలనిఆదివాసీ గిరిజన సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు తామర్ల. సూర్యనారాయణ. స్థానిక గ్రామ ప్రజలు కోరారు.



# పద్మశాలి సేవ సంస్థన్ ఆధ్వర్యంలో నిరుపేద కుటుంబంనికి బియ్యం వితరణ

**నీలాగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలో మార్కండేయ నగర్ కాలనీ లో నిరుపేద కుటుంబనికి చెందిన రాపల్లి రాజయ్య ఇటీవల మృతి చెందినాడు నిరుపేద కుటుంబం వలన రాజయ్య భార్య సత్తవ్వ కు వేములవాడ పద్మశాలి సేవ సంస్థన్ ఆధ్వర్యం లో 50 కిలోల బియ్యం వితరణ చేయడం జరిగింది సేవ సంస్థన్ అధ్యక్ష సభ్యులు మాట్లాడుతూ నిరుపేద కుటుంబాలకు సహాయం అందించుటకు పద్మశాలి సేవ సంస్థన్ ఎప్పుడు ముందుంటుందని తెలిపారు ఈ కార్యక్రమంలో అధ్యక్షులు గేంట్యాల రమేష్ మాజీ అధ్యక్షులు సిరిపురం రమేష్ సేవ సంస్థన్ వ్యవస్థాపకులు యెముల శ్రీనివాస్ మద్దిరాల నరేష్ సేవా సంస్థ ప్రధాన కార్యదర్శి తడిగొప్పుల బాలరాజు ఉపాధ్యక్షులు చిందం భగవాన్ క్యాషియర్ వేముల గంగాధర్ ప్రచార కార్యదర్శి చిలుక దేవదాస్ సేవ సంస్థ కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# మూలకు చేరిన ఆర్ ఓ ప్లాంట్ స్పందించని యంత్రాంగం బోరు నీరే విద్యార్థులకు గతి

**చీడికాడ నీలగిరి వార్త ప్రతినిధి**

ప్రభుత్వ పాఠశాలలో విద్య అభ్యసిస్తున్న విద్యార్థులకు సురక్షితమైన తాగునీరు అందించాలని ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఆర్వో ప్లాంట్ మరమ్మతులకు గురై నెలలు గడుస్తున్న అధికారులు మరమ్మతులు చేయించుకోవడంపై సర్వత్తర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. అనకాపల్లి జిల్లా చీడికాడ మండలంలోని వరాహపురం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో నెలకొల్పిన ఆర్వో ప్లాంట్ మరమ్మతులకు గురైంది. ఈ విషయమై ఉపాధ్యాయులు అధికారులకు తెలిపిన అధికారులు స్పందించలేదు దీంతో బోరు నీటినే విద్యార్థులు తాగాల్సిన దుస్థితి నెలకొంది. అధికారులు ఎప్పటికైనా స్పందించి ఆరో ప్లాంట్ మరమ్మత్తులను చేయించి సురక్షితమైన తాగునీరు అందించాలని విద్యార్థులు తల్లిదండ్రులు కోరుతున్నారు.



# కుటుంబాలను స్వశక్తి చేయడమే లక్ష్యం

**డుంబ్రిగూడ: నీలగిరి వార్త ప్రతినిధి**

ఆరోగ్యవంతమైన స్వస్త్ నారీ స్వశక్తి అభియాన్ దోహదపడుతుందని డుంబ్రిగుడ, కిల్లోగుడ పీహెచ్సీల వైద్యాధికారులు రాంబాబు, నజీబ్ లు అన్నారు. మండలంలోని కంద్రుం, అరుకు పంచాయతీ కేంద్రాల్లో స్వస్త్ నారీ శక్తి పరివార్ కార్యక్రమంలో భాగంగా మహిళల ఆరోగ్యం కోసం ప్రత్యేక వైద్య శిబిరాలను నిర్వహించారు. గిరిజన మహిళల్లో రక్తహీనత, క్షయ వ్యాధుల నిర్మూలనకు కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక వైద్య శిబిరాలతో ఆరోగ్య పరిరక్షణకు శ్రీకారం చుట్టిందన్నారు. మహిళ ఆరోగ్య పరిరక్షణకు తోడ్పాటునిచ్చే శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలోజడ్పీటీసీ సభ్యురాలు జానకమ్మ, సర్పంచులు శారద, హరి, హెల్త్ అసిస్టెంట్లు ఎస్. ప్రభాకర్ వైద్యసిబ్బంది పాల్గొన్నారు.



# ఘనంగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పుట్టినరోజు వేడుకలు

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

తాళ్లపూడి మండలం లో ఘనంగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పుట్టినరోజు వేడుకలు తాళ్లపూడి మండల బిజెపి పార్టీ అధ్యక్షులు ఇందుగుల రామకృష్ణ ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా జరిగాయి ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోడీ జన్మదిన వేడుకలో భాగంగా తాళ్లపూడి మండలంలో భారతీయ జనతా పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రక్కిలంక శివాలయం వద్ద మోడీ పేరు మీద అర్చన చేయించడం జరిగింది, తర్వాత విశ్వకర్మ పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు, అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలో మెడికల్ క్యాంపులో పాల్గొనడం జరిగింది, అనంతరం మొక్కలు నాటారు, తర్వాత తాళ్లపూడి సెంటర్లో కేక్ కటింగ్ నిర్వహించారు, ఈ కార్యక్రమంలో ,గోకవరపు జితేందర్ రవి, మల్లిపూడి రాజేష్, వెలుగబంటి బాలకృష్ణ,ఇమ్మని అనసూయమ్మ , కొండేపాటి వెంకటసత్యనారాయణ, తిరుమలశెట్టి కృష్ణ, ప్రగడ సత్యనారాయణ, రవితేజ, సత్య శ్రీ, పాల్గొన్నారు



# మెగా రక్తదాన శిబిరం విజయవంతం

- భారత ప్రధాని నరేంద్ర మోడీ 75 వ జన్మదినం సందర్భంగా 96 యూనిట్ల రక్త సేకరణ

- ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ బాలు

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

కామారెడ్డి జిల్లా కేంద్రంలో జీవనజ్యోతి సేవా సంఘం, కామారెడ్డి రక్తదాతల సమూహం, ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ (ఐవిఎఫ్) ల సంయుక్త ఆధ్వర్యంలో భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ 75 వ జన్మదినాన్ని పురస్కరించుకొని కామారెడ్డి బ్లడ్ సెంటర్లో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో 96 యూనిట్ల రక్తాన్ని సేకరించడం జరిగిందని ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ బాలు కామారెడ్డి రక్తదాతల సమూహ అధ్యక్షులు జమీల్ హైమద్ లు తెలియజేశారు.

ఈ సందర్భంగా డాక్టర్ బాలు, జమీల్ హైమద్ లు మాట్లాడుతూ భారతదేశ ఖ్యాతిని ప్రపంచానికి చాటి చెప్పిన గొప్ప రాజకీయ చతురత కలిగిన మేధావి భారత ప్రధాని నరేంద్ర మోడీ అన్నారు.ప్రపంచంలో వైద్యరంగం ఎంతగానో అభివృద్ధి చెందినప్పటికీ రక్తానికి ప్రత్యామ్నాయ మార్గాలు లేవని,96 మంది రక్తదానానికి ముందుకు రావడం అభినందనీయమని రక్తదానం చేసిన వారి ప్రాణాలను కాపాడాలని,ట్రాఫిక్ నిబంధనలను పాటించాలని ఉద్దేశంతో రక్తదాతలకు హెల్మెట్ లను అందజేయడం జరిగింది.ఈ శిబిరంలో కామారెడ్డి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణారెడ్డి రక్తదానం చేసి యువతకు ఆదర్శంగా నిలిచారు.రక్తదాతలకు కామారెడ్డి రైల్వే ఎస్ఐ సాధు లింబాద్రి ప్రశంస పత్రాలను,హెల్మెట్ లను అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణ రెడ్డి,ఎస్సై సాధు లింబాద్రి లను సన్మానించడం జరిగింది ఈ కార్యక్రమంలో ఎస్ ఆర్ కె కళాశాల ప్రిన్సిపాల్ అమృత దత్తాద్రి,సాందీపని డిగ్రీ కళాశాల అధ్యాపకులు సురేష్,ప్రభాకర్ బద్దం నిశాంత్ రెడ్డి,జీవన్,వెంకటేష్ లు పాల్గొనడం జరిగింది.






# విశ్వకర్మ జయంతి లో పాల్గొన్న కామారెడ్డి ఎమ్మెల్యే

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

బుధవారం కామారెడ్డి మున్సిపల్ పరిధిలో నిర్వహించిన విశ్వకర్మ జయంతికి కామారెడ్డి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరయ్యారు. విశ్వకర్మ జయంతి సందర్భంగా విశ్వబ్రాహ్మణ సంఘం ఆహ్వానం మేరకు దేవునిపల్లి గ్రామంలో సంఘ భవనంలో జెండా ఆవిష్కరించిన అనంతరం పూజా కార్యక్రమంలో కామారెడ్డి శాసన సభ్యులు కాటిపల్లి వెంకట రమణ రెడ్డి పాల్గొన్నారు.



# ప్రధానమంత్రి మోడీ మంత్రి దుర్గేష్ పుట్టినరోజు వేడుకలు

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

కొవ్వూరు మండలం ఐ పంగిడి లో బుధవారం భారత ప్రధాని నరేంద్ర మోదీ , కూటమి మంత్రి వర్యులు కందుల దుర్గేష్ ఇరివురి పుట్టిన రోజు సందర్భంగా ఐ పంగిడి సెంటర్లో కూటమి నాయకుల ఆధ్వర్యంలో ఘణంగా వేడుకలు నిర్వహించారు.కార్యక్రమం బిజేపి నాయకులు పెరుగు పోతురాజు,జనసేన నాయకులు పవన్కళ్యాణ్ పాండవ సేన సభ్యులు ఆధ్వర్యంలో ముందుగా ప్రధానమంత్రి నరేంద్రమోడీకి మంత్రి దుర్గేష్ పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు అనంతరం కూటమి నాయకులు కేకులు కట్ చేశారు కూటమి నాయకులు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మంత్రి కందుల దుర్గేష్ సంపూర్ణ ఆయురారోగ్యాలు కలిగి మరింత ఉన్నంత పదవులు చేపట్టాలని అన్నారు . ఈ కార్యక్రమం లో జనసేన నాయకులు పికే రంగారావు, టిడిపి నాయకులు కృష్ణంరాజు,జనసేన ఏఎంసి డైరెక్టర్ కొప్పాక విజయ్ కుమార్,జనసేన వార్డు మెంబర్ కొడమంచిలి నాగమణి, వాసిరెడ్డి వేంకటేష్, పెరుగు శివ మడిచర్ల నాగరాజు పూటి జగదీష్ ప్రసాద్,మధు,పంగిడి ఈవో ముత్యం జనసేన అధ్యక్షులు కన్నప్పశ్రీ విజయ దుర్గ లారీ ఓనర్స్ అసోసియేషన్ సెక్రెటరీ దుర్గారావు గ్రామస్థులు పాల్గొన్నారు.



# సుబ్రహ్మణ్యేశ్వర స్వామిని దర్శించుంకున్న రజక విద్యా సేవా సంక్షేమ సంఘం అధ్యక్షుడు దేవలూటి శంకర్

**మార్కాపురం, సెప్టెంబర్ 17,నీలగిరివార్త: ప్రతినిధి**

రజక విద్యా సేవా సంక్షేమ సంఘం ఆంధ్రప్రదేశ్ %డ% తెలంగాణ రాష్ట్రాల అధ్యక్షులు దేవలూటి శంకర్ బుధవారం కృష్ణా జిల్లా మోపిదేవి మండలంలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా స్వామివారిని ప్రత్యేకంగా దర్శించుకుని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సంఘం ప్రధాన కార్యదర్శి మోపిదేవి శ్రీనివాస్ , వేణు తదితరులు పాల్గొన్నారు. పూజ అనంతరం అధ్యక్షులు దేవలూటి శంకర్ మాట్లాడుతూ, "శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆశీస్సులతో రెండు తెలుగు రాష్ట్రాల ప్రజలు ఎల్లప్పుడూ సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకుంటున్నాను," అని తెలిపారు. అలాగే, ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ రాష్ట్రాలలో ప్రభుత్వ విభాగాలకు సంబంధించిన పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థినీ విద్యార్థులు మంచి ఫలితాలు సాధించి, ఉన్నత స్థానాల్లో ప్రతిష్ట పెంచాలని ఆయన ఆకాంక్షించారు.



# ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జన్మదిన పురస్కరించుకొని నవపేట్ మండలంలో బిజెపి ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం ఏర్పాటు పార్టీ ఆఫీసు ఎదురుగా జెండా ఆవిష్కరణ

## - బిజెపి మండల అధ్యక్షులు చంద్రకాంత్

**నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి**

ఘనంగా తెలంగాణ విమోచన దినోత్సవం! భారత ప్రధాని నరేంద్ర మోడీ కు జన్మదిన వేడుకలు!! భారీ రక్తదాన శిబిరం!!! ఈరోజు తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా నవాబుపేట మండల కేంద్రంలోని బిజెపి పార్టీ ఆఫీస్ ముందు మండల అధ్యక్షుడు చంద్రకాంత్ చేతుల మీదగా జండా ఆవిష్కరణ చేసి అప్పటి నైజాం పాలన గురించి అలాగే సర్దార్ వల్లభాయ్ పటేల్ చొరవ తీసుకొని భారతదేశంలో తెలంగాణ కలిసేలా చేసినందుకు కృతజ్ఞతలు భావం వ్యక్తం చేశారు గత పాలకులు తెలంగాణ రాకముందు విమోచన దినోత్సవాన్ని అధికారికంగా జరపాలని అభిప్రాయాన్ని వ్యక్తం చేసి దద్దెనెక్కాక ఆ విషయాన్ని మరిచిపోయారని ఇప్పటి ప్రభుత్వం కూడా ఆ విషయంపై నిమ్మకు నీరొచ్చినట్టు వ్యవహరిస్తుందని తెలంగాణ ప్రజల పట్ల చిత్తశుద్ధితో బిజెపి గత మూడు సంవత్సరాల నుండి తెలంగాణ రాష్ట్రంలోని పరేడ్ గ్రామ్స్ లో అధికారికంగా నిర్వహిస్తుందని తెలియజేశారు తదనంతరం భారత ప్రధాని నరేంద్ర మోడీ కి జన్మదిన సందర్భంగా ప్రతి ఏడాది లాగే ఈసారి కూడా నవాబుపేట బీజేపీ మండల శాఖ ఆధ్వర్యంలో భారీ రక్తదాన శిబిరం నిర్వహించాం. గత 5 సంవత్సరాలుగా ఈ శుభ సందర్భంలో మండలంలోని యువకులు, కార్యకర్తలు, నాయకులు విశేషంగా పాల్గొని రక్తదానం చేస్తూ మానవత్వానికి నిదర్శనంగా నిలుస్తున్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఐటీ శాఖలను శ్రీకాంత్ రెడ్డి మండల ఇన్చార్జ్ కృష్ణ గౌడ్ మండల ప్రధాన కార్యదర్శులు ప్రభాకర్ రెడ్డి శ్రీధర్ రావు, మాజీ రాష్ట్ర



కార్యవర్గ సభ్యులు కళ్యాణ్ రావు జిల్లా నాయకులు గలయ్య, ఉపాధ్యక్షులు రత్నం అన్నగారి రాజశేఖర్ రెడ్డి భీమిరెడ్డి కార్యదర్శులు రవీందర్ మహేందర్ యాదవ్ మాజీ సర్పంచ్ రామచంద్రయ్య సీనియర్ నాయకులు మల్లేశం లక్ష్మణ్ మధుసూదన్ రెడ్డి పద్మారావు రామిరెడ్డి రాములు దేవయ్య శివప్రభు పాండు సాయి అరుణ్ మాణిక్యం శేఖర్ యువమోర్చా అధ్యక్షులు శ్రీహరి గౌడ్ శివ ప్రభాకర్ మణికంఠ రెడ్డి హరికృష్ణ వందేమాతరం మరియు వివిధ గ్రామాల భూతాలు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# ఘనంగా దేశ ప్రధానమంత్రి మోడీ జన్మదిన వేడుకలు

**తాండూరు, సెప్టెంబర్ 17 :**

దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. దేశానికి అగ్రస్థానంలో విశ్వ గురువుగా నిలిపాలని ఆకాంక్షిస్తున్న నరేంద్ర మోడీకి బిజెపి పార్టీ పిలుపు మేరకు వికారాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి పటేల్ విజయ్ కుమార్ ఆధ్వర్యంలో వారం రోజులపాటు జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు అని ఏర్పాట్లు పూర్తి చేశారు . వికారాబాద్ జిల్లాలోని తాండూర్ పరిగి నియోజకవర్గం లో యువకుల చే రక్తదాన శిబిరాలు తాండూర్ పట్టణంలో ప్రధాన ఆలయాలలో నేడు ప్రత్యేక పూజ కార్యక్రమాలు అభిషేకాలు నిర్వహించి అన్నదాన కార్యక్రమాలు చేపట్టారు. అదేవిధంగా విద్యార్థులకు చిత్రలేఖనం ఎస్సే రైటింగ్ వంటి కార్యక్రమాలను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి పటేల్ విజయ్ కుమార్ తో పాటు వికారాబాద్ జిల్లా స్థానిక సంస్థల ఎన్నికల ఇంచార్జ్ బాలేశ్వర గుప్తా మాట్లాడుతూ విశ్వ గురువుగా పేరు ప్రఖ్యాతలు సాధించిన మన దేశ ప్రధానమంత్రి చేసిన సేవలు మరువలేనివని అన్నారు. దేశ పౌరుడు తలెత్తుకునే విధంగా ప్రపంచ దేశాలలో సైతం భారతీయుడి ప్రతిభను గుర్తించే విధంగా అహర్నిశలు కృషి చేసిన మహానుభావుడు అని కొనియాడారు హిందువులకే కాక ముస్లింలకు కూడా అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి దేశ ఖ్యాతి కీర్తిని చాటి చెప్పిన వ్యక్తి అని అన్నారు. వారం రోజులపాటు వివిధ కార్యక్రమాలను జన్మదిన సందర్భంగా నిర్వహిస్తున్నట్లుగా తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రతి ఒక్కరు పౌరులు పాల్గొని విజయవంతం చేయాలని అన్నారు . ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు నాగారం మల్లేశం, జిల్లా ఉపాధ్యక్షులు సుదర్శన్ గౌడ్, సీనియర్ రాష్ట్ర నాయకులు మనోహర్ రావు, జిల్లా ఉపాధ్యక్షులు సాయి రెడ్డి, జిల్లా సెక్రటరీ జంటుపల్లి వెంకటేష్, సేవపక్షం జిల్లా కో కన్వీనర్ సాయి చైతన్య, జిల్లా మహిళ మోర్చా అధ్యక్షులు సాహు శ్రీలత, ఓబీసీ మోర్చా అధ్యక్షులు బొప్పి శ్రీహరి, మైనార్టీ మోర్చా అధ్యక్షులు అబ్బాస్, స్టేట్ కన్సిల్ మెంబర్ వాలి శివ కుమార్, టేలిఫోన్ అడ్వజరి మెంబర్ గాజుల శాంతకుమార్, పట్టణ ప్రధాన కార్యదర్శి లు రాజు, శ్రీనివాస, తదితరులు పాల్గొన్నారు.



# విశ్వకర్మ జయంతి వేడుకల్లో ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి

**తాండూరు, సెప్టెంబర్ 17 :**

తాండూరు పరిధిలోని బ్రహ్మంగారి గుట్టలో శ్రీ విరాట్ విశ్వకర్మ జయంతి వేడుకల్లో తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి పాల్గొన్నారు. బుధవారం తాండూరులో కాంజాపూర్ సమీపంలో విశ్వకర్మ జయంతి వేడుకలో పాల్గొని పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ విశ్వకర్మ ల అభివృద్ధి కి తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ బాల్ రెడ్డి, శ్రీనివాసచారి, జర్నలిస్ట్ శ్రీనివాస్ చారి,సంగమేష్, పూలెందర్, తదితరులు పాల్గొన్నారు.



# విశ్వకర్మల అభివృద్ధికి కృషి చేస్తా

## - తాండూరు విశ్వకర్మ జయంతి ఉత్సవంలో

## చీఫ్ వీఫ్ మహేందర్ రెడ్డి వరాల జల్లు

**తాండూరు, సెప్టెంబర్ 17 :**

విశ్వకర్మల అభివృద్ధికి కృషి చేస్తాన్నాని ప్రభుత్వ చీఫ్ వీఫ్ మహేందర్ రెడ్డి అన్నారు. బుధవారం తాండూరులో విశ్వకర్మ జయంతి ఉత్సవంలో చీఫ్ వీఫ్ మహేందర్ రెడ్డి వరాల జల్లు కురిపించారు. తాండూర్ లోని కందనెల్లి రోడ్ లోని విశ్వకర్మ జయంతి వేడుకల్లో మహేందర్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.

విశ్వకర్మలు నిర్వహించిన యజ్ఞంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈసందర్బంగా ఆయన మాట్లాడుతూ గతంలో విశ్వకర్మల కోసం తాను రైతుల వద్ద భూమిని కొనుగోలు చేసి విశ్వకర్మలకు ఇచ్చామని గుర్తు చేశారు. అలాగే తాండూర్ పట్టణంలోని విశ్వకర్మ భవనం అసంపూర్తిగా ఉండడంతో ఐదు లక్షల రూపాయల నిధులు అందించి పూర్తి చేయించినట్లు చెప్పారు. ప్రస్తుతం తాము కేటాయించిన స్థలంలో విశ్వకర్మలు పూజా మందిరాన్ని వీరబ్రహ్మేంద్రస్వామి మఠాన్ని విద్యాలయాన్ని ఏర్పాటు చేసుకునే ప్రతిపాదనలు చేసినందున ఇక్కడ జరిగే ప్రతి అభివృద్ధి కార్యక్రమానికి తన వంతుగా వారు ఒకటి అడిగితే తాను రెండు ఇస్తానంటూ హామీల వర్షం కురిపించారు. రోడ్డు నిర్మాణానికి, భవన నిర్మాణానికి , ప్రహరీ గోడ నిర్మాణానికి ఇలా కావాల్సిన అభివృద్ధి కార్యక్రమాలకు తన వంతుగా నిధులు అందిస్తానని మహేందర్ రెడ్డి హామీ ఇచ్చారు. సంఘ అభివృద్ధి, దైవభక్తి, సామాజిక వికాసం కోసం, విశ్వకర్మలు ఎంతో కృషి చేస్తున్నారని, కష్టాన్ని నమ్ముకుని అభివృద్ధిని నమ్ముకునే ….నమ్మిన వారి కోసం తపించే విశ్వకర్మలకు ఎంతైనా సాయం చేస్తానని చెప్పారు. దీంతో విశ్వకర్మ నాయకులు శ్రీనివాసచారి, జర్నలిస్ట్ శ్రీనివాస్ చారి తో పాటు మిగతా విశ్వకర్మ పెద్దలు మహేందర్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపి శాలువాలతో సన్మానించారు . తీర్థప్రసాదాలను అందించారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ ప్రచార కమిటీ కోఆర్డినేటర్ కరణం పురుషోత్తం రావు, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ స్వప్న, మాజీ కౌన్సిలర్లు మంగలి శీను, నాయకులు పులిందర్, నరేందర్, భగవాన్, సిద్దు, పునీత్, రాజు తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా సీతారామచంద్ర స్వామి వారి మాస కళ్యాణం

**నీలగిరి వార్త, సూర్యాపేట:-**

జిల్లా కేంద్రంలోని బొడ్రాయి బజార్ లో గల శ్రీవేదాంత భజన మందిరంలో బుధవారం సీతారామచంద్ర స్వామి వారికి ప్రత్యేక పంచామృత అభిషేకంతో పాటు మాస కళ్యాణంను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మందిర అధ్యక్షులు రాచర్ల వెంకటేశ్వర రావు, మందిర ప్రధాన అర్చకులు ధరూరి సింగరాచార్యులు మాట్లాడుతూ పునర్వసు నక్షత్రం సందర్భంగా ప్రతి నెల స్వామి వారి ఉత్సవ మూర్తులకు ప్రత్యేక అభిషేకంతో పాటు కళ్యాణం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కళ్యాణం అనంతరం భక్తులందరికీ అన్న ప్రసాదం అందించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అర్చకులు ధరూరి రాఘవాచార్యులు,మందిర కార్యదర్శి నకిరికంటి నాగరాజు, కోశాధికారి సోమా అశోక్, ఈగ వెంకటేశ్వర్లు, సోమా సుమన్, వీరవెల్లి రామ్మూర్తి, సోమా ధనుంజయ్, శీలా శంకర్, చిత్తలూరి శ్రీధర్ ,భక్తులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రజలు 10వ తరగతి వరకు చదువుకునేందుకు పూర్తి స్థాయి ప్రభుత్వ పాఠశాల స్థాపనను బలంగా కోరుకుంటున్నారు

**మల్కాజ్గిరి నీలగిరి వార్త.**

కలెక్టర్ ఆగస్టు 20 నుంచి 23 వరకు అహ్మద్‌గూడలోని డబుల్ బెడ్‌రూమ్ హౌసింగ్ కాలనీలో పర్యాటన చేసి, ప్రజల సమస్యలను వివరంగా తెలుసుకున్నారు. ఈ సందర్భంగా విద్య మరియు ఆరోగ్య (వైద్యం) రంగాల్లోని సమస్యలు ప్రధానంగా గుర్తించబడ్డాయి. వీటిని పరిష్కరించేందుకు తక్షణ చర్యలు చేపట్టడానికి అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.

డబుల్ బెడ్‌రూమ్ బ్లాక్‌లలో సౌకర్యాలను మెరుగుపరిచేందుకు, 12వ బ్లాక్ మొదటి అంతస్తులో ప్రైమరీ పాఠశాల, 21వ బ్లాక్ మొదటి అంతస్తులో అంగన్‌వాడీ కేంద్రం, మరియు 27వ బ్లాక్ మొదటి అంతస్తులో హెల్త్ సెంటర్ స్థాపనకు అనుమతి లెటర్‌లు జారీ చేయడం జరిగింది. ఈ చర్యలు రాష్ట్ర ప్రభుత్వం యొక్క సంక్షేమ పథకాల్లో భాగంగా, డబుల్ బెడ్‌రూమ్ లబ్ధిదారులకు మెరుగైన సౌకర్యాలను అందించడానికి ఉద్దేశించబడ్డాయి. అయితే, డబుల్ బెడ్‌రూమ్ కాలనీ సమీపంలోని రాజీవ్ గృహ కల్ప కాలనీలో 5వ తరగతి వరకు మాత్రమే పాఠశాల సౌకర్యం ఉండటం, 10వ తరగతి వరకు ప్రభుత్వ పాఠశాల లేకపోవడం ప్రజలకు ప్రధాన ఆందోళనగా మారింది. ప్రజలు 10వ తరగతి వరకు చదువుకునేందుకు పూర్తి స్థాయి ప్రభుత్వ పాఠశాల స్థాపనను బలంగా కోరుకుంటున్నారు. కలెక్టర్ ఆదేశాల ప్రకారం 12వ బ్లాక్‌లో ప్రైమరీ పాఠశాల స్థాపనకు చర్యలు తీసుకున్నప్పటికీ, ఇది ప్రజల డిమాండ్ అయిన 10వ తరగతి వరకు విద్యను అందించే పాఠశాల అవసరాన్ని పూర్తిగా తీర్చలేదని స్థానికులు ప్రశ్నిస్తున్నారు.

# మంత్రులు ఎమ్మెల్యేలతో కలిసి ఔషధ మొక్కలు నాటిన సేవలో నియోజకవర్గ ఇన్చార్జ్ పామేనా బీమ్ భరత్

**నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి**

మొయినాబాద్ మండలం తోల్ కట్ట గ్రామ సమీపంలో పీవీ నరసింహారావు తో ఔషధ వనంలో రాష్ట్ర ఐటీ శాఖ రంగారెడ్డి జిల్లా ఇంచార్జ్ " దుద్దిల్ల శ్రీధర్ బాబు" ఎమ్మెల్సీ "సురభి వాణిదేవి" తో కలిసి ఔషధ మొక్కలు నాటిన చేవెళ్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి లి" పామేన భీమ్ భరత్".ముందుగా పీవీ నరసింహా రావు విగ్రహానికి స్వామి రామానంద తీర్థ విగ్రహాలకు పూలమాలవేసి నివాళులర్పించి, కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాలుష్య నియంత్రణ బోర్డు సభ్యులు సత్య నారాయణ రెడ్డి , రాష్ట్ర అధికార ప్రతినిధి గౌరి సతీష్ మొయినాబాద్ మండలం అధ్యక్షులు మానయ్య , చేవెళ్ళ అసెంబ్లీ యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు పెంట రెడ్డి , తోల్కట్ట సత్య నారాయణ, గన్నెపాగ నర్సింగ్ రావు, చిలుకూరు రాజు , మినజుద్దీన్ , కేబుల్ రాజు , బలవంత రెడ్డి , శంకర్ , శ్రీనివాస్ ప్రజాప్రతినిధులు, అధికారులు, మాజీప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు రైతులు తదితరులు పాల్గొన్నారు....



# క్లస్టర్ వారీగా 139మంది జీపీవో లు విధుల్లోకి హాజరు

## పూర్తి పార దర్శకంగా కౌన్సిలింగ్ ద్వారా కేటాయింపు

## వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్

**నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి**

గ్రామ పరిపాలన అధికారుల కేటాయింపు పూర్తి పారదర్శకంగా.. కౌన్సిలింగ్ ద్వారా జరిగిందని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ తెలిపారు

బుధవారం కలెక్టరేట్ సమావేశం హాలు నందు గ్రామ పాలన అధికారులకు కౌన్సిలింగ్ నిర్వహించారు. జిల్లా లో భూభారతి చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలన్న ఉద్దేశంతో ప్రభుత్వం గ్రామ పరిపాలన అధికారుల నియామకానికి శ్రీకారం చుట్టిందని, వారికి రాత పరీక్ష నిర్వహించి అర్హులైన వారికి ఈ నెల 5 వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి చేతుల మీదుగా నియామక పత్రాలను అందచేసిన విషయం విదితమే.ఈ నేపథ్యంలో... జిల్లా కు సంబందించిన 139 మందికి క్లస్టర్ వారీగా మండలాలకు కేటాయించినట్లు కలెక్టర్ పేర్కొన్నారు.కౌన్సిలింగ్ ద్వారా నియమించిన వారందరికి ఉత్తర్వులు జారీ చేస్తామని, రేపటి నుండి విధుల్లోకి చేరాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమం లో జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్, డి ఆర్ ఓ మంగీ లాల్, ఎ ఓ ఫర్హీన్ కాతున్, తదితరులు ఉన్నారు.



# ప్రభుత్వ వైద్యఆరోగ్యశాఖ ఆధ్వర్యం లో ప్రత్యేక ఆరోగ్య శిబిరం

స్వస్థనారీశక్తి అభియాన్ సందర్బంగ

శ్రీరామకృష్ణాపురంలో నిర్వహణ

స్థానిక యుపీహెచ్ సీ సెంటర్,పార్క్ ప్రాంగణంలో శిబిరంలో ఏర్పాటు

ప్రత్యేకఅతిథులుగా పాల్గొన్న చిలుక

ఉపేందర్ రెడ్డి,శ్రీమతిరాధాధీరజ్ రెడ్డి

కాలనీ తరఫున ఏర్పాట్లు చేసిన సాయికుమార్,శ్యామ్ సుందర్ రావు

**(ప్రత్యేక ప్రతినిధి నీలగిరివార్త)**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న స్వస్థ నారి శక్తి కుటుంబ అభియాన్ ప్రత్యేక ఆరోగ్య శిబిరంలోభాగంగా,ఈరోజు బుధవారం శ్రీరామకృష్ణాపురం యుపీహెచ్ సీ సెంటర్, పార్క్ ప్రాంగణంలో ప్రత్యేక ఆరోగ్య శిబిరం విజయవంతంగా నిర్వహించబడింది

ఈ శిబిరంలో మహిళలు, పిల్లలు మరియు శ్రీరామకృష్ణపురం కాలనీ వాసులు అధిక సంఖ్యలో పాల్గొని వైద్య సేవలను పొందారు.ఈ సందర్భంగా ఆరోగ్య శిబిరాన్ని సందర్శించిన అదనపు డైరెక్టర్ ఆఫ్ మెడికల్ అండ్ హెల్త్ రంగారెడ్డి జిల్లాడాక్టర్ పాపారావు,డిప్యూటీ డీఎంహెచ్ఓ రంగారెడ్డి జిల్లా డాక్టర్ గీత,డాక్టర్ సాయికిరణ్, డాక్టర్ కుసుమ వైద్యసిబ్బందిని ఈ శిబిరంలో వైద్యసేవలందిచిన వైద్యసిబ్బందిని అభినందించారు.ప్రత్యేక అతిథులుగా శ్రీ చిలుకా ఉపేందర్ రెడ్డి (రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు), శ్రీమతి రాధా ధీరజ్ రెడ్డి (కార్పొరేటర్,



శ్రీరామకృష్ణపురం) పాల్గొన్నారు.కాలనీ సంఘం తరఫున ఏ. సాయికుమార్ (ప్రెసిడెంట్), కె. శ్యామ్ సుందర్ రావు (జనరల్ సెక్రటరీ), కాలనీ పెద్దలు కె. రామారావు, బి. వెంకటేశ్వర్లు పాల్గొని శిబిరాన్ని విజయవంతం చేశారు.వైద్య సిబ్బంది రంజిత్‌కుమార్, విజయేందర్ రెడ్డి, ప్రదీప్, నీరజ, జ్యోతి, కరణ్ రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా పాల్గొన్న కాలనీ ప్రజలు,ఈ శిబిరం నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, వైద్య ఆరోగ్యశాఖ అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.

# 30 కోట్ల రూపాయలు వృధా

**ఎందుకు పనికిరాకుండా పోయిన ఇంటిగ్రేటెడ్ మార్కెట్**

**ఎందుకు కట్టారు , ఎవరికోసం కట్టారో అర్దం కాని పరిస్థితి....**

**కాంట్రాక్టర్ లను బాగు చేయడానికి ప్రజా ధనం వృధా చేశారు....**

**వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి**

నీలగిరి వార్త, సూర్యాపేట:-

సూర్యాపేట పాత మార్కెట్లో 30 కోట్లతో నిర్మాణం చేసిన ఇంటిగ్రేటెడ్ కూరగాయల మార్కెట్ వృధాగా పడి ఉండడం తప్ప ఎందుకు పనికిరాకుండా పోవడం పట్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. బుధవారం నాడు ఆయన ఇంటిగ్రేటెడ్ మార్కెట్ ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 30 కోట్ల రూపాయలు నిధులు అప్పుడు మార్కెట్ పాలకవర్గం దగ్గర నిధులు లేనప్పటికీ, వ్యవసాయ మార్కెట్ ను అప్పులపాలు చేసి, మున్సిపాలిటీని పబ్లిక్ హెల్త్ డిపార్ట్మెంట్ ను అప్పులపాలు చేసి 30 కోట్ల రూపాయలతోని ఈ మార్కెట్ ఎందుకు నిర్మించారో మాజీ మంత్రి సూర్యాపేట శాసనసభ్యులు జగదీష్ రెడ్డి సమాధానం చెప్పాలని ఆయన అన్నారు. ఈ మార్కెట్ ఎవరి కోసం కట్టారు ఎందుకు కట్టారు అర్థం కాని ఒక చిక్కుముడిలా మారిందని ఆయన అన్నారు. కాంట్రాక్టర్ లను బాగు చేయడానికి మార్కెట్ నిర్మాణం చేసినట్లు గా అర్థమవుతుందని ఆయన అన్నారు. మార్కెట్ ను వినియోగం తీసుకురావడానికి తమ వంతు కృషి చేస్తున్నామని ఇప్పటికే కూరగాయల వ్యాపారాలతో మాట్లాడడం జరిగిందని ఆయన అన్నారు. ఈ మార్కెట్ నిర్మాణం చేసిన అధికారులు గానీ నిర్మాణం చేసిన అప్పటి మంత్రి గాని ఇది ఏ విధంగా వాడుకోవడానికి నిర్మాణం చేశారు తెలియజేయాలని ఆయన ప్రశ్నించారు. 30 కోట్ల రూపాయలు ప్రజాధనం వృధా అయ్యిందని కాళేశ్వరం ఎట్లా వృధా అయిందో సూర్యాపేటలో ఇంటిగ్రేటెడ్ మార్కెట్ కూడా అలాగే వృధా అయిపోయిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మార్కెట్ ను ఏం చేయాలో తెలియక అధికారులు ప్రజాప్రతినిధులు తలలు పట్టుకొని కూర్చున్నారని చెప్పారు. కూరగాయల మార్కెట్ వ్యాపారుల తోని మాట్లాడి మార్కెట్ వినియోగంలోనికి తీసుకురావడానికి తమ వంతు ప్రయత్నం చేస్తామని ఆయన అన్నారు.. ఒకవేళ మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి దగ్గర ఈ మార్కెట్ ని ఏ విధంగా ఉపయోగించుకోవాలో ఆలోచన ఉంటే తెలియజేయాలని అన్నారు.

సిఎం రేవంత్ రెడ్డి చిత్రపటం క్యాంప్ కార్యాలయం లో పెట్టిన కొప్పుల వేణారెడ్డి సూర్యాపేట ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, జిల్లా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఫోటోలను గోడలకు పెట్టిన మార్కెట్ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల, ప్రభుత్వ అస్తిపై ప్రతిఒక్కరికి హక్కు





ఉంటుందని చెప్పారు. రాష్ట్ర వ్యాప్తంగా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాలలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటాలను పెట్టాలని కాంగ్రెస్ శ్రేణులకు పిలుపు నిచ్చారు. మాజీమంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం చేపట్టామని, ప్రభుత్వ క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి ముఖ్యమంత్రి ఫోటో పెట్టకపోవడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు. క్యాంపు కార్యాలయాన్ని బిఆర్ ఎస్ పార్టీ కార్యాలయంగా మార్చారని ఆరోపించారు.

## మార్కెట్ హమాలి కార్మికుల రాష్ట్ర మహాసభను జయప్రదం చేయండి: పల్లా దేవేందర్ రెడ్డి

నీలగిరి వార్త, కొండమల్లేపల్లి:

సెప్టెంబర్ 27వ తేదీన నిజామాబాద్ లో జరుగనున్న మార్కెట్ హమాలి కార్మికుల రాష్ట్ర మహాసభను జయప్రదం చేయాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లా దేవేందర్ రెడ్డి, జిల్లా అధ్యక్షులు నూనె రామస్వామి పిలుపునిచ్చారు. బుధవారం కొండమల్లేపల్లి మార్కెట్ యార్డ్ లో జరిగిన హమాలి కార్మికుల సమావేశంలో వారు పాల్గొని మాట్లాడుతూ హమాలి కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ఏఐటియుసి నిరంతరం సమరశీల పోరాటాలు నడుపుతుందని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా వ్యవసాయ మార్కెట్లో పనిచేసే దడువాయి, చాట స్వీపర్, హామాలి కార్మికులకు ఐదు లక్షల బీమా సౌకర్యం కల్పించాలని కోరారు. కేంద్ర ప్రభుత్వ తీసుకొచ్చిన నల్ల చట్టాల వల్ల వ్యవసాయ రంగం తీవ్రంగా నష్టాల్లో కూరుకపోతుందని అన్నారు. పెట్టుబడుదారులు మార్కెట్ ను శాసిస్తూ రైతుకు తీరని దుఃఖాన్ని మిగిలుస్తున్నారని ఆరోపించారు. దడువాయి కార్మికులు మార్కెట్లో రైతుకు, ప్రభుత్వానికి మధ్యన వారధిగా ఉంటూ ఎగుమతి దిగుమతి చేస్తూ చాలీచాలని కూలీతో జీవితం కొనసాగిస్తున్నారని అన్నారు. మార్కెట్ లలో చాలామంది మహిళలు పనిచేస్తున్నారని వారికి రక్షణ చట్టాలు కల్పించాలని కోరారు. అసంఘటిత రంగంలో పనిచేస్తున్న హామాలి కార్మికులకు సమగ్ర చట్టం రూపొందించాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. రైతు పండించిన పంటల కు ప్రభుత్వం గిట్టుబాటు ధర కల్పించి, వ్యవసాయ మార్కెట్ల ద్వారానే విక్రయాలు జరిగేలా చూడాలని కోరారు. మార్కెట్లో క్రయ, విక్రయాలు జరగకపోవడం వల్ల కార్మికులు పస్తులు ఉండాల్సిన పరిస్థితి వస్తుందని అన్నారు. మార్కెట్ హామాలి కార్మికుల సమస్యలు చర్చించి భవిష్యత్ పోరాట కార్యక్రమాన్ని ఈ రాష్ట్ర మహాసభలో నిర్ణయించడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ నెల 27వ తేదీన నిజామాబాద్ లో జరిగే రాష్ట్ర మహాసభలో కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని వారు పిలుపు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో హమాలి యూనియన్ నాయకులు బాలు, నాను, చందర్, నరసింహ, బాషా, సైద్దయ్య, బద్రు, శంకర్ వెంకటయ్య, ఇద్దయ్య తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా భారత ప్రధాని నరేంద్ర మోడీ జన్మదిన వేడుకలు

నీలగిరి వార్త, కొండమల్లేపల్లి:

భారతీయ జనతా పార్టీ కొండమల్లేపల్లి మండల అధ్యక్షులు భరత్ కుమార్ గారి ఆధ్వర్యంలో భారత ప్రధాని నరేంద్ర మోడీ గారి 75వ జన్మదిన సందర్భంగా కొండమల్లేపల్లి చౌరస్తాలో కేక్ కట్ చేసి, పండ్ల పంపిణీ చేయడం జరిగింది. అదేవిధంగా కొండమల్లేపల్లి సోలిడార్ ట్రస్ట్ పాఠశాలలో చిన్నారులకు పండ్లు, స్వీట్లు పంపిణీ చేయడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన నక్క వెంకటేష్ యాదవ్ గారు మాట్లాడుతూ ప్రధాని మోడీ గారు భారతదేశ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తున్నారు. సబ్కా సాథ్ %-% సబ్కా వికాస్ అనే నినాదంతో దేశ ప్రజలందరికీ సమాన అవకాశాలు కల్పిస్తూ, గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి, పేదల సంక్షేమం, మహిళల సాధికారత, యువతకు అవకాశాలు తీసుకొచ్చారు. స్వచ్ఛ భారత్, డిజిటల్ ఇండియా, ఆయుష్మాన్ భారత్, వంటి పథకాల ద్వారా భారతదేశాన్ని ప్రపంచంలో ముందంజలో నిలిపారు మోడీ గారి దృష్టి, దృఢ సంకల్పం వల్లే నేడు భారతదేశం ప్రపంచంలో శక్తివంతమైన దేశంగా అవతరించిందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ సభ్యులు జంగిటి మల్లేష్ యాదవ్, యువ మోర్చా రాష్ట్ర సోషల్ మీడియా కన్వీనర్ నెల్లికంటి గోపి, గంట శ్రీను, వస్య నాయక్, సయ్యద్ చందు, యాదయ్య, సురేష్, తరుణ్, గణేష్, జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.



## 'యాత్రదానం' పోస్టర్ ఆవిష్కరణ

దేవరకొండ నీలగిరి వార్త

సామాజిక బాధ్యతలో భాగంగా విస్తృత స్థాయిలో 'యాత్రదానం' కార్యక్రమం నిర్వహిస్తోంది. ఈ కార్యక్రమానికి సంబంధించి పోస్టర్‌ను దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్ మరియు రమేష్ బాబు ఆవిష్కరించారు .

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూఅన్ని దానాల లాగే యాత్ర దానం కూడా ఎంతో ముఖ్యమైనదని దాతలు ,స్వచ్ఛంద సంస్థలు, ఎన్నారైలు ,కార్పొరేట్ సంస్థలు తమ సామాజిక బాధ్యతలు భాగంగా గుర్తించి యాత్ర దాన కార్యక్రమాన్ని విజయవంతం చేయాల్సిందిగా ఆయన కోరారు.. డిపో మేనేజర్ తల్లాడ రమేష్ బాబు మాట్లాడుతూ పుట్టినరోజులు, పెళ్లి రోజులు అంతేగాక తమ జీవితంలో విశేషమైన రోజులలో యాత్ర దానం కార్యక్రమాన్ని ఉపయోగించుకుని దివ్యాంగులు, వృద్ధులు ,పేద విద్యార్థులలో వెలుగులు నింపడమే యాత్రదానం ప్రత్యేకత అని తెలిపారు.

ఈ విరాళం ఆధారంగా దాతల పేరు మీద సూపర్ లగ్జరీ, డీలక్స్ , ఎక్స్ప్రెస్ బస్సులు ద్వారా యాత్రికులకు ఉచితంగా ప్రయాణం కల్పిస్తారని తెలిపారు.. మరిన్ని వివరాల కోసం 9848847419 9666599890 9949026631 9441340163 నంబర్లను సంప్రదించవచ్చని సూచించారు.




## మెకానిక్ లు కలసికట్టుగా ఉండి సమస్యలు పరిష్కరించుకోవాలి

**సూర్యాపేట టూ వీలర్ మెకానిక్స్ అసోసియేషన్ అధ్యక్షులుగా బండి శ్రీనివాస్ గౌడ్ ఎన్నిక**

నీలగిరి వార్త, సూర్యాపేట:-

మెకానికులు కలసి కట్టుగా ఉండి సమస్యలు పరిష్కరించుకుంటూ అసోసియేషన్ బలోపేతానికి పాటుపడాలని టూ వీలర్ మెకానిక్స్ అసోసియేషన్ నూతన పట్టణ అధ్యక్షులు బండి శ్రీనివాస్ గౌడ్ పిలుపునిచ్చారు. బుధవారం స్థానిక విఘ్నేశ్వర ఫంక్షన్ హాల్లో అసోసియేషన్ నూతన కమిటీ ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ సీనియర్ల సలహాలు తీసుకొని మెకానిక్ ల సంక్షేమానికి అసోసియేషన్ కృషి చేయాలన్నారు. మెకానికులకు ఎలాంటి సమస్యలు వచ్చినా అసోసియేషన్ అండగా ఉంటుందన్నారు. సీనియర్ల సలహాలతో మెకానిక్ ల సంక్షేమానికి కృషి చేస్తానన్నారు. చనిపోయిన మెకానిక్ కుటుంబాలకు రూ 10 లక్షలు అందించేలా ఇన్సూరెన్స్ పాలసీని ఏర్పాటు చేయడంతో పాటు అందరికి అండగా ఉంటానన్నారు. మెకానికులకు ఎలాంటి సమస్యలు వచ్చినా పరిష్కరించేందుకు తమ అసోసియేషన్ సభ్యులు సిద్ధంగా ఉంటారని ఐక్యంగా ముందుకు వెళుతూ అసోసియేషన్ బలోపేతానికి కృషి చేస్తానన్నారు. అనంతరం అసోసియేషన్ ప్రధాన కార్యదర్శిగా పర్వతం మహేష్, కోశాధికారిగా ప్రగాడ సుదర్శన్, కార్యదర్శిగా రాజు, ఉపాధ్యక్షులుగా శ్రీకాంత్, యమహ చారి, జాయింట్ సెక్రటరీలుగా పి.మధు, పాషా, జాయింట్ కోశాదికారిగా ఎస్.ఎల్.ఎన్.గిరి, రాంబాబు, గౌరవాధ్యక్షులుగా బత్తిని వెంకటేష్, ఎం.డి. యూసుఫ్, నర్సింహ్మ, లింగారెడ్డి, గౌరవ సలహాదారులుగా మూర్తి, నరేందర్. నగేష్, మస్తాన్, అంజన్న, రాజులతో పాటు కార్యవర్గ సభ్యులుగా సందీప్, యాకూబ్, సలీమ్, రవిందర్, వెంకటేష్, భవిత రాజు, ప్రమోద్, రాజు, బొడ్డు మధు, వేణు, వరుణ్, భాస్కర్, శంకర్, శ్రీను, సైదులు, సతీష్ లను ప్రకటించారు. ఈ కార్యక్రమంలో హిరో, టీవీఎస్ కంపెనీల డీలర్లు రాచర్ల కమలాకర్, నాగేశ్వర్రావులు పాల్గొన్నారు.



## దేవరకొండ దర్గా భూములపై దౌర్జన్యం

**ఆక్రమణదారుల కబంధ హస్తాల్లో ఇనాం భూములు**

దేవరకొండ నీలగిరి వార్త

దేవరకొండలో హజ్ రత్ సయ్యద్ సులేమాన్ షావలి ఖాద్రి దర్గా అనేక ఏళ్లుగా భక్తుల పాలిట ఆధ్యాత్మిక కేంద్రంగా విరాజిల్లుతున్న ఈ దర్గాకు చెందిన ఇనాం భూములు ఇప్పుడు కబ్జాదారుల బారిన పడి దౌర్జన్యాలకు గురవుతున్నాయి. దర్గా కు చెందిన ఈ విలువైన భూములను పట్టణానికి చెందిన కొంతమంది బడా బాబులు రియల్ ఎస్టేట్ వ్యాపారులు అక్రమంగాఆ ఆక్రమణకు గురవుతూ ఆక్రమించుకుంటున్నారని మతావలీలు బుధవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో తెలిపారు.

?దర్గాకు చెందిన భూములు దేవరకొండ పట్టణం మధ్యలో అత్యంత వ్యూహాత్మకమైన ప్రాంతాలలో ఉన్నాయి. ఈ భూముల విలువ లక్షలలో ఉండడంతో అక్రమార్కుల కన్ను వాటిపై పడింది. దర్గా కమిటీకి, ముతావలిలకు తెలియకుండానే రాత్రికి రాత్రే స్థలాలు చదును చేయడం కంచెలు వేయడం కొన్ని చోట్ల ఏకంగా నిర్మాణాలు చేపట్టడం లాంటి దౌర్జన్యాలకు పాల్పడుతున్నారు. ఈ అక్రమాలకు స్థానిక రాజకీయ నాయకుల అండదండలు కూడా ఉన్నాయన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి.

?దీంతో దిక్కుతోచని స్థితిలో ఉన్న దర్గా ముతావలిలు భూములను కాపాడాలని ఉన్నతాధికారులను, ప్రభుత్వాన్ని వేడుకుంటున్నారు. ఇప్పటికే చాలా వరకు భూములు అన్యాక్రాంతం అయ్యాయని మిగిలిన భూములనైనా కాపాడాలని దర్గా భక్తులు స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.?దర్గా భూముల ఆక్రమణలపై ప్రభుత్వం తక్షణమే స్పందించి విచారణ జరిపి దోషులపై కఠిన చర్యలు తీసుకోవాలని దర్గాకు చెందిన భూములను దర్గా కమిటీకి తిరిగి అప్పగించాలని స్థానికీలు కోరుతున్నారు. ఈ దౌర్జన్యాలపై ప్రభుత్వం స్పందించి చారిత్రక మతపరమైన ప్రాముఖ్యత కలిగిన ఈ పుణ్యక్షేత్రాన్ని, దాని ఆస్తులను కాపాడుతుందా అనేది ఇప్పుడు చూడాలి. ఈ కార్యక్రమంలో దర్గా ముతావలిలు సయ్యద్ బాబా అహ్మద్, సయ్యద్ అంజాత్,సయ్యద్ సిద్దిక్, సయ్యద్ సాబేర్,సయ్యద్ ఖజా పషా, సయ్యద్ అలీ లు ఉన్నారు.



## తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట అమరవీరుల వారోత్సవాలు

**భూమికోసం భుక్తి కోసం పేద ప్రజల వెట్టి చాకిరి విముక్తి కోసం తెలంగాణ సాయుధ రహితంగా పోరాటం సాగినది**

**సిపిఎం పార్టీ మండలకార్యదర్శి కామ్రేడ్ బుర్రి శ్రీరాములు**

మునగాల ప్రతినిధి నీలగిరివార్త: సెప్టెంబర్ 17

మునగాల: కమ్యూనిస్టుల నాయకత్వంలో తెలంగాణ సాయుధ రహితంగా పోరాట ఉద్యమం భూమి కోసం భుక్తి కోసం పేద ప్రజల వెట్టి చాకిరి విముక్తి కోసం సాగినది అని సిపిఎం పార్టీ మండలకార్యదర్శి బుర్రి శ్రీరాములు అన్నారు.మంగళవారం రాత్రి జగన్నాధపురం గ్రామంలో వీరబోయిన వెంకన్న అధ్యక్షతన జరిగిన వీర తెలంగాణ సాయుధ పోరాట అమరవీరుల వారోత్సవాల సభ లో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి బుర్రి శ్రీరాములు మాట్లాడుతూ,మునగాల పరగణ జమీందార్ ఆగడాలకు వ్యతిరేకంగా కమ్యూనిస్టుల నాయకత్వంలో సాయుధ రైతాంగ పోరాటఉద్యమంజరిగినదని ఈ ప్రాంతంలో తొలిఅమరుడు సీమ గురవయ్య అని నిజాం రజాకార్ల పోలీసులు నెహ్రూ పటేల్ సైన్యాలకు 12 మంది వీరులు అమరులు తుపాకి గుండ్లకు బలి అయ్యారని వీరుతో అనేకమంది చిత్రహింసలకు గురై జైలు జీవితాలు గడిపారని ఈప్రాంతంలో 39 మంది తమ ప్రాణాలను దున్నేవానికి భూమికావాలని,వెట్టి చాకిరి రద్దు కావాలని బానిసత్వం పోవాలని బాంచన్ దొర నీ కాళ్లు మొక్కుతా నన్ను పేదోడితో గుదపలు పట్టి నైజాం సైన్యాలను పారదోలి 10 లక్షల ఎకరాల భూమిని భూమిలేని పేదలకు పేద రైతులకు దక్కిందని 3000 గ్రామాలలో గ్రామ రాజ్యాలు నిర్మించారాని ఈపోరాటంలో నాలుగు వేలమంది ప్రాణాలర్పించారని అన్నారు. ఈపోరాటంలో ఎటువంటి సంబంధము పాల్గొనని ఆర్ఎస్ఎస్ బిజెపి ఈ పోరాటాన్ని హిందూ ముస్లిం ల పోరాటంగా చిత్రీకరించి ప్రయత్నం చేస్తున్నారని నిజం రాజుకు హిందువుల మధ్య జరిగిన పోరాటంగా తప్పుడుప్రచారం చేస్తూ ఓట్ల రాజకీయం చేస్తున్నారని రానున్న ఎన్నికల్లో గెలిపి లక్ష్యంగా పెట్టుకొని మత రాజకీయాలు చేస్తున్నారని దుయబట్టారు. ఇలాంటి తప్పుడు మాటలను తెలంగాణ ప్రజలు నమ్మరని. ఈతెలంగాణ సాయుధ రైతాంగ పోరాటవారసులు కమ్యూనిస్టులె అసలైన వారసులని అన్నారు.ఈకార్యక్రమంలో సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు మేదరమెట్ల వెంకటేశ్వరరావు,పార్టీజిల్లాకమిటీ సభ్యులు షేక్ సైదా,బచ్చులకూర స్వరాజ్యం, జె విజయలక్ష్మి, బెల్లంకొండ సత్యనారాయణ, మండలకమిటీనాయకులు చందా చంద్రయ్య,విబ్రహ్మం,శాఖకార్యదర్శులు దైద సైదులు, షేక్ ఖాదర్, వెంకన్న, షేక్ ఖాజాబీ, ప్రమీల, రజియా,మంగమ్మ, వెంకన్న,గడ్డం వినోద్,మల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.




## సెప్టెంబర్ 17 ప్రజా పాలనా దినోత్సవం అర్ధరహితం

**సెప్టెంబర్ 17 విలీన దినోత్సవమే సాయుధ పోరాట వారసులు కమ్యూనిస్టులే సిపిఐ పట్టణ కార్యదర్శి బూర వెంకటేశ్వర్లు**

నీలగిరి వార్త, సూర్యాపేట:-

తెలంగాణ విలీన సాయుధ రైతాంగ పోరాట 77వ వారోత్సవాల ముగింపు సందర్భంగా బుధవారం బాలెంల, కిన్నెర పాలెం అమరవీరులకు నివాళి అర్పించారు. అనంతరం సిపిఐ పట్టణ కార్యదర్శి బూర వెంకటేశ్వర్లు మాట్లాడుతూ రావి నారాయణరెడ్డి, బద్దం ఎల్లారెడ్డి, మోయుద్దిన్, దొడ్డి కొమరయ్య, చిట్యాల ఐలమ్మ, ధర్మ బిక్షం, బి.యన్.రెడ్డి ల పిలుపుతో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటానికి అనేకమంది సంబంధ వర్గాల ఏది దొరికితే అది ఆయుధంగా మట్టి మనుషులు అంతా ఏకమై జరిపిన పోరాట ఫలితంగా 1948 సెప్టెంబర్ 17న కమ్యూనిస్టుల ద్వారా నిజమైన తెలంగాణ కు విముక్తి దొరికిందని అన్నారు. అంతేకాక సూర్యాపేట చుట్టుపక్కల గ్రామం బాలెంలలో 1948 అక్టోబర్ 18 నాడు తెల్లవారుజామున రజాకారులు గ్రామ పై దాడికి చేస్తే గ్రామ ప్రజలు, కమ్యూనిస్టు నాయకులు గొడ్డన్లు, రోకలు, కర్రతో ఎదురు తిరిగి వారిని తరిమికొట్టిన ఘనత బాలెంల గ్రామంకు ఉన్నదని కొనియాడారు. ఈ దాడిలో ఎదురు కాల్పుల్లో గార్లపాటి అనంతరెడ్డి, పటేల్ మట్టా రెడ్డి మరణించగా మరికొద్ది మంది గాయపడ్డారని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ కార్యవర్గ సభ్యులు దంతాల రాంబాబు, చామల అశోక్ కుమార్, ఎండి పాషా, దేశ గాని హేమలత, బూర సైదులు, పెంద్ర కృష్ణ, చెవుల జలంధర్ సిపిఎం నాయకులు తదితరులు పాల్గొన్నారు



# బీ.సీ నేత ధనుంజయ నాయుడుకు అభినందనలు

## ఘనంగా సన్మానించిన బీసీ హక్కుల సాధన సమితి జిల్లా కమిటీ సభ్యులు

**నీలగిరి వార్త కోదాడ నియోజకవర్గం సూర్యాపేట జిల్లా....**

బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా పనిచేస్తున్న ధనుంజయ నాయుడును సిపిఐ రాష్ట్ర కౌన్సిలు కు ఎన్నుకోవడం పట్ల సూర్యాపేట జిల్లా బీసీ హక్కుల సాధన సమితి ఆధ్వర్యంలో చిలుకూరు లో ఘనంగా సన్మానించారు .

ఈ సందర్భంగా బీసీ హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు మాట్లాడుతూ. దేశంలో రాష్ట్రంలో బీసీల శకం ప్రారంభమైందని ఇవాళ దేశవ్యాపితంగా అస్తిత్వ ఉద్యమాలు ఊపందుకున్నాయని, ఒకప్పుడు మన దేశంలో స్వాతంత్ర కాంక్షతో ఉద్యమిస్తే దేశానికి స్వాతంత్రం సిద్ధించిందని ఆ తరువాత నిజాం రాజును తరిమికొట్టి హైదరాబాదు రాష్ట్రాన్ని భారతదేశంలో విలీనం చేయాలని తెలంగాణ సాయుధ పోరాటం చేపట్టి దేశంలో విలీనం చేశామని ఇటీవల కాలంలో ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఆకాంక్షతో సకల జనులు సమ్మె చేసి ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించుకున్నామని అయితే స్వాతంత్ర ఫలాలు కొందరికే దక్కుతున్నాయని రాజ్యాంగ%శీ% లో ఉన్న హక్కులు సాధించుకునేందుకు ఇప్పుడు బీసీ ఉద్యమాలు ఊపందుకున్నాయని మేమెంతో మాకంతా వాటా కావాలని అటు చట్టసభల్లోనూ స్థానిక సంస్థల్లోనూ విద్య ఉద్యోగ ఉపాధి రంగాల్లో రిజర్వేషన్ సాధించుకునేందుకు బీసీలు ఒక్కరొక్కరుగా ఐక్యమవుతున్నారని ఇది హర్షించదగ్గ పరిణామం అని ఆయన అన్నారు .

ఇవాళ ఏ రాజకీయ పార్టీ అయినా ఏ రాష్ట్రమైనా ఎక్కడైనా బీసీల మాట లేకుండా బీసీల ప్రస్తావన లేకుండా ముందుకు వెళ్లే పరిస్థితి లేదని ఇది బీసీలు సాధించిన మొదటి విజయమని మరింత ఐక్యతతో ముందుకు సాగితే అనుకున్నది అనుకున్నట్టుగా బీసీ రాజకీయ రిజర్వేషన్ సాధించు కుంటామని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

ఈ కార్యక్రమానికి బీసీ హక్కుల సాధన సమితి సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి పిల్లుట్ల కనకయ్య నేతృత్వం వహించగా, సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యుడు కత్తి శ్రీనివాస రెడ్డి, బీసీ హక్కుల సాధన సమితి జిల్లా గౌరవాధ్యక్షుడు చిలకరాజు శ్రీను, డాక్టర్ పోలేబోయిన గంగాధర్, కస్తూరి నాగేశ్వరరావు, దుగ్గెబోయిన అంజయ్య కనకారావు ,మామిడి వెంకయ్య ,ఏఐవైఎఫ్ నాయకులు పరికె భరత్ పాల్గొన్నారు....



# లయన్స్ క్లబ్ ఆఫ్ మిత్ర దేవరకొండ ఆధ్వర్యంలో మోటివేషన్

## 300 మందికి యువ వికాసం పై అవగాహన

## 300 మందికి అల్పాహారం అందజేత

**దేవరకొండ నీలగిరి వార్త**

లక్ష్యసాధన తో విద్యార్థులు భవిష్యత్తు మార్గ నిర్దేశం చేసుకోవాలని అప్పుడే అనుకున్న ఆశయం నెరవేరుతుందని లయన్స్ క్లబ్ ఆఫ్ మిత్ర దేవరకొండ ప్రెసిడెంట్ ఇడం రాములు అన్నారు. దేవరకొండ పట్టణంలో బుధవారం లయన్స్ క్లబ్ యువ వికాసంలో భాగంగా ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలోని విద్యార్థులకు మోటివేషన్ స్పీచ్ కార్యక్రమానికి డిస్టిక్ గవర్నర్ లయన్ మదన్మోహన్ రేపాల తో పాటు మోటివేటర్ లయన్ పూర్ణ శశికాంత్, మోటివేషన్ ఇచ్చారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ తల్లిదండ్రుల యొక్క ఆశయాలను కలలను నెరవేర్చడం కోసం కౌమర దశలో ఉన్న విద్యార్థులు ఇంటర్ దశలోనే తప్పటడుగులు వేయకుండా సక్రమ మార్గంలో విద్యను అభ్యసించి సమయాన్ని వృధా చేయొద్దని తెలిపారు. అనంతరం విద్యార్థులకు అల్పాహారాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో పి ఎం జె ఎఫ్ శ్రీనివాస్ ఎర్రమడ, ప్రధాన కార్యదర్శి మాకం చంద్రమౌళి , జెడ్ సి వనం శ్రీనివాసులు ,లయన్ డాక్టర్ ఝాన్సీ, డి సీలు లయన్ పగిడిమర్రి రఘురాములు, లయన్ గాజుల రాజేష్, లయన్ డాక్టర్ పి .జె. సామ్సన్, చేపూరి భీష్మాచారి, కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపాల్ సాయిలు, జడ్పీహెచ్ఎస్ బాలుర ప్రధానోపాధ్యాయులు చెరుపల్లి శ్రీనివాస్, 300 మంది విద్యార్థులు కళాశాల అధ్యాపకులు పాల్గొన్నారు.




# ఘనంగాప్రజాపాలన దినోత్సవం

## ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు వక్కవంతుల భరతబాబు జెండా ఆవిష్కరణ

**మునగాలప్రతినిధి నీలగిరివార్త: సెప్టెంబర్ 17**



మునగాల:మండల పరిధిలోజగన్నాధపురం గ్రామంలో ప్రాథమికపాఠశాల లో ప్రజాపాలన దినోత్సవం.సందర్భంగా ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు వక్కంతుల భరత్ బాబు జెండా ఆవిష్కరణ గావించారు.ఈసందర్భంగావారు మాట్లాడుతూ,1948 సంవత్సరంలో హైదరాబాదు రాష్ట్రం భారత యూనియన్ లో విలీనమైన సెప్టెంబర్ 17వ తేదీని తెలంగాణ రాష్ట్రం ప్రజాపాలన దినోత్సవం గా జరుపుకోవాలని నిర్ణయించిందని ఈ సందర్భంగా మనం జెండా ఆవిష్కరణ గావించుకుంటామని తెలుపుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన విధానం గురించి ప్రభుత్వం విద్యకు కల్పిస్తున్న సౌకర్యాలగురించి వారు విద్యార్థులకువివరించారు, ఈకార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు డి. వెంకటేశ్వర్లు, ఎం. లక్ష్మి విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 16 వరకు పోషణ మాసం కార్యక్రమాలు

## మిర్యాలగూడ ప్రాజెక్టు సిడిపిఓ రేఖల మమత

**నీలగిరి వార్త/ మిర్యాలగూడ/ సెప్టెంబర్ 17**

మిర్యాలగూడ అర్బన్ప్రాజెక్టు సిడిపిఓ రేఖల మమత ఆధ్వర్యంలో 3 రోజుల "పోషన్ భీ - పడాయి భీ" కార్యక్రమంలో భాగంగా. "పోషన్ భీ - పడాయి భీ" కార్యక్రమం అర్బన్ టీచర్స్ అందరికీ ఒక బ్యాచ్ గాను, రూరల్ టీచర్స్ అందరికీ ఒక బ్యాచ్ గానూ, మిర్యాలగూడ ఎంపీడీఓ ఆఫీస్ మీటింగ్ హాల్స్ లలో 2 వ రోజు ట్రైనింగ్ నిర్వహించడం జరిగింది .ఈ సందర్భంగా సీడీపీఓ సూపర్వైజర్ షెడ్యూల్ ప్రకారం పోషకాహార ప్రాముఖ్యత గురించి, ఆహార వైవిధ్యం మరియు సమతుల ఆహారం గురించి వివరించడం జరిగింది, అదేవిధంగా గర్భిణీ స్త్రీల యొక్క 1000 రోజుల ప్రాముఖ్యత గురించి, మరియు అతి తీవ్ర లోప పోషణ,తీవ్ర లోప పోషణ, కలిగిన పిల్లల గురించి తగిన జాగ్రత్తలను గురించి వివరించడం జరిగింది.అదేవిధంగా పర్యవేక్షణతో కూడిన అనుబంధ పౌష్టికాహారం, గురించి ,అందులోని 10 స్టెప్స్ గురించి కూడా అంగన్వాడీ టీచర్స్ కి అవగాహన కల్పించి ట్రైనింగ్ కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది.

అదేవిధంగా మిర్యాలగూడ ప్రాజెక్ట్ పరిధిలో సెప్టెంబర్-17 నుండి అక్టోబర్-16 వరకు" పోషణ మాసం" కార్యక్రమాలు ,నిర్దేశించబడిన థీమ్స్, షెడ్యూల్ ప్రకారం కార్యక్రమాలు నిర్వహించవలెనని తెలియపర్చడం జరిగింది. అదేవిధంగా పోషణ మాసం ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని ఎంపీడీఓ కార్యాలయంలో , ఎమ్మెస్ ఓ ,ఎంపీడీఓ అనంత శేషగిరి శర్మ , సూపరింటెంట్ కరుణాకర్ రెడ్డి,పంచాయతీ రాజ్ ఏ ఈ వరలక్ష్మి ఆధ్వర్యంలో ప్రారంభించారు. పోషణ మాసం కార్యక్రమాలు విజయవంతం చేయాల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్లు రాధిక, వాణి, లీల కుమారి, నజీమా బేగం, నాగమణి, పద్మ, బ్లాక్ కోఆర్డినేటర్ కవిత, అంగన్వాడి టీచర్స్ పాల్గొన్నారు



# లయన్స్ క్లబ్ ఆఫ్ దేవరకొండ ఆధ్వర్యంలో మోటివేషన్ కార్యక్రమం

## ప్రభుత్వ ఎం కే ఆర్ డిగ్రీ , జూనియర్ బాలికల కళాశాలలో వందలాదిమందికి

## మోటివేషన్ మంచి స్పందన ఉందన్న నల్లమాద నారాయణరెడ్డి

**దేవరకొండ నీలగిరి వార్త**

నైతిక విలువలు క్రమశిక్షణ సమయపాలన పాటించినట్లయితే ప్రతి విద్యార్థి ఎదగడానికి ఎంతో దోహదం చేస్తుందని లయన్స్ క్లబ్ ఆఫ్ దేవరకొండ ప్రెసిడెంట్ నల్ల మాద నారాయణరెడ్డి అన్నారు. బుధవారం యువ వికాసంలో భాగంగా లయన్స్ క్లబ్ ఆఫ్ దేవరకొండ ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల, ఎం కె ఆర్ డిగ్రీ కళాశాలలో నల్ల మాద నారాయణరెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి లయన్ మదన్మోహన్ రేపాల డిస్టిక్ గవర్నర్ మరియు మోటివేషన్ స్పీకర్ డాక్టర్ లయన్ ఝాన్సీ రాణి పసర్లపూడి ముఖ్యఅతిథిగా విచ్చేసి లయన్స్ క్లబ్ ఆఫ్ దేవరకొండ ప్రెసిడెంట్ లయన్ నల్లమాద నారాయణరెడ్డి, ఆధ్వర్యంలో ఇరు కాలేజీలలో 800 మందికి గాను మోటివేషన్ స్పీచ్ చెప్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా డిస్టిక్ గవర్నర్ లయన్ మదన్మోహన్ రేపాల ప్రధాన కార్యదర్శి లకుమారపు మల్లయ్య, కోశాధికారి కొండూరు ఆంజనేయులు , జెడ్ సి వనం శ్రీనివాసులు , ఎం జె ఎఫ్ లయన్ గాజుల రాజేష్ , పీఎంజేఎఫ్ శ్రీనివాస్ ఎర్రమడ ,నాతోపాటు గర్ల్స్ కాలేజ్ చాలా ఇన్చార్జి ప్రిన్సిపాల్ ఎం కె ఆర్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ రవి, సీనియర్ బ్రాంచ్ మేనేజర్ ఎస్. రాము చౌహన్ , నీల బుచ్చయ్య ,జైపాల్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, బలరాం యాదవ్,లు పాల్గొన్నారు.




# శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి 34వ వార్షికోత్సవం

## కన్నుల పండుగగా సాగిన వార్షికోత్సవం

## అశేష భక్తజనం హాజరు కాగా సామూహిక వ్రతాలు

## భక్తులకు అన్నదానం

## ముఖ్యఅతిథిగా హాజరైన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్

**దేవరకొండ నీలగిరి వార్త**

దేవరకొండ పట్టణంలోని శ్రీ మద్విరాట్ వీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయం 34వ వార్షికోత్సవ కార్యక్రమాలు బుధవారం అత్యంత వైభవంగా దేవాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం తెల్లవారున జామున సుప్రభాత సేవ మంగళ తోరణంలు పంచామృత అభిషేకములు విశ్వకర్మ జాతీయ పతాకావిష్కరణ పూర్ణాహుతి అనంతరం భక్తులకు మహామంత్ర పుష్పము మధ్యాహ్నం తీర్థప్రసాద అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా విచ్చేసిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ ను ఆలయ కమిటీ సభ్యులు ఘనంగా శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ ఆలయ అభివృద్ధి కోసం సహకరించినటువంటి దాతలకు కమిటీ సభ్యులకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు చేపూరి జగన్ చారి, అధ్యక్షులు చొల్లేటి భాస్కరాచారి, ప్రధాన కార్యదర్శి శ్రీరామోజు శ్రీనివాస చారి, కోశాధికారి మహేశ్వరం వేణుగోపాల చారి, రాఘవాచారి, గౌరవ సలహాదారుడు చేపూరి భీష్మాచారి, కుమార చారి, ఉత్సవ కమిటీ సభ్యులు ఉపాధ్యక్షులు భజన బృందం సహాయ కార్యదర్శులు ముఖ్య సలహాదారులు కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# దేవరకొండ పురపాలక కార్యాలయంలో జాతీయ పతాకావిష్కరణ

**దేవరకొండ నీలగిరి వార్త**

తెలంగాణా ప్రజా పాలన దినోత్సవము సందర్బంగా దేవరకొండ పురపాలక సంఘం నందు మునిసిపల్ కమీషనర్ వై. సుదర్శన్ జాతీయ పతాక ఆవిష్కరణ చేయడం జరిగింది. అనంతరం స్వచ్ఛ ప్రతిజ్ఞ చేయించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో మాజీ మునిసిపల్ చైర్మన్ ఆలంపల్లి నర్సింహా, వైస్ చైర్మన్ రహత్ అలీ, మాజీ కౌన్సిలర్ గాజుల మురళి, నాయకులు మంజ్య నాయక్, సైదులు, మునిసిపల్ సానిటరీ ఇన్స్పెక్టర్ శంకర్ గౌడ్, అసిస్టెంట్ ఇంజనీర్ రాజు, మేనేజర్ రాకేష్, అన్ని విభాగాల అధికారులు, వార్డు అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.



# దేవరకొండ ఎంపీడీవో కార్యాలయంలో జాతీయ పతాకావిష్కరణ

**దేవరకొండ నీలగిరి వార్త**

ప్రజాపాలన దినోత్సవం పురస్కరించుకొని బుధవారం దేవరకొండ ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో డానియల్ జాతీయ పతాకావిష్కరణ గావించారు . తెలంగాణ రాష్ట్రం ప్రజా పాలన భాగంగా సెప్టెంబర్ 17న జాతీయ పతాకావిష్కరణ చేయాలని ప్రభుత్వాన్ని నిర్ణయించిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవరకొండ మార్కెట్ కమిటీ చైర్మన్ నాయని జమున మాధవరెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ అలంపల్లి నరసింహ, మారపాకుల సురేష్ గౌడ్,మాజీ కౌన్సిలర్ పొన్నబోయిన భూదేవి సైదులు, లచ్చి రామ్ నాయక్, లయన్స్ క్లబ్ ఆఫ్ మిత్ర దేవరకొండ ప్రెసిడెంట్ ఇడం రాములు ,వివిధ ప్రభుత్వ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.



# ఆర్డీవో కార్యాలయంలో జాతీయ పతాకావిష్కరణ

## జాతీయ పతాకాన్ని ఎగరవేసిన ఆర్డీవో రమణారెడ్డి

**దేవరకొండ నీలగిరి వార్త**



ప్రజా పాలన దినోత్సవం పురస్కరించుకొని దేవరకొండ ఆర్డిఓ కార్యాలయంలో బుధవారం జాతీయ పతాకాన్ని ఆర్డీవో రమణారెడ్డి పతాకావిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఆర్డీవో రమణారెడ్డి మాట్లాడుతూ ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 17న ప్రభుత్వ కార్యాలయంలో జాతీయ పతాకాన్ని ఎగరవేస్తామని తెలిపారు. ప్రజా పాలన దినోత్సవం జరిపినట్లు ఆయన తెలిపారు. జరిగిన కార్యక్రమంలో నయా తాసిల్దార్ అయ్యబ్ ఖాన్, హరీష్ రెడ్డి, అధికారులు,కార్యాలయ సిబ్బంది అధికారులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జన్మదిన వేడుకలు

## నాయకులు కార్యకర్తల తో కలిసి కేక్ కట్ చేసిన సంకినేని వెంకటేశ్వర రావు

**నీలగిరి వార్త, సూర్యాపేట:-**

ప్రధానమంత్రి నరేంద్ర మోడి జన్మదిన వేడుకలను నియోజకవర్గ కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ శాసనసభ్యులు సంకినేని వెంకటేశ్వరరావు కేక్ కటింగ్ చేసి ప్రధానమంత్రి నరేంద్ర మోడికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా సంకినేని మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గత 11 సంవత్సరాలు నుంచి అత్యద్భుతమైన పరిపాలన అందిస్తూ పేద ప్రజలకు అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తూ భారతదేశము యొక్క జిడిపిని పెంచడమే కాకుండా పటిష్టమైన ఆర్థిక వ్యవస్థగా ప్రపంచంలో నాలుగవ ఆర్థిక శక్తిగా దేశం ఎదగడానికి కృషి చేశారని అన్నారు. ప్రధానమంత్రి నాయకత్వంలో భారతదేశం ప్రపంచంలో బలమైన శక్తిగా ఎదిగిందని,మన రక్షణ వ్యవస్థ నేడు ప్రపంచంలో బలమైన శక్తిగా మారిందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ జుట్టుకొండ సత్యనారాయణ, అసెంబ్లీ కన్వీనర్ కర్నాటి కిషన్, జిల్లా ప్రధాన కార్యదర్శి సలిగంటి వీరేంద్ర, మైనారిటీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి ఎండి అబీద్, జిల్లా ఉపాధ్యక్షులు చలమల్ల నరసింహ, జిల్లా కార్యదర్శి సలిగంటి శ్రీనివాస్, జిల్లా కోశాధికారి పగిళ్ల సుసింధర్ రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధులు పలస మల్సూర్ గౌడ్, అయితగాని జానయ్య గౌడ్, మండల పార్టీ అధ్యక్షులు అలుగుబెల్లి సైదిరెడ్డి, సంధ్యాల సైదులు, మాధవరపు అనిల్, తాళ్లపల్లి మధు, కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు ధరావత్ శ్రీనివాస్ నాయక్, జిల్లా కౌన్సిల్ సభ్యులు పందిరి రామ్ రెడ్డి, పేర్వాల లక్ష్మణరావు, ఉప్పు శ్రీనివాస్ మరియు పట్టణ మండల నాయకులు పాల్గొన్నారు.

తెలంగాణ విమోచన దినోత్సవం వేడుకలు బిజెపి ఆద్వర్యంలో తెలంగాణ విమోచన దినోత్సవం వేడుకలను ఘనంగా నిర్వహించారు. జిల్లా కేంద్రం లో జరిగిన కార్యక్రమం లో మాజీ శాసనసభ్యులు సంకినేని వెంకటేశ్వర రావు జాతీయ జెండా ను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో పలువురు బిజెపి నాయకులు పాల్గొన్నారు.





# భారతదేశాన్ని సూపర్ పవర్ గా మార్చడమే మోదీ లక్ష్యం



**బిజెపి వరంగల్ జిల్లా అధ్యక్షుడు గంట రవికుమార్**

**పలుచోట్ల రక్తదాన శిబిరాలకు ప్రారంభోత్సవం**

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

భారతదేశ సూపర్ పవర్ గా తీర్చిదిద్దడమే లక్ష్యంగా ప్రధాని నరేంద్ర మోడీ అహర్నిశలు శ్రమిస్తున్నారని బిజెపి వరంగల్ జిల్లా అధ్యక్షుడు గంట రవికుమార్ పేర్కొన్నారు. బుధవారం ప్రధాని మోదీ జన్మదినాన్ని పురస్కరించుకొని పలు సేవా కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా రవికుమార్ మాట్లాడుతూ దేశంలోని ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందరమే లక్ష్యంగా కేంద్రం ముందుకు సాగుతోందని పేర్కొన్నారు. ముఖ్యంగా రైతు సంక్షేమమే ధ్యేయంగా మోడీ ప్రభుత్వం ముందుకు సాగుతోందని వెల్లడించారు. ఇందులో భాగంగానే అమెరికా ఎంత ఒత్తిడి చేసినా రైతుకు నష్టం కలిగించే పరికరాలను దిగుమతి చేసుకునేందుకు నిరాకరిస్తున్నారని వెల్లడించారు. దీంతో కక్ష కట్టిన అమెరికా ఇండియాపై ఎన్ని టారీఫ్ లు విధించినా భయపడకుండా రైతు క్షేమం కోసం పాటుపడుతున్నారని వివరించారు.ప్రధాని మోదీ జన్మదినం సందర్భంగా నేటి నుంచి గాంధీ జయంతి లాల్, బహదూర్ శాస్త్రి జయంతి ఆయన అక్టోబర్ రెండు వరకు సేవాపక్ష కార్యక్రమాలను జిల్లా కన్వీనర్ కనుకుంట్ల రంజిత్, కో కన్వీనర్లు కర్నే రవీందర్, కొంతం సంగీత్ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా ముమ్మరంగా నిర్వహిస్తున్నట్టు పేర్కొన్నారు. ఇందులో భాగంగానే బీజేపీ నేతలు బుధవారం పలుచోట్ల రక్తదాన శిబిరాలను ఏర్పాటు చేశామని తెలిపారు. రక్తదానానికి యువత ముందుకు రావడం ఆనందంగా ఉందని రవికుమార్ వెల్లడించారు. భారతదేశ సంస్కృతి సంప్రదాయాలను నరేంద్ర మోడీ ప్రపంచానికి చాటుతూ, దేశ గొప్పతనాన్ని తెలియజేస్తున్నారని తెలిపారు. ఎప్పటికైనా ప్రపంచానికి విశ్వ గురువుగా భారత్ నిలవడం ఖాయమని, అది నరేంద్ర మోడీ తోనే సాధ్యమని స్పష్టం చేశారు.

రాష్ట్రంలో అభివృద్ధి పూర్తిగా పడకేసిందని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజా సమస్యలను గాలికి వదిలేశారని ఆరోపించారు. ఇప్పటికిప్పుడు స్థానిక ఎన్నికలు వస్తే కాంగ్రెస్ రాష్ట్రంలో పూర్తిగా గల్లంతు అవుతుందన్న భయంతోనే స్థానిక ఎన్నికలను నిర్వహించకుండా కుంటి సాకులతో తాత్సారం చేస్తున్నారని ఆరోపించారు. ఎప్పుడు స్థానిక సంస్థల ఎన్నికలు వచ్చినా అధిక సీట్లను బిజెపి గెలుచుకోవడం ఖాయమని గంట రవి స్పష్టం చేశారు. ఫీజు రీయింబర్స్మెంట్ ఇవ్వలేమని రాష్ట్ర ప్రభుత్వం చేతులెత్తేయడం సిగ్గుచేటని రవికుమార్ ధ్వజమెత్తారు. సర్కారు చేతగానితనంతో వేలాది మంది విద్యార్థుల భవిష్యత్తు రోడ్డుపై పడిందని ఆరోపించారు. బకాయిలు చెల్లించకుంటే కళాశాలలను బంద్ చేస్తామని కళాశాలల యాజమాన్యాలు హెచ్చరిస్తున్నా డబ్బులు లేవంటూ నిర్లక్ష్యంగా వ్యవహరించడం విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడడమేనని విమర్శించారు.

# ముదిగొండలో ప్రజా పాలన దినోత్సవం

**అన్ని కార్యాలయాల్లో జాతీయ జెండా ఎగరవేత**

**ముదిగొండ నీలగిరి వార్త సెప్టెంబర్ 17.**



ముదిగొండ, ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా ముదిగొండ మండలంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో జాతీయ జెండా ఎగరవేత కార్యక్రమాలు జరిగాయి. మండలంలోని వివిధ విభాగాల అధికారులు తమ తమ కార్యాలయాల్లో ఈ కార్యక్రమాలను నిర్వహించారు.తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ సునీతా ఎలిజబెత్ ప్రధానంగా జాతీయ జెండాను ఎగరవేశారు. ఈ సందర్భంగా ఆయన "ప్రజా పాలనలో పారదర్శకత మరియు జవాబుదారీతనం ముఖ్యం" అని ప్రతిపాదించారు.మండల పోలీస్ స్టేషన్లో ఎస్ఐ హరిత, మండల పరిషత్ కార్యాలయంలో స్పెషల్ ఆఫీసర్ విజయలక్ష్మి, వ్యవసాయ కార్యాలయంలో ఏఈఓ సరిత, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారులు డాక్టర్ అరుణాదేవి మరియు డాక్టర్ ధర్మేందర్, పశు వైద్యాధికారులు డాక్టర్ అశోక్ మరియు డాక్టర్ రమేష్ బాబు వారి వారి కార్యాలయాల్లో జెండా ఎగరవేత నిర్వహించారు.ముదిగొండ సొసైటీ చైర్మన్ తుపాకు యలగొండ స్వామి, వివిధ గ్రామ పంచాయతీల కార్యదర్శులు, వ్యవసాయ అధికారులు మరియు పాఠశాల ప్రధానోపాధ్యాయులు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమం ద్వారా మండలంలోని అన్ని ప్రభుత్వ విభాగాల అధికారులు ప్రజా సేవకు మరోసారి నిబద్ధతను ప్రకటించారు. ప్రజా పాలన దినోత్సవం ప్రజలకు సమర్పించే సేవల గురించి అవగాహన కల్పించడంలో సహాయపడుతుందని అధికారులు తెలిపారు.

# త్యాగమూర్తుల త్యాగఫలమే జరుపుకుంటున్న ప్రజా పాలన దినోత్సవం

**- రాష్ట్ర మంత్రి కొండా సురేఖ**

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**



అనేకమంది త్యాగమూర్తుల త్యాగఫలమే నేడు మనం సంతోషంగా జరుపుకుంటున్న ప్రజాపాలన దినోత్సవం అని రాష్ట్ర అటవీ,పర్యావరణ,దేవాదాయ ధర్మాదాయశాఖ మంత్రివర్యులు కొండా సురేఖ అన్నారు.ఈరోజు వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని అజంజాహి గ్రౌండ్ లో కొత్త కలెక్టరేట్ ఐ డి ఓ సి పక్కన నిర్వహించిన "తెలంగాణ ప్రజా పాలన దినోత్సవ" వేడుకల్లో తెలంగాణ రాష్ట్ర మంత్రి కొండా సురేఖ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అనంతరం జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, తెలంగాణ కోసం ప్రాణత్యాగం చేసిన అమరులకు నివాళులర్పించి, అమరవీరుల స్థూపానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. తర్వాత జాతీయ గీతం తెలంగాణ గీతాన్ని ఆలపించారు. ఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ సెప్టెంబర్ 17 తెలంగాణ చరిత్రలో కీలకమైన రోజు అని పేర్కొన్నారు. తెలంగాణ ప్రాంతం భారతీయ యూనియన్‌లో చేరి ప్రజా పాలన ప్రారంభమై 77 సంవత్సరాలు పూర్తై 78వ సంవత్సరం అడుగుపెడుతున్న సందర్భంగా ప్రజా ప్రతినిధులు, అధికారులు, పాత్రికేయులు, కార్మికులు, కర్షకులు, విద్యార్థులు జిల్లా ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలిపారు.రాచరిక వ్యతిరేక పోరాటంలో దొడ్డి కొమురయ్య, చాకలి ఐలమ్మ, బండి యాదగిరి వంటి నాయకుల స్ఫూర్తితో తెలంగాణ ఉద్యమం బలపడిందని గుర్తుచేశారు.అనేకమంది త్యాగమూర్తుల త్యాగఫలమే నేడు మనం సంతోషంగా జరుపుకుంటున్న ప్రజా పాలన దినోత్సవం అని రాష్ట్ర పర్యావరణ అటవీ దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు. రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడి ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేసిందని, జిల్లాలో 8871 ఇందిరమ్మ ఇండ్లను మొదటి విడత మంజూరు చేశామని ప్రధానమంత్రి కిసాన్ యోజన పథకం ద్వారా 14 కోట్ల రూపాయలకు రైతులకు ఖాతాలో జమ చేశామని రైతు నేస్తం కార్యక్రమాలలో రైతులకు వ్యవసాయ శాస్త్రవేత్తల సహకారంతో సలహాలు అందిస్తూ వ్యవసాయాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నామని, జిల్లాలో మామునూరు ఎయిర్పోర్ట్ వరంగల్ టెక్స్టైల్ పార్క్ తో పాటు వరంగల్ రెండో రాజధాని అభివృద్ధి కోసం 4962 కోట్ల రూపాయలు కేటాయించామని, ఆడపిల్లల ఆరోగ్య విషయంలో శ్రద్ధ వహించి భేటీ బచావో బేటి పడావో కార్యక్రమాన్ని బలోపేతం చేస్తున్నామని జిల్లాలో సాగునీరు అందించేందుకు జిల్లా వ్యాప్తంగా ఖరీఫ్ రబీ సీజన్లో రైతులకు కాలువల ద్వారా నీళ్లు అందిస్తున్నామని రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజా సమస్యల పరిష్కారానికి కట్టుబడి ఉందని, పథకాలు వేగంగా అమలు చేస్తున్నామని తెలిపారు.

# ప్రజారోగ్యం పట్ల ఆసుపత్రులు అంకితభావంతో పని చేయాలి

**డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క మల్లు**

**ఆసుపత్రుల క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ నిబంధనలు పాటించాలి**

**ప్రైవేట్ ఆస్పత్రులను వైద్య అధికారులు తనిఖీ చేయాలి**

**ప్రైవేట్ ఆస్పత్రులలో వైద్య సేవలు పట్ల సమీక్ష నిర్వహించిన డిప్యూటీ సిఎం**

**ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి, సెప్టెంబర్ 17:**



ప్రజారోగ్యం పట్ల ఆసుపత్రులు అంకిత భావంతో పని చేయాలని డిప్యూటీ సిఎం. భట్టి విక్రమార్క మల్లు స్పష్టం చేశారు. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్కమల్లు బుధవారం పోలీస్ కమీషనర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, సిపి సునీల్ దత్, వైద్య అధికారులతో కలిసి వైద్య ఆరోగ్యశాఖపై సమీక్షించారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ జిల్లాలో ఉన్న ప్రభుత్వ, 627 ప్రైవేట్ ఆసుపత్రులు ప్రజలకు అంకితభావంతో మంచి సేవలు అందించాలని అన్నారు. ఆరోగ్యశ్రీ ద్వారా ప్రజలకు మంచి సేవలు అందించాలన్న సంకల్పంతో ప్రభుత్వం ఎన్ని అవాంతరాలొచ్చినా ప్రజలకు ఇబ్బంది కావొద్దన్న ఆశయంతో చాలా ఆసుపత్రు లను ఆరోగ్య శ్రీ నెట్ వర్క్ హాస్పిటల్స్ పరిధిలో చేర్చుకొని జిల్లా స్థాయిలో కో–ఆర్డినేటర్ ల ద్వారా మానిటరింగ్ చేస్తూ కోట్ల రూపాయల బడ్జెట్ ను కేటాయించిందని అన్నారు. పేద ప్రజలకు వైద్య సేవలు అందిస్తున్న ఇన్స్టిట్యూట్లు, ఆసుపత్రులు ఆధునిక సౌకర్యాలతో పాటు క్లినికల్ ఎస్టాబ్లీష్మెంట్ చట్టం ప్రకారం నియమ నిబంధనలు తప్పక పాటించాలని అన్నారు. ప్రతి ప్రైవేట్ ఆసుపత్రి పోల్యూషన్ బోర్డ్ సర్టిఫికెట్, బయో మెడికల్ వేస్ట్ మేనేజ్మెంట్ లో నాణ్యతలు పాటించాలని, పేషంట్ కు, పేషంట్ తో పాటు వచ్చేవారికి ఆసుపత్రు లలో కనీస సౌకర్యాలు తప్పక కల్పించాలని, వైద్య సేవలకు, సర్జరీలకు తీసుకునే చార్జెస్ ను రాక్ రేట్స్ చార్ట్ ప్రజలకు కనపడే విధంగా అందుబాటులో ఉంచాలని అన్నారు. వైద్యశాఖ అధికారులు మరో వారం రోజుల పాటు కనీస అవసరాలు, ట్రీట్మెంట్ ప్రోటోకాల్ పద్ధతి, క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ చట్టం నియమ, నిబంధనలు ప్రైవేట్ ఆసుపత్రులు పాటిస్తున్నారా లేదా అని తనిఖీలు చేయాలని, ప్రజలకు సరైన వైద్యం అందించని, కనీస వసతులు లేని ఆసుపత్రులను, ప్రజల నుండి ఆరోపణలు వచ్చిన ఆసుపత్రులను గుర్తించి రూల్స్ కు విరుద్ధంగా ఉన్న వాటిపై చర్యలు తీసుకోవాలని, వైద్య అధికారులు అప్రమత్తంగా వుండాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి తెలిపారు. ఈ సమీక్షా సమావేశంలో అదనపు కలెక్టర్ డా.పి.శ్రీజ, జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డా.బి.కళావతి బాయి, గవర్నమెంట్ హాస్పటల్ మెడికల్ సూపరింటెండెంట్ డా.నరేందర్, డిప్యూటీ డి.ఎం.హెచ్.ఓ. డా.చందు నాయక్, ఆరోగ్యశ్రీ జిల్లా మానేజర్ శ్రీనివాస్ , సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మహిళల ఆరోగ్యానికి స్వస్త్ నారి స్వశక్త్ పరివార్ అభియాన్

**ముదిగొండ నీలగిరి వార్త సెప్టెంబర్. 17**



ముదిగొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారి అంకం అరుణాదేవి మాట్లాడుతూ స్వస్త్ నారి స్వశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమాన్ని ఈ నెల 17 నుంచి అక్టోబర్ 2 వరకు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.జిల్లా వైద్య ఆరోగ్య శాఖ సూచనల మేరకు ప్రతి మహిళ ఈ కార్యక్రమంలో పాల్గొనేలా కృషి చేస్తున్నామని చెప్పారు. మహిళల ఆరోగ్యాన్ని కాపాడి వారి కుటుంబాలను బలోపేతం చేయడమే ఈ కార్యక్రమం లక్ష్యమని వివరించారు.మహిళలకు అవగాహన కల్పించడం, సమహానుకూల వైద్య సేవలు అందించడం, పౌష్టికాహారాన్ని ప్రోత్సహించడం ప్రధాన ఉద్దేశమని తెలిపారు. రెండు వారాల పాటు ప్రత్యేక వైద్య శిబిరాలు నిర్వహించి మహిళలకు ప్రత్యేక వైద్య సేవలు అందిస్తామని చెప్పారు.ఈ కార్యక్రమంలో ఆరోగ్య కేంద్ర సిబ్బంది పాల్గొన్నారు.

# అంగన్‌వాడి టీచర్లకు పోషణపై శిక్షణ ప్రారంభం

**ముదిగొండ నీలగిరి వార్త సెప్టెంబర్ 17.**



ముదిగొండ. పోషణ బీ పడాయి బీ జాతీయ కార్యక్రమం లో భాగంగా అంగన్‌వాడి టీచర్లకు కేంద్ర స్థాయి కరిక్యులం పై మూడు రోజుల శిక్షణ ప్రారంభమైంది.బుధవారం జరిగిన కార్యక్రమంలో పిల్లల ఆరోగ్యం, ఎదుగుదల, పోషణ ప్రాధాన్యం గురించి వివరించారు. కార్యక్రమంలో ఏసీడీపీఓ జి. శారద శాంతి, నోడల్ ఆఫీసర్, సూపర్వైజర్లు షాకీరా, పద్మ రాజకుమారి, ఉమారాణి పాల్గొన్నారు.అక్టోబర్ 16 వరకు పోషణ మాహ కొనసాగనుంది.

# ఆరోగ్యకరమైన కుటుంబాలు, సాధికారత సమాజ నిర్మాణమే ప్రభుత్వ లక్ష్యం

**రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి**

**వైద్య, విద్యా రంగాలకు పెద్దపీట**

**మహిళలు, పిల్లల ఆరోగ్య సంరక్షణకు మెరుగైన సేవలు అందించాలి**

**స్వస్థ నారీ.. సశక్తి పరివార్ కార్యక్రమాన్ని ప్రారంభించిన మంత్రి**

**ఖమ్మం/తిరుమలాయపాలెం, నీలగిరి వార్త ప్రతినిధి, సెప్టెంబర్- 17:**

ఆరోగ్యకరమైన కుటుంబాలు, సాధికారత సమాజాల నిర్మాణం ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. స్వస్థ నారీ.. సశక్తి పరివార్ కార్యక్రమ అమలుకు పైలెట్ మండలంగా తిరుమలాయపాలెం మండలంలో బుధవారం కార్యక్రమాన్ని మంత్రి, జిల్లా కలెక్టర్, పోలీస్ కమీషనర్ లతో కలిసి తిరుమలాయపాలెం ఏరియా ఆసుపత్రి వద్ద ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం విద్య, వైద్యానికి పెద్ద పీట వేస్తుందని అన్నారు. ఈ రెండు రంగాలకు పుష్కలంగా నిధులు వెచ్చించి, పేదవారిప్రభుత్వం ఆడబిడ్డలకు అన్ని విధాలుగా అండదండలు అందిస్తుందన్నారు. ప్రధానమంత్రి ఆలోచనలకు అనుగుణంగా ఆడబిడ్డలకు ఎటువంటి ఇబ్బంది, బాధలు లేకుండా రాష్ట్ర ప్రభుత్వం ఆదుకుంటుందన్నారు. విద్య, వైద్యానికి అధిక ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు. వైద్యాధికారులు, సిబ్బంది దేవుళ్ళతో సమానమని, భగవంతుని రూపమని, రోగులకు అందుబాటులో ఉంటూ, మెరుగైన సేవలు అందించాలన్నారు. పేదవారికి, ధనికులతోపాటు మెరుగైన వైద్య సేవలు అందాలన్నారు. తిరుమలాయపాలెం ఏరియా ఆసుఅత్రి 30 పడకల నుండి 50 పడకలకు అప్ గ్రేడ్ అయిందన్నారు. ఆసుపత్రిలో క్రొత్త స్కానింగ్, ఎక్స్-రే మిషన్లు, డెంటల్ చెయిర్ నెలాఖరుకు ఏర్పాటుచేయనున్నట్లు మంత్రి తెలిపారు. మహిళలు, పిల్లల ఆరోగ్య సంరక్షణకు చేపట్టిన ఈ కార్యక్రమం 15 రోజుల కార్యక్రమంలా కాకుండా చిత్తశుద్ధి తో చేపట్టాలని మంత్రి అన్నారు. జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ, స్వస్థ నారీ - సశక్తి పరివార్ కార్యక్రమాన్ని ఒక ఉద్యమంలా చేపట్టాలన్నారు. ఇట్టి కార్యక్రమం సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 2 వరకు చేపడతారని అన్నారు. ఆశాలకి లక్ష్యాలను ఇచ్చి, ప్రతి ఒక్క మహిళ, పిల్లలు పరీక్షలు



చేయించుకొనేలా చైతన్యం తేవాలన్నారు. కార్యక్రమంలో పోలీస్ కమిషనర్ సునీల్ దత్ మాట్లాడారు ఈ సందర్భంగా మంత్రి పోషణమాసం 2025 కు సంబంధించి రూపొందించిన పోస్టర్ ను ఆవిష్కరించారు. మంత్రి, మండలానికి చెందిన 21 మంది కళ్యాణలక్ష్మి/షాదీముబారక్ లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేశారు. అంతకుముందు మంత్రి, ఏరియా ఆసుపత్రి తనిఖీ చేశారు. ఫార్మసీ, ఏఎన్సి ఓపి, మెడికల్ ఓపి, క్యాజువాలిటి విభాగాలను సందర్శించి, రోగులకు అందుతున్న సేవలను అడిగి తెలుసుకున్నారు. రోగులతో మంత్రి ఆసుపత్రి లో అందుతున్న సేవల గురించి అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రి భవనంలో లీకేజుల మరమ్మత్తులు వెంటనే చేపట్టాలన్నారు. ఆసుపత్రిలో కావాల్సిన సదుపాయాల గురించి అడిగి తెలుసుకున్నారు. అన్ని సదుపాయాల కల్పన చేయనున్నట్లు, మెరుగైన సేవలతో ప్రభుత్వ ఆసుపత్రుల పట్ల ప్రజల్లో నమ్మకం కల్గించాలన్నారు. మంత్రి పర్యటన లో 1 కోటి 50 లక్షలతో చేపట్టనున్న తిరుమలాయపాలెం– ముల్కలపల్లి హై లెవల్ బ్రిడ్జి అప్రోచ్ మరమ్మత్తు పనులకు శంఖుస్థాపన చేశారు. ఏ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి, డిసిహెచ్ఎస్ డా. రాజశేఖర్, డిప్యూటీ డిఎం%ఊ%హెచ్ఓ డా. చందు నాయక్, వైద్యాధికారులు డా. కృపా ఉషశ్రీ, డా. శ్రీనివాసరావు, డా. వైదేహి, జిల్లా వ్యవసాయ అధికారి పుల్లయ్య, పీఆర్ ఎస్ఇ వెంకట్ రెడ్డి, డివిజనల్ పంచాయతీ అధికారి రాంబాబు, తిరుమలాయపాలెం మండల తహసీల్దార్ విల్సన్, ఎంపిడివో సిలార్ సాహెబ్, శ్రీనివాసరావు, అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా విశ్వకర్మ మహా యజ్ఞం

**- వేలాదిమందికి మహా అన్నదానం**

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

వరంగల్ తూర్పు నియోజకవర్గం లోని అండర్ రైల్వే గేట్ ఖమ్మం ప్రధాన రహదారి నాగేంద్ర నగర్ లో బుధవారం శ్రీశ్రీశ్రీ మద్విరాట్ విశ్వకర్మ భగవాన్ జయంతి సందర్భంగా విశ్వకర్మ మహా యజ్ఞాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు.విశ్వ మానవాళి శాంతి కోసం ఈ యజ్ఞాన్ని ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు వేదమంత్రాల సాక్షిగా వైభవంగా నిర్వహించారు. అనంతరం వేలాది మందికి మహా అన్నదానాన్ని నిర్వహించారు.గత పది సంవత్సరాలుగా విశ్వకర్మలు విశ్వకర్మ మహా యజ్ఞాన్ని నిర్వహిస్తూ సృష్టికి మూలమైనటువంటి విశ్వకర్మల ప్రత్యేకతను ఈ సందర్భంగా గుర్తు చేస్తున్నారు.ఈ కార్యక్రమంలో కమిటీ అధ్యక్షులు నామోజు కనకాచారి, గౌరవ అధ్యక్షులు నామోజు జగన్నాథ చారి, వర్కింగ్ ప్రెసిడెంట్ కాసోజు వెంకటాచారి, ఉపాధ్యక్షులు చెల్లోజు రవి చారి, ప్రధాన కార్యదర్శి రాచమల్ల రామ్మూర్తి, సహాయ కార్యదర్శి కొండవర్తి వెంకటేశ్వర్లు చారి, కోశాధికారి వెలిసోజు మురళి చారి, శ్రీరామోజు రమేష్ చారి, సలహాదారులు పొనుగోటి మనోహర చారి, జూపాక నరేంద్ర చారి, కార్యవర్గ సభ్యులు నంచర్ల వీరస్వామి చారి, మహారాజు రాజు చారి, అసం బ్రహ్మచారి, సాంబమూర్తి చారి, ఆకోజు వీరస్వామి చారి, నంజర్ల ఈశ్వర చారి, కసుపాద శ్రీనివాసచారి, బాణాల రుకేంద్రాచారి ,గుగ్గిల రవీంద్ర చారి, ఎర్రోజు మణికంఠ చారి తదితరులు పాల్గొన్నారు.



Printed, Published and Owned by GUNTOJ VISHNU MURTHY, Printed at V.M. PRINTERS Plot No. 08, Shiva Shankar Colony, Kuntloor, (V) Abdulpurmet (M), Ranga Reddy District, Telangana. Published at V.M. PUBLICATIONS Plot No. 08, Shiva Shankar Colony, Kuntloor, (V) Abdulpurmet (M), Ranga Reddy District, Telangana State. Pin:501505, Editor, GUNTOJ VISHNU MURTHY, RNI NO: APTEL/31957/2009:Cell No: 9676549223.

# సద్దుల బతుకమ్మకు, దసరా ఉత్సవాలకు విస్తృత ఏర్పాట్లు చేయండి.

రాష్ట్ర అటవీ పర్యావరణ దేవాదాయ శాఖా మంత్రి కొండ సురేఖ.

నగర మేయర్, జిల్లా కలెక్టర్, సిపి, లతో కలసి సంబంధిత అధికారులతో ఏర్పాట్ల పై సమీక్షించిన మంత్రి..

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

బతుకమ్మ, దసరా పండుగ ఉత్సవాల్లో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా విస్తృత ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర అటవీ పర్యావరణ దేవాదాయ శాఖామాత్యులు శ్రీమతి కొండ సురేఖ అధికారులను ఆదేశించారు.బుధవారం కరిమాబాద్ దసరా ఉత్సవ కమిటీ ఆధ్వర్యం లో జిల్లాకలెక్టర్ డాక్టర్ సత్య శారదా అధ్యక్షతన జిల్లా యంత్రాంగం, జిడబ్ల్యూఎంసీ సంయుక్త ఆధ్వర్యంలో రంగలీల మైదానం (ఉర్సు గుట్ట) కరీమాబాద్ ప్రాంతం లో సద్దుల బతుకమ్మ, దసరా పర్వదినం సందర్భం గా నిర్వహించిన సమావేశానికి మంత్రి కొండా సురేఖ ముఖ్య అతిథి గా హాజరై నగర మేయర్ గుండు సుధారాణి నగర పోలీసు కమిషనర్ సన్ ప్రీత్ సింగ్, జిల్లా కలెక్టర్ డా సత్య శారద, బల్దియా కమీషనర్ చాహాత్ బాజ్ పాయి లతో కలసి సమీక్షించి సమర్ధ నిర్వహణకు సంబంధిత శాఖల అధికారులకు దిశా నిర్దేశం చేశారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ..తెలంగాణ ఆడపడుచులు ఎంతో భక్తి శ్రద్ధలతో తెలంగాణ సాంస్కృతి సాంప్రదాయాలు ప్రతిబింబించే విధంగా బతుకమ్మ జరుపుకుంటామని వారి సౌకర్యార్థం అవసరమగు ఏర్పాట్లు చేయాలన్నారు. బతుకమ్మ జరుపుకునే అన్ని ప్రాంతాల వద్ద మైదానం చదును, రహదారిపై గుంతలు పూడ్చాలని, డస్టింగ్, లైటింగ్, కలరింగ్, మంచినీటి సౌకర్యం తదితర మౌలిక సదుపాయాలతో పాటు చెరువులలో గుర్రెపు డెక్క తొలగించాలని,ఆయా పనులు వేగవంతంగా పూర్తి చేయాలన్నారు. బతుకమ్మ ఆట స్థలాల వద్ద ప్రతిరోజు శుభ్రం చేయాలని మునిసిపల్ అధికారులను సూచించారు.

దసరా పర్వదినం సందర్భంగా రంగలిలా మైదానంలో అంగరంగ వైభవంగా జరుపుకొనే వేడుకలకు దసరా కమిటీ కోరిన విధంగా అన్ని సౌకర్యాలు కల్పించాలని అన్నారు.తగినంత లైటింగ్ పారిశుద్ధ్యం మంచినీటి సౌకర్యం , సీటింగ్ ట్రాఫిక్ నియంత్రణ, మహిళ పురుషుల పోలీసులతో పటిష్ట పోలీసు బందోబస్తు, సిసి కెమెరాల ఏర్పాటు, నిరంతరాయ విద్యుత్ సరఫరా, నగరం నలుమూలల నుండి ప్రజలు వచ్చేలా టిఎస్ఆర్టిసి ద్వారా బస్సుల ఏర్పాటు, పార్కింగ్ , వైద్య ఆరోగ్యశాఖ ద్వారా వైద్య అంబులెన్సు , అగ్నిమాపక యంత్రం ఏర్పాటు, ఆయా చెరువుల వద్ద గజ ఈతగాళ్లను అందుబాటులో ఉంచాలన్నారు. తెలంగాణ సంప్రదాయం, తెలంగాణ సాంస్కృతి ప్రతిబింబించే విధంగా సాంస్కృతిక కార్యక్రమలు ఏర్పాటు చేయాలన్నారు. ప్రధాన అంతర్గత రహాదారులలో గుంతలను పూడ్చాలన్నారు. ఏలాంటి నిర్లక్ష్యానికి తావు లేకుండా సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో అంకిత భావంతో ఏర్పాట్లు చేయాలని మంత్రి కోరారు. ఉర్స్ తో పాటు కాశిబుగ్గ, రంగశాయిపేట, శివనగర్ లలో కూడా ఏర్పాట్లు చేయాలన్నారు. గత అనుభవాలను దృష్టిలో ఉంచుకుని విజయవంతంగా జరిగేలా ఘనంగా ఏర్పాట్లు చేయాలని మంత్రి అన్నారు. మహిళ సంఘాలచే ఫుడ్ స్టాళ్లు ఏర్పాటు చేయాలని తెలిపారు. రాష్ట్ర సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో ప్రతిరోజూ ఒక జిల్లాలో బతుకమ్మ ఉత్సవాలు పెద్దఎత్తున నిర్వహిస్తున్నారని, ఈ



నెల 21న వెయ్యి స్తంభాల దేవాలయంలో నిర్వహిస్తున్న సంబరాలకు పటిష్ట ఏర్పాట్లు చేయాలని మంత్రి సూచించారు.నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి మాట్లాడుతూ అన్ని విభాగాల అధికారుల సహకారంతో పండుగల ఏర్పాట్లను విజయవంతం చేయాలని బల్దియా కమిషనర్ ఆయా విభాగాలతో ఇప్పటికే సమావేశాలు ఏర్పాటు చేసి విజయవంతం చేయడానికి తగు సూచనలు చేయడం జరిగిందని, లైటింగ్ డస్టింగ్ బల్దియా వ్యాప్తంగా ఉన్న అన్ని చెరువుల్లో గుర్రపు డెక్క తొలగింపు గతంలో మాదిరిగా ఆలయాలకు లైటింగ్ ఏర్పాట్లు ఏర్పాట్లు చేయడం తో పాటు సద్దుల బతుకమ్మ పండుగ వరకు గుర్రపు డెక్క సకాలంలో తొలగింపుతో పాటు ప్రణాళిక ప్రకారం అన్ని ఏర్పాట్లు పూర్తి చేయుటకు జీడబ్ల్యూఎంసి ముందుకు వెళుతునన్నదని, మంత్రివర్యుల సూచన మేరకు బల్దియా తరపున చేపట్టవలసిన కార్యక్రమాలను సమీక్షించుకొని ఏమైనా అసంపూర్తి గా మిగిలియున్న పనులు ఉంటే పూర్తిచేసేలా చర్యలు తీసుకుంటామని, నగర పరిధిలోని చెరువుల వద్ద చేయాల్సిన ఏర్పాట్ల గురించి కమిషనర్ క్షేత్రస్థాయిలో పర్యటించి వేగవంతం గా పూర్తి చేయుటకు అధికారులకు సూచనలు చేశారని ఈ సందర్భంగా మేయర్ తెలిపారు.జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ సద్దుల బతుకమ్మ దసరా నిర్వహణకు చేయాల్సిన ఏర్పాట్లపై సంబంధిత శాఖల అధికారులను ఆదేశించడం జరిగిందన్నారు. బల్దియా సంబంధిత శాఖల అధికారులతో ఆయా పనులు త్వరితంగా పూర్తి అయ్యేలా చర్యలు తీసుకుంటామన్నారు. నగర పోలీస్ కమిషనర్ సందర్భంగా ప్రీత్ సింగ్ మాట్లాడుతూ వేడుకలు ప్రశాంతంగా నిర్వహించుటకు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయడంతో పాటు భారీ వాహనాలు ప్రధాన రహదారిపై రాకుండా మళ్లించడం, పార్కింగ్, సిసి కెమెరాలు చేయనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో డిసిపి సలీమా, డిఆర్ ఓ విజయలక్ష్మి, పోలీస్, ట్రాఫిక్ అడిషనల్ డిసిపి ప్రభాకర్ రావు, ఏసీపీ శుభం ప్రకాష్, స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ జితేందర్ రెడ్డి, ఇరిగేషన్, డిడబ్ల్యూ ఓ, ఎన్పీడీసీఎల్, ఫైర్, మెడికల్ అండ్ హెల్త్, తదితర శాఖల అధికారులు, కార్పొరేటర్ ప్రవీణ్ ఉర్స్, కాశిబుగ్గ, రంగశాయిపేట, శివనగర్ దసరా ఉత్సవ కమిటీ సభ్యులు సంజయ్, కుమార్ మధుసూదన్ రాంమూర్తి సందీప్,బయ్యా స్వామి తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ కమిషనరేట్ లో ఘనంగా ప్రజా పాలన దినోత్సవం

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.



వరంగల్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం -2025 ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ కమిషనరేట్ పరిపాలన భవనం ప్రాంగణంలో జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో సెంట్రల్ జోన్ డీసీపీ షేక్ సలీమా, అదనపు డీసీపీలు రవి,ప్రభాకర్ రావు, సురేష్ కుమార్ తో పాటు, ఏసీపీలు ఆర్. ఐలు, ఇన్స్ స్పెక్టర్లు, ఎస్. ఐలు ఇతర పోలీస్ విభాగాలకు చెందిన పోలీస్ అధికారులు, సిబ్బంది, పరిపాలన సిబ్బంది పాల్గొన్నారు.

## విశ్వకర్మ మహా యజ్ఞం పాల్గొన్న

భాజపా రాష్ట్ర నాయకుడు డాక్టర్ వన్నాల వెంకటరమణ

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త

వరంగల్ తూర్పు నియోజకవర్గం లోని అండర్ రైల్వే గేట్ ఖమ్మం ప్రధాన రహదారి నాగేంద్ర నగర్ లో బుధవారం శ్రీశ్రీశ్రీ మద్విరాట్ విశ్వకర్మ భగవాన్ జయంతి సందర్భంగా విశ్వకర్మ మహా యజ్ఞాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు.విశ్వ మానవాళి శాంతి కోసం ఈ యజ్ఞాన్ని ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు వేదమంత్రాల సాక్షిగా వైభవంగా నిర్వహించారు. అనంతరం వేలాది మందికి మహా అన్నదానాన్ని నిర్వహించారు.గత పది సంవత్సరాలుగా విశ్వకర్మలు విశ్వకర్మ మహా యజ్ఞాన్ని నిర్వహిస్తూ సృష్టికి మూలమైనటువంటి విశ్వకర్మల ప్రత్యేకతను ఈ సందర్భంగా గుర్తు చేస్తున్నారు.ఈ కార్యక్రమంలో భాజపా రాష్ట్ర నాయకులు డాక్టర్ వన్నాల వెంకటరమణ తో పాటు కమిటీ అధ్యక్షులు నామోజు కనకాచారి, గౌరవ అధ్యక్షులు నామోజు జగన్నాథ చారి, వర్కింగ్ ప్రెసిడెంట్ కాసోజు వెంకటాచారి, ఉపాధ్యక్షులు చెల్లోజు రవి చారి, ప్రధాన కార్యదర్శి రాచమల్ల రామ్మూర్తి, సహాయ కార్యదర్శి కొండవర్తి వెంకటేశ్వర్లు చారి, కోశాధికారి వెలిసోజు మురళి చారి, శ్రీరామోజు రమేష్ చారి, సలహాదారులు పొనుగోటి మనోహర చారి, జూపాక నరేంద్ర చారి, కార్యవర్గ సభ్యులు నంచర్ల వీరస్వామి చారి, మహారాజు రాజు చారి, అసం బ్రహ్మచారి, సాంబమూర్తి చారి, ఆకోజు వీరస్వామి చారి, నంజర్ల ఈశ్వర చారి, కసుపాద శ్రీనివాసచారి, బాణాల రుకేంద్రాచారి ,గుగ్గిల రవీంద్ర చారి, ఎర్రోజు మణికంఠ చారి తదితరులు పాల్గొన్నారు.



## తెలంగాణ విమోచన దినోత్సవాన్ని సందర్భంగా తూర్పు నియోజకవర్గంలో పలు ప్రాంతాలలో జాతీయ జెండా ఆవిష్కరణ

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

భారతీయ జనతా పార్టీ వరంగల్ జిల్లా కార్యాలయం. కాశిబుగ్గ సర్కిల్, రంగశాయిపేట సర్కిల్ భారతీయ జనతా పార్టీ వరంగల్ జిల్లా కార్యాలయం నందు మాజీ శాసనసభ్యులు వన్నాల శ్రీరాములు, జిల్లా అధ్యక్షులు గంటా రవికుమార్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వన్నాల వెంకటరమణ, రత్నం సతీష్ షా, రాష్ట్ర ఎస్సీ మోర్చా ఉపాధ్యక్షులు బన్నా ప్రభాకర్, రాష్ట్ర ఓబిసి మోర్చా కార్యవర్గ సభ్యులు బైరి మురళీకృష్ణ, జిల్లా నాయకులు సిద్ధం నరేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి బాకం హరిశంకర్, జిల్లా ఉపాధ్యక్షులు కనుకుంట్ల రంజిత్, ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షులు మార్టిన్ లూథర్, ఓబిసి మోర్చా జిల్లా అధ్యక్షులు కందిమల్ల మహేష్, బీజేవైఎం జిల్లా అధ్యక్షులు ఎర్ర గొల్ల భరత్ వీర్, జిల్లా కౌన్సిలింగ్ మెంబర్ కోమాకుల నాగరాజు,కార్యాలయ కార్యదర్శి కంది క్రాంతి, పెద్ది నవీన్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

కాశిబుగ్గ నందు సీనియర్ నాయకులు సముద్రాల పరమేశ్వర్, ఉపాధ్యక్షులు రమణారెడ్డి, నాయకులు మామిడాల సతీష్, బొడ్డు రాకేష్,కోట సతీష్, మడిపల్లి నాగరాజు, మారుమూల ప్రవీణ్ తదితర బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. రంగసాయిపేట నందు మండల అధ్యక్షులు తాళ్లపల్లి అర్జున్, జిల్లా కార్యవర్గ సభ్యులు కర్నే రవీందర్, నాయకులు బక్కి రంజిత్, అంకాల జనార్ధన్, పరమేష్, నవీన్ రెడ్డి, సురేందర్, రంజిత్ తదితరులు పాల్గొన్నారు.



## సువర్ణ కళాకారుల యువజన సంఘం ఆధ్వర్యంలో ఘనంగా విశ్వకర్మ జయంతి వేడుకలు

కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:

బుధవారం శ్రీశ్రీశ్రీ విరాట్ విశ్వకర్మ భగవాన్ ని జయంతి కావున ఆ భగవంతున్ని సువర్ణ కళాకారుల యువజన సంఘం లో ఘనంగా పూజ జరుపుకోవడం జరిగినది. ఇందులో గౌరవాధ్యక్షులు బొట్టు శ్రీనివాస్ చారి, అధ్యక్షులు శ్రీనివాస్ చారి, ఉపాధ్యక్షులు ఇటిక్యాల గోపి చారి, ప్రధాన కార్యదర్శి అమ్ముల సూర్య మోహన్ చారి, కోశాధికారి గవలపల్లి భాస్కర చారి, సహాయ కార్యదర్శి గట్టు గారి సత్యనారాయణ చారి మరియు సంఘ సభ్యులు అందరూ పాల్గొని పూజా కార్యక్రమం జరుపుకోవడం జరిగినది.



## రాజేశ్వరపురం ఎస్సి బాలుర వసతి గృహ సమస్యలను పరిష్కరిస్తాం

రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి

నేలకొండపల్లి, నీలగిరి వార్త, సెప్టెంబర్-17:

రాజేశ్వరపురం ఎస్సి బాలుర వసతి గృహ సమస్యలను పరిష్కరిస్తామని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. బుధవారం నేలకొండపల్లి మండలంలో పలు అభివృద్ధి పనుల శంఖుస్థాపన ల పర్యటన సందర్భంగా మంత్రి, వసతి గృహాన్ని సందర్శించారు. వసతి గృహంలో నీటి శుద్ధి యంత్రం ( ఆర్వో ప్లాంట్) ఏర్పాటునకు, ప్రహరీ గోడ తక్షణ నిర్మాణానికి మంత్రి హామీ ఇచ్చారు. రెండో విడతలో అదనపు గదుల నిర్మాణానికి చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు. పంచాయతీ రాజ్ శాఖ అధికారులకు ఈ దిశగా మంత్రి ఆదేశాలు జారీచేశారు. బాగా చదువుకోవాలని విద్యార్థులకు హితవు పలికారు. వసతి గృహ సమస్యలను వసతి గృహం సంక్షేమాధికారి ఎం.ఏ రవూఫ్ మంత్రి దృష్టికి తీసుకెళ్లారు.



## ప్రధాని మోడీ జన్మదిన సందర్భంగా మెగా రక్తదాన శిబిరం

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

భారతీయ జనతా పార్టీ కేంద్ర రాష్ట్ర జిల్లా కమిటీ సూచన మేరకు బుధవారం ప్రధానమంత్రి నరేంద్ర మోడీ 75వ జన్మదినం సందర్భంగా సేవ పక్షం అభియాన్ వరంగల్ జిల్లా కో కన్వీనర్ కొంతం సంగీత్ ఆధ్వర్యంలో 22వ డివిజన్ పరిధిలోని కెమిస్ట్ భవన్ లో మహా రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన బిజెపి వరంగల్ జిల్లా అధ్యక్షుడు గంటా రవికుమార్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎర్రబెల్లి ప్రదీప్ రావు, వన్నాల వెంకటరమణ, కుసుమ సతీష్, రత్నం సతీష్ షా, తదితరులు మాట్లాడుతూ ఒక సామాన్యమైన కుటుంబంలో జన్మించిన నరేంద్ర మోడీ అంచలంచలుగా ఎదుగుతూ మూడుసార్లు గుజరాత్ ముఖ్యమంత్రిగా, మరో మూడుసార్లు భారతదేశ ప్రధానిగా ఎన్నికై సమర్థవంతంగా పరిపాలన అందిస్తున్నారని అన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో భారతదేశం అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతుందని అన్నారు. కార్యక్రమంలో బిజెపి నాయకులు బాకం హరిశంకర్, తాబేటి వెంకట్ గౌడ్, కనుకుంట్ల రంజిత్ కుమార్, కర్నె రవీందర్, సిద్ధం నరేష్, రఘునారెడ్డి, కూచన క్రాంతి కుమార్, గడల కుమార్, ముంద్రాతి వెంకటేశ్వర్లు గుండా ప్రభాకర్ గుప్తా, కందకట్ల మల్లికార్జున్, విప్ప సుధాకర్, జన్ను సుబ్రహ్మణ్యం, తోట సురేష్, తదితరులు పాల్గొన్నారు.




## రక్తదాన శిబిరంలో పాల్గొన్న - డాక్టర్ వన్నాల వెంకటరమణ

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

భారత ప్రధాని నరేంద్ర మోడీ జన్మదినం సందర్భంగా భారతీయ జనతా జిల్లా పార్టీ పిలుపుమేరకు వరంగల్ జిల్లా భారతీయ జనతా పార్టీ కన్వీనర్ కొత్తం సంగీత ఆధ్వర్యంలో కొత్తవాడలోని కెమిస్ట్రీ భవన్ నందు రక్తదాన శిబిరం నిర్వహించడం జరిగింది. ఈ రక్తదాన శిబిరంలో డాక్టర్ వన్నాల వెంకటరమణ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎర్రబెల్లి ప్రదీప్ రావు పాల్గొని రక్తదానధాతలకు సర్టిఫికెట్ అందజేసి వారికి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రత్నం సతీష్ కూచిన క్రాంతి , నాగరాజు , సిద్ధం నరేష్ పటేల్ , తదితర భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది.



## రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలే బిఆర్ఎస్ బుద్ధి చెప్తారు - పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

బుధవారం హనుమకొండ లోని డిసిసి భవన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అధికారం కోల్పోయిన తరువాత బి ఆర్ ఎస్ నేతలు సత్య హరిచంద్రుల్లా మాట్లాడటం సిగ్గుచేటు అని అన్నారు.ప్రజా క్షేత్రంలో ప్రతిపక్షం కూడా ఉండాలని ప్రజలు ఎన్నుకుంటే నాటి కేసీఆర్ కనీసం ప్రతిపక్ష హోదా లేకుండా చేసిన ఘనత మీది కాదా అని ప్రశ్నించారు దళిత నాయకుడు ప్రతిపక్ష నేతగా ఉంటే ఓర్వలేని కుసంస్కారి కేసీఆర్ అని, రానున్న స్థానిక సంస్థ ఎన్నికల్లో తగిన గుణపాఠం చెబుతామని అన్నారు.ప్రజల్లో కాంగ్రెస్ ప్రభుత్వం పై విశ్వాసం లేదు అంటున్న మీరు దమ్ముంటే కెసిఆర్,కేటీఆర్,హరీష్ రావు రాజీనామా చేసి ఎన్నికల్లో గెలవండి అని సవాల్ విసిరారు.మా ప్రభుత్వం పై ప్రత్యక్ష పోరాడటం చేత గాక బీజేపీ పార్టీతో లోపాయికారి ఒప్పందం చేసుకున్న మీరు విమర్శించి దిగజారకండి అని అన్నారు. గడిచిన పార్లమెంట్ ఎన్నికల తెలంగాణ ప్రజలు ఒక్క సీటు రాకుండా టిఆర్ఎస్ ను బొంద పెట్టిన బుద్ధి మారలేదని, వీరి వ్యవహార శైలి చూసి ప్రజలు అసహ్యించుకుంటున్నారని రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఒక్క సీటు కూడా బిఆర్ఎస్ గెలవదు అన్నారు.



# 18 సంవత్సరాలు నిండిన యువత రక్తదానం చేయాలి

**వేములవాడ రూరల్ రూరల్ మండలాధ్యక్షులు బూరుగుపల్లి పరమేష్**

నీలాగిరి వార్త వేములవాడ ప్రతినిధి



రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ రూరల్ భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర విమోచన దినాన్ని పార్టీ కార్యాలయం వద్ద త్రివర్ణ పతాకం ఎగరవేసి ఘనంగా జరుపుకున్నారు అనంతరం భారత ప్రధాని నరేంద్ర మోడీ 75వ జన్మదినాన్ని కోరుట్ల బస్టాండ్ లో ఘనంగా జరుపుకోవడం జరిగింది అనంతరం వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జ్ చేన్నమనేని వికాస్ రావు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రక్తదాన శిబిరంలో వేములవాడ రూరల్ నుండి సుమారు 30 మంది కార్యకర్తలు రక్తదానంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పరమేశ్ మాట్లాడుతూ ఎందరో మహానుభావుల త్యాగాల ఫలం ఈ తెలంగాణ భూమికోసం భుక్తి కోసం సాగించిన పోరాటంలో అనేక మంది అసువులు బాసారని మలిదశ ఉద్యమంలో ఆత్మ బలిదానం చేసుకున్న ప్రతి ఒక్క తెలంగాణ ఉద్యమకారునికి నివాళి అర్పించారు అదేవిధంగా ఆపదలో ఉన్న వారికి ప్రాణదాతగా నిలిచే అరుదైన అవకాశం రక్తదానం నేటి యువత రక్తదానం చేయడంలో ముందుంటున్నారని తెలిపారు మోడీ జన్మదిన సందర్భంగా ఇలాంటి అద్భుత అవకాశాన్ని కల్పించిన చేన్నమనేని వికాస్ రావు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమానికి విచ్చేసి విజయవంతం చేసిన రూరల్ కార్యకర్తలకి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# స్వచ్ఛతాహి సేవలో జిఎం రాధాకృష్ణ

నీలగిరి వార్త ఆదిలాబాద్ ప్రతినిధి :

మంచిర్యాల జిల్లా మందమర్రి ఏరియాలోని జనరల్ మేనేజర్ కార్యాలయంలో జి.ఎం. ఎన్. రాధాకృష్ణ స్వచ్ఛ భారత్ మిషన్ లో భాగంగా స్వచ్ఛతాహి సేవ కార్యక్రమాన్ని ప్రారంభించారు. యాపిల్ పోస్ట్ ఆఫీస్ నుండి ఏరియా సివిల్ కార్యాలయం వరకు రోడ్డుకు ఆనుకొని ఉన్న పిచ్చి మొక్కలను రాధాక్రిష్ణ తీసివేశారు. స్వచ్ఛ క్యాంపెయిన్ లో భాగంగా జిఎం కార్యాలయంలో గల అవసరం లేని వ్యర్ధాలను తొలగించి ప్రతి ఒక్కరూ తమ వంతు పాత్రను పోషించాలని తెలిపారు. మహాత్మా గాంధీ ఎటువంటి భారతదేశాన్ని చూడాలని కలలు కన్నారో అది యొక్క స్వాతంత్ర రాజకీయ భారతమే కాదు అని పరిశుభ్రమైన పరిపూర్ణమైన అభివృద్ధి చెందిన దేశం కావాలని ఆయన సంకల్పించారు అని అన్నారు. దీనిని స్ఫూర్తిగా తీసుకొని స్వచ్ఛ తెలంగాణను సాధించి తద్వారా స్వచ్ఛ భారత్ ను సాధించే లక్ష్యంతో ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరుతూ ఉద్యోగుల చేత ప్రతిజ్ఞ చేపించారు.




# జిల్లా పోలీస్ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర ప్రజాపాలన దినోత్సవం

కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:

తెలంగాణ రాష్ట్ర ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా జిల్లా పోలీస్ కార్యాలయంలో జాతీయ జెండా ఆవిష్కరించిన జిల్లా ఎస్పీ శ్రీ యం.రాజేష్ చంద్ర .ఈ కార్యక్రమంలో ఏఎస్పీ బి. చైతన్య రెడ్డి, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ టి.శ్రీధర్, ఇన్స్పెక్టర్ లు రామన్, జార్జ్, శ్రీనివాస్,ఆర్.ఐ లు సంతోష్ కుమార్, నవీన్, క్రిష్ణ, ఎస్.ఐ లు, జిల్లా పోలీస్ కార్యాలయ సిబ్బంది, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



# ఈనెల27 సెప్టెంబర్ రోజున కొండ లక్ష్మణ్ బాపూజీ మండల కేంద్రంలో విగ్రహం పూజ

నీలాగిరి వార్త వేములవాడ ప్రతినిధి

రాజన్న సిరిసిల్ల జిల్లా చందుర్తి మండల కేంద్రంలో బుధవారం రోజున మార్కండేయ దేవాలయంలో మండల పద్మశాలి సంఘం సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు చిలక పెంటయ్య ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది ఈ నెల 27 సెప్టెంబర్ 2025 రోజున కొండ లక్ష్మణ్ బాపూజీ విగ్రహం మండల కేంద్రంలో నిర్మించ బడుతుంది చందుర్తి మండలంలోని అన్ని గ్రామాల నుండి పద్మశాలి బాంధవులు వచ్చి కొండ లక్ష్మణ్ బాపూజీ విగ్రహం పూజ కార్యక్రమం పాల్గొని విజయవంతం చేయగలరని కోరుతున్నాను ఈ కార్యక్రమంలో పద్మశాలి మండల కమిటీ సభ్యులు అధ్యక్షులు చిలక పెంటయ్య ఉపాధ్యక్షులు వేముల శ్రీనివాస్ గాజుల సత్తయ్య కార్యదర్శి మద్దిరాల సత్యనారాయణ సహాయకార్యదర్శి కోశాధికారి ఈగ శేఖర్ సహాయ కోశాధికారి పులి మనోహర్ మద్దిరాల కిషన్ సలహాదారులు చిలుక దేవరాజు ఆర్గనైజర్ చిలుక బాబు బైరి విజయ్ కుమార్ వాసము మల్లేశం తదితరులు పాల్గొన్నారు



# ఘనంగా ప్రజాపాలన దినోత్సవం

**ముఖ్య అతిథిగా హాజరై జాతీయ జెండాను ఎగురవేసిన ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్**

**పోలిసుల గౌరవ వందనం స్వీకరించిన ప్రభుత్వ విప్**

నీలాగిరి వార్త వేములవాడ ప్రతినిధి

ప్రజా పాలన దినోత్సవాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు జిల్లా పోలీస్ కార్యాలయం ఆవరణలో ఏర్పాటు చేసిన ప్రజా పాలన దినోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పాల్గొన్నారు ముందుగా జాతీయ జెండాను ప్రభుత్వ విప్ ఎగుర వేశారు. పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు అనంతరం ప్రభుత్వ సంక్షేమ అభివృద్ధి పథకాల పై వివరించారు



# శ్రీ రాజరాజేశ్వర కార్పెంటర్ సేవ్ సొసైటీ వేములవాడ ఆధ్వర్యంలో ఘనంగా విశ్వకర్మ జయంతి

నీలాగిరి వార్త వేములవాడ ప్రతినిధి

శ్రీ రాజరాజేశ్వర కార్పెంటర్ సేవ్ సొసైటీ వేములవాడ సంఘ భవనంలో శ్రీ విరాట్ విశ్వకర్మ జయంతి ఘనంగా జరుపుకోవడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో సంఘం అధ్యక్షులు బోగోది ఆంజనేయులు చారి ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకోవడం జరిగింది ఇట్టి కార్యక్రమానికి విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ ఐక్య సంఘం రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రధాన కార్యదర్శి సనుగుల సత్యం చారి వేములవాడ రూరల్ మండల అధ్యక్షులు చందన రవీందర్ గౌరవ అధ్యక్షులు దర్శనాల శంకరయ్య సనుగుల నాగభూషణం వేములవాడ దుర్గయ్య కొత్తపల్లి శ్రీనివాస్ దర్శనాల రాములు నాయకులు సంకోజి రామలింగం వేములవాడ వీరాచారి చందనం సతీష్ కాసర్ల కరుణాకర్ రాజూరి వెంకట చారి ఖమ్మంపల్లి వెంకటస్వామి రాజు శ్రీనివాస్ శ్రీరాముల రమేష్ పూజారి రాజూరి సత్తయ్య ఘనంగా పూజలు చేయడం జరిగింది మరియు ఇచ్చట సంఘ సభ్యులు తదితరులు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు



# వేములవాడ పట్టణ బిజెపి ఆధ్వర్యంలో ఘనంగా ప్రధాని నరేంద్ర మోది 75 వ జన్మదిన వేడుకలు

నీలాగిరి వార్త వేములవాడ ప్రతినిధి

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ రాజన్న గుడిలో బిజెపి నాయకులు జంటకోల్లగాలు మొక్కు చెల్లించి ప్రత్యేక పూజలు నిర్వహించి స్వీట్ల పంపిణీ కార్యక్రమం అనంతరం రక్తదాన శిబిరంలో వేములవాడ పట్టణం నుండి 25 మందికి పైగా రక్తదానం ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో జిల్లా బిజెపి అధ్యక్షులు రెడ్డ బోయిన గోపి పాల్గొని యువకులు స్వచ్ఛందంగా మోడీ పుట్టినరోజు సందర్భంగా రక్తదానం శిబిరాన్ని విజయవంతం చేయడం హర్షనియ మన్నారు మరియు చెన్నమనేని వికాస్ పాల్గొని రక్తదాతలకు సర్టిఫికెట్లు అందించడం జరిగింది ఈ సందర్భంగా వికాస్ మాట్లాడుతూ మోడీ పుట్టినరోజు కన్నుల పండుగగా జరుపుకు నేందుకు రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు కార్యక్రమాలు నిర్వహిస్తామని అన్నారు తదుపరి యాచకులకు అన్నదాన కార్యక్రమం పట్టణ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు పట్టణ అధ్యక్షులు రాపెల్లి శ్రీధర్ మాట్లాడుతూ కలియుగ శివాజీ హిందూ బంధువుడు ప్రపంచ దేశాలలో భారతదేశాన్ని అగ్రగామిగా నిలుపుతున్న నరేంద్ర మోడీ పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించామని తెలియజేశారు ప్రతాప రామకృష్ణ మాట్లాడుతూ నరేంద్ర మోడీ నిండు నూరేళ్లుఆయురారోగ్యాలతో భారతదేశానికి సేవలందించాలని రాజన్నను వేడుకోవడం జరిగిందని అన్నారు ఈ కార్యక్రమంలో పట్టణ కమిటీ సభ్యులు జిల్లా నాయకులు రాష్ట్ర నాయకులు బూత్ అధ్యక్షులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.




# శ్రీ రాజరాజేశ్వర కార్పెంటర్ సేవ్ సొసైటీ వేములవాడ ఆధ్వర్యంలో ఘనంగా విశ్వకర్మ జయంతి

నీలాగిరి వార్త వేములవాడ ప్రతినిధి

శ్రీ రాజరాజేశ్వర కార్పెంటర్ సేవ్ సొసైటీ వేములవాడ సంఘ భవనంలో శ్రీ విరాట్ విశ్వకర్మ జయంతి ఘనంగా జరుపుకోవడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో సంఘం అధ్యక్షులు బోగోజి ఆంజనేయులు చారి ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకోవడం జరిగింది ఇట్టి కార్యక్రమానికి విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ ఐక్య సంఘం రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రధాన కార్యదర్శి సనుగుల సత్యం చారి వేములవాడ రూరల్ మండల అధ్యక్షులు చందన రవీందర్ గౌరవ అధ్యక్షులు దర్శనాల శంకరయ్య సనుగుల నాగభూషణం వేములవాడ దుర్గయ్య కొత్తపల్లి శ్రీనివాస్ దర్శనాల రాములు నాయకులు సంకోజి రామలింగం వేములవాడ వీరాచారి చందనం సతీష్ కాసర్ల కరుణాకర్ రాజూరి వెంకట చారి ఖమ్మంపల్లి వెంకటస్వామి రాజు శ్రీనివాస్ శ్రీ రాముల రమేష్ పూజారి రాజూరి సత్తయ్య ఘనంగా పూజలు చేయడం జరిగింది మరియు ఇచ్చట సంఘ సభ్యులు తదితరులు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు




# వరద బాధిత కుటుంబాలకు డ్రై రేషన్ కిట్లు పంపిణీ

కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:

సమాజ మద్దతును హృదయపూర్వకంగా ప్రదర్శిస్తూ, విశ్వప్రగామి ట్రస్ట్ ఆధ్వర్యంలో కామారెడ్డిలో వరద బాధిత 300 కుటుంబాలకు డ్రై రేషన్ కిట్లను పంపిణీ చేసింది. ఇటీవలి వరదల తర్వాత వచ్చిన సవాలుతో, ఈ కష్ట సమయంలో వారికి సహాయపడటానికి నిత్యవసర సరుకులు అందించడం జరిగిందనీ తెలిపారు.

డ్రై రేషన్ కిట్లలో బియ్యం, పప్పులు మరియు ఇతర ప్రధాన వస్తువులతో సహా చెడిపోని ఆహార పదార్థాల జాగ్రత్తగా ఎంపిక చేయబడినవి ఉన్నాయనీ. ఈ కిట్లు బాధిత కుటుంబాల ప్రాథమిక అవసరాలను తీర్చడంలో చాలా సహాయపడతాయనీ అన్నారు. ఈ క్లిష్ట కాలంలో వారికి ఉపశమనం మరియు ఓదార్పునిస్తాయనీ అని విశ్వప్రగామి ట్రస్ట్ సంస్థ డైరెక్టర్ ప్రభుదాసు అన్నారు.విశ్వప్రగామి ట్రస్ట్ వరదల తర్వాత సమాజానికి మద్దతు ఇవ్వడానికి అవిశ్రాంతంగా కృషి చేస్తోంది. బాధిత వారికి ఉపశమనం మరియు సహాయం అందించడానికి వారి విస్తృత ప్రయత్నాలలో డ్రై రేషన్ కిట్ల పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు.రేషన్ కిట్లను పొందిన వారు విశ్వప్రగామి ట్రస్ట్ వారి దయ మరియు దాతృత్వానికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు రవి, మోజెస్, ప్రదీప్, రాజేష్, చంద్ర, తీమోతి,వెంకటేష్ పాల్గొన్నారు.




# మహనీయుల త్యాగాలు ఆదర్శం - జిఎం రాధాకృష్ణ

నీలగిరి వార్త ఆదిలాబాద్ ప్రతినిధి :

మంచిర్యాల జిల్లా మందమర్రి జనరల్ మేనేజర్ కార్యాలయంలో బుధవారం తెలంగాణ ప్రజా పాలన దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఏరియా జనరల్ మేనేజర్ ఎన్.రాధాకృష్ణ ముందుగా జాతీయ జెండా ఆవిష్కరించారు. అనంతరం స్వాతంత్ర సమరయోధులకు తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వీరులకు నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎన్.రాధాకృష్ణ మాట్లాడుతు నేడు రాష్ట్ర వ్యాప్తంగా ప్రజలు తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం జరుపుకుంటున్నారని మన స్వేచ్ఛ వెనుక ఎందరో మహనీయులు త్యాగాలు ఉన్నాయని అవి మరువలేనివి అని అన్నారు. ప్రజలను పాలనలో భాగస్వామ్యం చేసుకోవడం, ప్రజల సమస్యలకు సమాధానాలు ఇవ్వడం సమస్యలు పరిష్కరించడం, ప్రజల అవసరాలకు అనుగుణంగా పాలన సాగించడమే ముఖ్య ఉద్దేశం అని అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు నుండి ప్రభుత్వం ప్రజల ఆకాంక్షలను నెరవేర్చడానికి, పేదల సంక్షేమం, రైతుల అభివృద్ధి, విద్యార్థుల భవిష్యత్, మహిళల శ్రేయస్సు అన్నీ ప్రజల కోసం ఉండే విధంగా కార్యాచరణ జరుగుతోందని అన్నారు. ప్రజా పాలన దినోత్సవం అనేది ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా విని వాటికి తక్షణమే పరిష్కారం చూపించడానికి ఏర్పాటు చేసిన వేదిక ఇది ప్రజాస్వామ్యానికి ఉన్న అసలు ఆత్మను ప్రతిబింబిస్తుంది అని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న ఈ పద్ధతి వలన పాలనలో పారదర్శకత, బాధ్యతాయుతమైన వైఖరి పెరిగాయి అని తెలిపారు. ప్రజలు తమ సమస్యలు చెప్పుకునే వేదిక దొరకడం వలన ప్రభుత్వం పై విశ్వాసం మరింత బలపడిందని నొక్కి చెప్పారు. ఈ ప్రజా పాలన దినోత్సవం మనందరికి ఒక గొప్ప పండుగ అని అన్నారు. ఇది ప్రజలకు సమాధానం ఇచ్చే రోజు అని, ప్రజలకు పాలనలో భాగస్వామ్యం కలిగించే రోజు అని ప్రజాస్వామ్యానికి ఉత్సవం అని అన్నారు. ప్రజల సమస్యలు పరిష్కారమయ్యేలా కృషి చేయాలని పాలన అనేది ప్రజల కోసమేనని అధికారులు ఉద్యోగులు ఎల్లప్పుడూ గుర్తుంచుకోవాలని అన్నారు. అందరూ కష్టపడి పనిచేసి లక్ష్యాలను పూర్తి చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్.ఓ.టు జి.ఎం విజయ ప్రసాద్, ఏ.ఐ.టి.యు.సి ఏరియా బ్రాంచ్ సెక్రెటరీ సలేంద్ర సత్యనారాయణ, సి.ఎం.ఓ ఏ.ఐ అధ్యక్షులు రమేష్, పర్సనల్ మేనేజర్ ఎస్.శ్యాంసుందర్, డీజీఎం ఈ అండ్ ఎం ఆర్.వి.ఎస్.ఆర్.కె ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



# మున్సిపల్ కార్యాలయంలో ప్రజా పాలన దినోత్సవ వేడుకలు

నీలగిరి వార్త ఆదిలాబాద్ ప్రతినిధి :

మంచిర్యాల జిల్లా మందమర్రి పట్టణ మున్సిపల్ కార్యాలయంలో బుధవారం తెలంగాణ ప్రజా పాలన దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. మున్సిపల్ కమిషనర్ తుంగపిండి రాజలింగు ముందుగా జాతీయ జెండా ఆవిష్కరించారు. అనంతరం దేశ స్వాతంత్ర్యం కోసం పోరాటం చేసిన వీరులను తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటలు చేసి అమరులైన యోధులకు నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ తుంగపిండి రాజలింగు మాట్లాడుతూ ఆంగ్లేయులకు వ్యతిరేకంగా నిలబడి ప్రాణాలు అర్పించిన వీరులు త్యాగాలు ఆదర్శం కావాలని అన్నారు. నిజాం పాలనకు వ్యతిరేకంగా పురుడుపోసుకున్న తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో సుమారు నాలుగు వేల మంది ప్రాణాలు కోల్పోయారని వారి త్యాగాలు మరువలేనివి అని తెలిపారు. మహనీయుల త్యాగాలకు గుర్తుగా మనం ప్రతి సంవత్సరం తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం వేడుకలను ఘనంగా జరుపుకుంటున్నాం అని అన్నారు. పట్టణ అభివృద్ధి, శుభ్రత, పర్యావరణ పరిరక్షణ, మంచినీటి సరఫరా, సురక్షిత వాతావరణం మరియు బలమైన పౌర సదుపాయాలు, పక్కా రోడ్లు వంటి మొదలగు రంగాల్లో అనేక అభివృద్ధి కార్యక్రమాలు ప్రజల సహకారంతో వీటిని విజయవంతంగా అమలు చేస్తున్నాం అని అన్నారు. స్వచ్ఛ భారత్ కార్యక్రమంలో భాగంగా గాంధీ జయంతి వరకు కొనసాగిస్తున్న స్వచ్ఛహీ సేవలో భాగంగా ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధికారులు, ఉద్యోగులు పి. కృష్ణ ప్రసాద్, బి. శ్రీనివాస్, సమీర్, వసంత్, ఎన్ రాజకుమార్, బిల్ కలెక్టర్లు, ఏం. గోపికృష్ణ, బి. శ్యాంబాబు, ఏ. శిరీష్, వి. ప్రభాకర్ రెడ్డి, కుమార్, రఘురాం, పట్టణ రాజకీయ పార్టీల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# మధుయాష్కిగౌడ్ ను సీఎం రేవంత్ రెడ్డి పరామర్శ

- ఫోన్ చేసి ఆరోగ్య వివరాలు తెలుసుకున్న సీఎం..
- మధుయాష్కిగౌడ్ అస్వస్థతకు గురైనప్పటి నుంచి ఆరోగ్య పరిస్థితిపై ఎప్పటికప్పుడు మానిటరింగ్ చేసిన సీఎం
- సీఎం కి కృతజ్ఞతలు తెలిపిన మధుయాష్కిగౌడ్

**ఎల్బీనగర్ నీలగిరి వార్త :**

అస్వస్థతకు గురై గచ్చిబౌలిలోని ఏఐజి ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్, మాజీ ఎంపీ మధుయాష్కి గౌడ్ కి సీఎం రేవంత్ రెడ్డి ఫోన్ చేశారు. ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. అస్వస్థతకు గురైన కారణాలను తెలుసుకున్నారు.
మంగళవారం సెక్రటేరియట్ లో మధుయాష్కీ అస్వస్థతకు గురైన విషయం తెలుసుకున్న సీఎం .. వెంటనే స్పందించి ఏఐజి ఆస్పత్రిలో చేరేంత వరకు వారి సిబ్బంది, అధికారులకు సూచనలు చేసి మానిటరింగ్ చేశారు. ఏఐజి ఆసుపత్రి చైర్మన్ డాక్టర్ నాగేశ్వర్ రెడ్డి తోనూ సీఎం మాట్లాడి.. మధుయాష్కీ గారికి అందిస్తున్న చికిత్స పై ప్రత్యేక పర్యవేక్షణ ఉండేలా చూడాలని సూచించారు. ఈ క్రమంలో డాక్టర్ నాగేశ్వర్ రెడ్డి కూడా మధుయాష్కి గారికి అన్ని రకాల పరీక్షలను నిర్వహించి చికిత్సను అందించారు. ఈ క్రమంలో బుధవారం సాయంత్రం సీఎం రేవంత్ నేరుగా మధుయాష్కి కి ఫోన్ చేసి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకొని త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. తన ఆరోగ్య పరిస్థితిపై ఎప్పటికప్పుడు పర్యవేక్షించి.. పరామర్శించిన సీఎం రేవంత్ రెడ్డి కి మధుయాష్కి కృతజ్ఞతలు తెలిపారు.
కాగా ఏఐసీసీ తెలంగాణ ఇంచార్జి మీనాక్షి నటరాజన్ , పిసిసి అధ్యక్షులు బొమ్మ మహేష్



కుమార్ గౌడ్ , మంత్రులు ఉత్తంకుమార్ రెడ్డి , పొన్నం ప్రభాకర్ , దుద్దిల్ల శ్రీధర్ బాబు , పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి , వాకిటి శ్రీహరి , ప్రభుత్వ సలహా దారు వేం నరేందర్ రెడ్డి, తదితర రాజకీయ ప్రముఖులు ఫోన్లో పరామర్శించారు ఏఐజి లో చికిత్స పొందుతున్న మధుయాష్కి గౌడ్ ని కాంగ్రెస్ సీనియర్ నేత వి. హనుమంతరావు , ప్రొఫెసర్ కంచె ఐలయ్య , ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ , పి. వినయ్ కుమార్, మినరల్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ చైర్మన్ ఇరవత్రి అనిల్, రోడ్డు డెవలప్మెంట్ కార్పొరేషన్ మల్ రెడ్డి రాంరెడ్డి , స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డి , వక్ఫ్ బోర్డు చైర్మన్ అజమతుల్లా, కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు సునీతారావు , పలువురు నాయకులు పరామర్శించారు.

# పుల్ మామిడి కాంగ్రెస్ పార్టీ మాజీ సర్పంచ్ మాజీ మండల అధ్యక్షులు

మాణిక్ రెడ్డి మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించిన

కాంగ్రెస్ పార్టీ చేవెళ్ల నియోజకవర్గం ఇంచార్జ్. పామేన బీమ్ భరత్

**నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి నవాబుపేట్ మండలం**

నవాబ్ పేట్ మండలం పులుమామిడి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సినియర్ నాయకులు మాజీ జడ్పీటీసీ ,మాజీ సర్పంచ్,మాజీ మండల అధ్యక్షులు మాణిక్ రెడ్డి మరణ వార్త తెలుసుకొని వారి పార్థిక దేహానికి పూల మాల వేసి ఘన నివాళులర్పించిన చేవెళ్ళ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి పామెన భీమ్ భరత్ వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలుపుతూ చాలా బాధాకరం ఆయన మరణం కాంగ్రెస్ పార్టీ కి తీరని లోటు అని అన్నారు ....
ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు మేడిపల్లి వెంకటయ్య , వర్కింగ్ ప్రెసిడెంట్ సామ వెంకట్ రెడ్డి , ప్రభాకర్ రెడ్డి , భీమ్ రెడ్డి ,సంజీవ్ రెడ్డి , యూత్ కాంగ్రెస్ నాయకులు గణపురం ప్రసాద్ ,జూలకంటి శ్రీధర్ , కర్ణం రఘు , మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తలారి శేఖర్ ,నరసింహ రెడ్డి , ప్రభాకర్ రెడ్డి ,యూసఫ్ , మీరజ్ ,రాములు , పూలుమామిడి కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామ ప్రజలు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..



# ప్రజలందరూ తమ హక్కులను ఉపయోగించుకుంటూ బాధ్యతలను విస్మరించకుండా దేశ సేవకు, దేశాభివృద్ధికి పాటుపడాలి

- రాష్ట్ర శాసనసభ సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్

**నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి**

బుధవారం కలెక్టరేట్ ఆవరణలో నిర్వహించిన తెలంగాణ ప్రజా పాలన దినోత్సవానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ పోలీసుల గౌరవ వందనం స్వీకరించి జాతీయ జెండాను ఎగుర వేశారు.

ఈ సందర్భంగా ప్రజలను ఉద్దేశించి సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ మాట్లాడుతూ...సెప్టెంబర్ 17 తెలంగాణ చరిత్రలో కీలకమైన రోజని, భారత స్వాతంత్ర్య పోరాటంలో జాతీయ నాయకులు పాల్గొని బ్రిటిష్ వారి నుండి భారత జాతిని విముక్తి చేసినప్పటికీ ఆనాడు దేశవ్యాప్తంగా ఉన్న 562 సంస్థానాలలో మెజారిటీ సంస్థానాలు భారతదేశంలో విలీనమయ్యాయన్నారు. దేశమంతా 1947 ఆగస్టు 15న స్వాతంత్ర్య సంబరాల్లో కేరింతలు వేస్తుంటే హైదరాబాద్ సంస్థాన ప్రజలు స్వేచ్ఛా స్వాతంత్ర్యానికై పోరాడుతూనే ఉన్నారని సభాపతి తెలిపారు. 85 శాతం ప్రజలు మాట్లాడే స్థానిక భాషపై అణచివేత, వెట్టిచాకిరి, బానిసత్వం కొనసాగిందని మరోవైపు నిజాం ప్రైవేట్ సైన్యం మరియు రజాకార్ల దమనకాండ కొనసాగడంతో ఈ నిర్భందానికి వ్యతిరేకంగా తెలంగాణా ప్రజలు చైతన్యం అయి సాయుధ రైతాంగా పోరాటాలు చేసి ఎంతో మంది తమ ప్రాణాలు కోల్పోయారని సభాపతి ఈ సందర్భంగా గుర్తు చేశారు.రైతులను రుణ విముక్తి చేయడానికి దేశ చరిత్రలోనే మొదటిసారిగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రెండు లక్షల రూపాయల రుణమాఫీ చేసి చరిత్ర సృష్టించిందని అన్నారు.వికారాబాద్ జిల్లాలో రైతు రుణ మాఫీ పథకం క్రింద మొత్తం 1 లక్ష 358 మంది రైతన్నలకు 8 వందల 49 కోట్ల రూపాయలు రుణ మాఫీ చేయడం జరిగిందని తెలిపారు.ఇందిరమ్మ రైతు భరోసా కింద ఎకరాకు రూ.12 వేల పెట్టుబడి సాయాన్ని అందజేస్తున్నట్లు, కేవలం తొమ్మిది రోజుల్లో తొమ్మిది వేల కోట్లు రైతుల ఖాతాల్లో జమ చేయగా ఈ పథకం క్రింద వికారాబాద్ జిల్లాలో ఈ వానాకాలంలో 2 లక్షల 76 వేల 537 మంది రైతులకు గాను 363 కోట్ల 10 లక్షల రూపాయలు ఆయా రైతుల ఖాతాలో జమ చేయడం జరిగిందని ఆయన పేర్కొన్నారు.నిరుపేదల ప్రతి ఒక్కరి సొంత ఇంటి కల నిజం చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నాయకత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తోందని ఇందులో భాగంగా జిల్లాకు మంజూరైన 13 వేల 640 ఇళ్ళలో ఇప్పటివరకు 11 వేల 681 గృహాలు నిర్మించడానికి ఆమోదించడం జరిగిందని ఆయన అన్నారు.మహాలక్ష్మి పథకం క్రింద తెలంగాణ రాష్ట్రంలోని మహిళలందరికి ఆర్టీసీ బస్సులలో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించబడుచున్నదని అదేవిధంగా పేద కుటుంబాలకు 500 రూపాయలకే సబ్సిడీ వంట గ్యాస్ సిలిండర్ ను అందించి మహిళల వంటింటి కష్టాలను దూరం చేసిందని ఆయన అన్నారు.గృహ జ్యోతి పథకం కార్యక్రమం ద్వారా జిల్లాలో 200 యూనిట్ల లోపు విద్యుత్ వాడుతున్న మొత్తం 1 లక్ష 39 వేల 812 కుటుంబాలకు ఉచితంగా సరఫరా జరుగుతున్నదని ఆయన తెలిపారు.చేయూత పథకం ద్వారా వికారాబాద్ జిల్లాలో మొత్తం 1 లక్షా 9 వేల 283 మంది లబ్దిదారులకు ప్రతి నెలా 27 కోట్ల 36 లక్షల రూపాయల ఆసరా పెన్షన్లు చెల్లించబడుతోందని ఆయన అన్నారు.ఇందిరమ్మ ఆత్మీయ భరోసా క్రింద జిల్లాలో 19 వేల 888 కుటుంబాలకు 11 కోట్ల 93 లక్షల చెల్లింపులు చేయడం జరిగిందన్నారు.పేదలు కడుపునిండా, తృప్తిగా అన్నం తినాలనే మంచి మనసుతో రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి రేషన్ షాపుల ద్వారా సన్న బియ్యాన్ని ఇస్తున్నట్టు అదేవిధంగా పదేళ్ళ తరువాత అర్హులైన వారందరికీ రేషన్ కార్డులను ఇచ్చే కార్యక్రమం జరుగుతున్నదని ఆయన అన్నారు.ప్రభుత్వ వసతి గృహాలలో



ఉంటున్న విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించడానికి పది సంవత్సరాల తరువాత డైట్ ఛార్జీలను 40 శాతం, కాస్మోటిక్ ఛార్జీలను 200 శాతం పెంచడం జరిగిందని ఆయన అన్నారు. రాజీవ్ ఆరోగ్యశ్రీ వైద్య పరిమితిని 5 లక్షల రూపాయల నుంచి 10 లక్షల రూపాయలకు పెంచిందని ఆయన తెలిపారు.జిల్లాలో 235 కోట్ల రూపాయల వ్యయంతో వికారాబాద్ మెడికల్ కళాశాల, కొడంగల్ లో 125 కోట్ల రూపాయలతో ప్రభుత్వ వైద్య కళాశాల నిర్మాణంలో ఉన్నాయ ఆయన తెలిపారు.
వికారాబాద్ లో నూతన జిల్లా ఆసుపత్రిని ప్రారంభించగా, పరిగి కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ను 30 పడకల ఆస్పత్రి నుంచి 100 పడకల ఆసుపత్రిగా అప్ గ్రేడ్ చేయడానికి శంకుస్థాపన చేసుకోవడం జరిగిందన్నారు.2047 నాటికి భారతదేశ ముఖచిత్రాన్ని మార్చే గేమ్ ఛేంజర్ పాత్రలో తెలంగాణ కీలకంగా ఉండాలన్న సంకల్పంతో ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నాయకత్వం లోని ప్రజా ప్రభుత్వానిదని ఆ సంకల్పానికి దార్శనిక పత్రమే 'తెలంగాణ రైజింగ్ 2047' అని సభాపతి తెలిపారు. 2035 నాటికి ఒక ట్రిలియన్ డాలర్ ఆర్థిక వ్యవస్థగా, 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ ఆర్థిక వ్యవస్థగా తెలంగాణను మార్చే మహత్తర లక్ష్య పత్రంగా తెలంగాణ రైజింగ్ - 2047 ఉంటుందని, ఇది కేవలం ప్రణాళిక కాదు ప్రపంచ వేదికపై తెలంగాణను సగర్వంగా నిలబెట్టే సంకల్పంతో పనిచేస్తుందని ఆయన ఈ సందర్భంగా తెలిపారు. జిల్లా అభివృద్ధిలో ప్రజలు , ప్రజా ప్రతినిధులు , అధికారులను భాగస్వాములు కావాల్సిన అవసరం ఎంతైనా ఉందని సభాపతి తెలిపారు. ఈ సందర్భంగా వివిధ పాఠశాల విద్యార్థినీల సాంస్కృతిక కార్యక్రమాలు , తెలంగాణ సారధి కళాకారులు ఆలపించిన గేయాలు ఆహుతులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. విద్యార్థినీలకు స్పీకర్ చేతుల మీదుగా జ్ఞాపికలను అందజేశారు. తెలంగాణ ప్రజాపాల దినోత్సవ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, జిల్లా ఎస్పీ నారాయణరెడ్డి, తాండూర్ శాసన సభ్యులు మనోహర్ రెడ్డి, అదనపు కలెక్టర్లు లింగ్యా నాయక్, సుధీర్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ రాజేశ్వర్ రెడ్డి, బీసీసీబీ డైరెక్టర్ కిషన్ నాయక్, వివిధ శాఖల జిల్లా అధికారులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# మధుయాష్కిగౌడ్ ని పరామర్శించిన మంత్రులు వివేక్, పొన్నం

**హైదరాబాద్ నీలగిరి వార్త :**

స్వల్ప అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స పొంది ఇంటికి వచ్చిన టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్, మాజీ ఎంపీ మధుయాష్కి గౌడ్ ని మంత్రులు వివేక్ వెంకటస్వామి , పొన్నం ప్రభాకర్ గౌడ్ గార్లు.. బంజారా హిల్స్ లోని వారి నివాసానికి వచ్చి పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. తగిన విశ్రాంతి తీసుకోవాలని సూచించారు.



# గ్రామపంచాయతీ కార్యాలయంలో జాతీయ పతాకావిష్కరణ

జాతీయ పతాకాన్ని ఎగరవేసిన స్పెషల్ ఆఫీసర్ కమలాకర్

**నీలగిరి వార్త పాలకీడు**

ప్రజా పాలన దినోత్సవం పురస్కరించుకొని పాలకీడు గ్రామపంచాయతీ కార్యాలయంలో బుధవారం జాతీయ పతాకాన్ని పాలకీడు గ్రామపంచాయతీ స్పెషల్ ఆఫీసర్ కమలాకర్ పతాకావిష్కరణ చేశారు. ఈ సందర్భంగా కమలాకర్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 17న ప్రభుత్వ కార్యాలయంలో జాతీయ పతాకాన్ని ఎగరవేస్తామని తెలిపారు. ప్రజా పాలన దినోత్సవం జరిపినట్లు ఆయన తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి రాజ్ కుమార్ కార్యాలయ సిబ్బంది అధికారులు పాల్గొన్నారు.



# తాడిపూడి సొసైటీలో రైతులకు ఉచిత కంటి పరీక్షలు

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

తాళ్లపూడి మండలం తాడిపూడి గ్రామంలో బుధవారం సొసైటీ చైర్మన్ నామ వెంకట సుబ్బారావు (కొండబాబు) ఆధ్వర్యంలో సొసైటీలో మహా జనసభ నిర్వహించారు...
ఈ మహా సభలో లో గ్రామ రైతుల సమస్యలు తెలుసుకుని పరిష్కరించే విధంగా అడుగులు వేశారు.ఈ సందర్భంగా సొసైటీ అధ్యక్షులు నామ వెంకట సుబ్బారావు మాట్లాడుతూ అక్టోబర్ నెలలో తాడిపూడి గ్రామ రైతు ఉచిత కంటి పరీక్షలు నిర్వహించి ఉచితంగా కళ్ళజోళ్ళు, మందులు పంపిణీ చేస్తా అన్నారు.అలాగే నేను పదవి అధిష్టించిన రెండు నెలల వ్యవధిలోనే 25 లక్షలు రూపాయలు డిపాజిట్లు రావడం చాలా సంతోషంగా ఉంది అన్నారుఅలాగే మిగిలిన రైతులు వారి వారి స్థాయిలో డిపాజిట్లు చేసి సొసైటీ అభివృద్ధికి కృషి చేయాలన్నారు మన గ్రామ రైతులకు యూరియా కొరత లేదని , మండలంలో ఎక్కడలేనివిదమగా గ్రామానికి యూరియా తెప్పించామన్నారు..రైతులకు ఏ సమస్య వచ్చినా ..ముందుండి పరిష్కరిస్తామని రైతు బాగుంటేనే గ్రామం బాగుంటుందని గ్రామం బాగుండునే దేశం సుభిక్షంగా ఉంటుందన్నారు మన గ్రామ సొసైటీ లాభాల్లో ఉందని, నూతనంగా ఏర్పాటు చేసిన లాకర్ ను రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో సొసైటీ సెక్రటరీ బొర్రా రామచంద్రరావు, సొసైటీ డైరెక్టర్లు గొంతి వెంకట రమేష్,నామా రంగయ్య, సొసైటీ సిబ్బంది రెడ్డియ్య ,పవన్, చెన్నామణికంఠ,వీరాంజనేయులు గ్రామ టీడీపీ నాయకులు తిరుమలశెట్టి సత్యనారాయణ,సిద్ధన రాధాకృష్ణ,నామా సురేంద్ర,చింతపల్లి బుజ్జి, గ్రామ రైతులు పాల్గొన్నారు.



# జార్జి ఫార్మసీ కళాశాలలో యాంటీ ర్యాగింగ్ అవగాహన కార్యక్రమం

**మార్కాపురం, సెప్టెంబర్ 17, నీలగిరివార్త: ప్రతినిధి**

జార్జి ఫార్మసీ కళాశాలలో యాంటీ ర్యాగింగ్ అవగాహన కార్యక్రమం బుధవారం ఘనంగా నిర్వహించబడింది. విద్యార్థుల్లో ర్యాగింగ్‌పై అవగాహన పెంచడం, సత్సంబంధాల ప్రాముఖ్యతను తెలియజేయడం ఈ కార్యక్రమ ప్రధాన లక్ష్యం.కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మార్కాపురం డీఎస్పీ డా. యూ నాగరాజు , సర్కిల్ ఇన్స్పెక్టర్ పి. సుబ్బారావు , టౌన్%-%2 ఎస్ఐ డా. రాజమోహన్ రావు







హాజరయ్యారు.ఈ సందర్భంగా డీఎస్పీ డా. నాగరాజు మాట్లాడుతూ సీనియర్లు జూనియర్ల పట్ల స్నేహపూర్వకంగా ఉండాలన్నారు. ర్యాగింగ్ అనే దుష్ప్రవర్తన ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబడదు. యాంటీ ర్యాగింగ్ చట్టం ప్రకారం దోషులకు తీవ్ర శిక్షలు విధించబడతాయి. విద్యార్థులు చట్టాన్ని గౌరవిస్తూ మానవతా విలువలతో ముందుకు సాగాలి" అని అన్నారు.సర్కిల్ ఇన్స్పెక్టర్ పి. సుబ్బారావు మాట్లాడుతూ "కళాశాలలో యాంటీ ర్యాగింగ్ కమిటీ చట్టబద్ధంగా ఏర్పాటయ్యింది. ఏ విద్యార్థికైనా అసౌకర్యం కలిగే విధంగా జరిగితే వెంటనే కమిటీకి తెలియజేయాలి. ర్యాగింగ్‌కి తావులేని విద్యా వాతావరణం కోసం అందరూ కృషి చేయాలి" అని స్పష్టం చేశారు. టౌన్%-%2 ఎస్ఐ డా. రాజమోహన్ రావు విద్యార్థులు క్రమశిక్షణతో చదువులో ముందుకు సాగాలని సూచించారు.కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డా. డి. ప్రసన్న కుమార్, అకాడెమిక్ డీన్ డా. వై. సునీత, సి ఓ ఈ డా. కె. అశోక్ బాబు, ఐ క్యూ ఏ సి కోఆర్డినేటర్ ఎస్.డి. ముజీబ్ పాల్గొని తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు.
కళాశాల డైరెక్టర్ డా. అడిమూలపు సతీష్ మాట్లాడుతూ ర్యాగింగ్ లాంటి అనవసర ఆచారాలు విద్యార్థులభవిష్యత్తుకు ఆటంకం కలిగిస్తాయి. ప్రతి విద్యార్థి క్రమశిక్షణతో, పరస్పర గౌరవంతో, లక్ష్యపూరకంగా ముందుకు సాగాలి. కళాశాల వాతావరణం స్నేహపూర్వకంగా, సృజనాత్మకంగా ఉండేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి" అని సూచించారు.ఈ కార్యక్రమంలో సీనియర్ విద్యార్థులంతా ఉత్సాహంగా పాల్గొన్నారు.

# దాసోజు సాయి ప్రియ కుటుంబాన్ని పరామర్శించిన బి.ఆర్.ఎస్.పార్టీ నాయకులు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కన్నమతరెడ్డిశశిధర్ రెడ్డి"

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: సెప్టెంబర్ 17**

మునగాల:తాడువాయి పరిధిలోని ఎస్.ఎం.పేట.గ్రామంలో కరెంటు ప్రమాదంలో దాసోజు సాయిప్రియ కరెంట్ షాక్ తో మరణించారు,సాయిప్రియ మరణ వార్త విని వారికుటుంబాన్ని పరామర్శించిన బి.ఆర్.ఎస్.పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ కోదాడ.. కనుమంత రెడ్డి శశిధర్ రెడ్డి, పరామర్శించి వారికుటుంబానికి పదివేల రూపాయలు ఆర్థిక సహాయం అందించారు. వారి కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటానని.. భర్త మణికంఠ. పిల్లల్ని వారి కుటుంబసభ్యుల్ని పరామర్శించారు,వారికి వారి కుటుంబానికి భరోసా ఇచ్చారు.
ఈకార్యక్రమంలోబి.ఆర్.ఎస్.పార్టీ సీనియర్ నాయకులు. సింగిల్ విండో చైర్మన్. కందిబండ సత్యనారాయణ,మాజీ జెడ్పిటిసి కోల ఉపేందర్ రావు, కోట ఆలీ మాతంగి వెంకన్న,శశిధర్ రెడ్డి యువసేన సభ్యులు కోట వెంకన్న, రావి రవి,తదితరులు పాల్గొన్నారు.



# సబ్ కలెక్టర్ కీలక ఆదేశాలు

## బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించాలి

నీలగిరి వార్త/ మిర్యాలగూడ/ సెప్టెంబర్ 17

కొత్తగా నియమించబడిన జిపిఓలు బాధ్యతాయుతంగా తమ విధులను సమర్ధవంతంగా నిర్వర్తించాలని మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్ అన్నారు. బుధవారం స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయ సమావేశం మందిరంలో కొత్తగా నియమించబడిన జిపిఓ లకు శిక్షణ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. ప్రజా సంక్షేమం రెవిన్యూ శాఖ లక్ష్యాలను దృష్టిలో ఉంచుకొని పనిచేయాలని పలు సూచనలు చేశారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన లబ్ధిదారులకు చేరే లా అంకితభావంతో నీతి నిజాయితీతో పని చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డీఏవో శ్రీనివాస్ శర్మ, తాసిల్దార్ లో సురేష్, కృష్ణయ్య, రఘు, హేమలత, తదితరులు పాల్గొన్నారు




# హనుమకొండ జిల్లా బిజెపి కార్యాలయంలో ఘనంగా తెలంగాణ విమోచన దినం

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.



జిల్లా అధ్యక్షులు కొలను సంతోష్ రెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణ విమోచన దినోత్సవం ఘనంగా నిర్వహించబడింది. ఈ సందర్భంగా జాతీయ జెండాను ఆవిష్కరించి అమరవీరులకు నివాళులు అర్పించారు.జిల్లా అధ్యక్షులు కొలను సంతోష్ రెడ్డి మాట్లాడుతూ దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తరువాత కూడా తెలంగాణ విమోచన సులభం కాలేదు. సర్దార్ వల్లభభాయ్ పటేల్ సంకల్పం భారత సైన్యం నిర్వహించిన 'ఆపరేషన్ పోలో' కారణంగా తెలంగాణ భారతదేశంలో విలీనం అయింది. రాజాకార్లను, నిజాం పాలనను ఎదుర్కొని ప్రాణాలు అర్పించిన అమరవీరులకు మనం శిరసు వంచి నివాళులు అర్పించాలి. అనేక గ్రామాల్లో రాజాకార్లు పన్నిన క్రూరకాండలు, తెలంగాణ మహిళలపై జరిగిన దారుణాలను మనం ఎప్పటికీ మరచిపోలేం.ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వం అధికారికంగా తెలంగాణ విమోచన దినోత్సవాన్ని హైదరాబాద్‌లో నిర్వహిస్తుండగా, రాష్ట్ర ప్రభుత్వం కూడా అదే విధంగా నిర్వహించాలి. ముస్లిం ఓటు బ్యాంక్ రాజకీయాలను వదిలి ప్రజల భావాలను గౌరవించాలి" అని తెలిపారు.
ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా అధ్యక్షులు రావు పద్మ రెడ్డి , మాజీ ఎంపీ సీతారాం నాయక్ , మాజీ ఎమ్మెల్యే ధర్మారావు , జిల్లా నాయకులు భారీ సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

# బతుకమ్మ వేడుకలకు విస్తృత ఏర్పాట్లు చేయండి

## నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

బతుకమ్మ వేడుకలకు విస్తృత ఏర్పాట్లు చేయాలని నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి అధికారులను ఆదేశించారు.బుధవారం బల్దియా ప్రధాన కార్యాలయం లోని మేయర్ ఛాంబర్ లో ఇంజనీరింగ్ అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశం లో మేయర్ పాల్గొని సమర్థవంతం గా చేపట్టుటకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భం గా మేయర్ మాట్లాడుతూ హన్మకొండ పరిధి లో 26 ప్రాంతాల్లో వరంగల్ పరిధి లో 20 ప్రాంతాల్లో బతుకమ్మ వేడుకలు జరుపుకునే ప్రాంతాలను గుర్తించడం జరిగిందని ఆ ప్రాంతాల్లో బతుకమ్మ ఆడుకునేందుకు అనువుగా విద్యుత్ లైటింగ్, డస్ట్ తో పాటు రోడ్ల ప్యాచ్ వర్క్ పనులు వేగవంతం గా పూర్తి చేయాలని ప్రసిద్ధ వెయ్యి స్థంభాల ఆలయం లో కూడా ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని బతుకమ్మ ఆడే ప్రాంతాల్లో ఉండే బతుకమ్మ విగ్రహాలకు రంగులు వేయించాలని మేయర్ అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమం లో అదనపు కమిషనర్ చంద్రశేఖర్ ఈఈ రవి కుమార్ డి ఈ లు సారంగం రవికిరణ్ టి ఎం సి రమేష్ తదితరులు పాల్గొన్నారు.



# ఎస్ జి ఎఫ్ మండల జట్టుకు గురుకుల విద్యార్థులు ఎంపిక

కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:

స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ (ఎస్ జి ఎఫ్) ఆధ్వర్యంలో నిర్వహించనున్న వాలీబాల్ అండర్ 14, 17 జట్లను బుధవారం ఎల్లారెడ్డి సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో ఎంపిక పరీక్ష నిర్వహించారు . దీనిలో భాగంగా తెలంగాణ మైనార్టీ బాలుర గురుకుల పాఠశాలకు చెందిన నలుగురు విద్యార్థులు వాలీబాల్ ఎల్లారెడ్డి మండల జట్టుకు ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ మహమ్మద్ రఫత్ తెలిపారు. త్వరలో గాంధారి లోని ఏకలవ్య గురుకుల పాఠశాలలో జరిగే జిల్లా స్థాయి పోటీలో వీరు పాల్గొంటారన్నారు. ఎంపికైన నలుగురు విద్యార్థులను బుధవారం పాఠశాల పిఈటి జ్ఞానేశ్వర్, ఉపాధ్యాయులు బాలరాజ్, ప్రవీణ్, మంజూర్ ఖాన్ తదితరులు అభినందించారు.



# పేదలకు సీఎం సహాయనిధి ఒక వరప్రసాదం

## ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్

దేవరకొండ నీలగిరి వార్త

దేవరకొండ పట్టణంలోని ఎమ్మెల్యే నివాసం వ్యవసాయ మార్కెట్ యార్డులో నియోజకవర్గంలోని వివిధ మండలానికి సంబంధించిన ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను ప్రజా ప్రతినిధులతో కలిసి 306 మంది లబ్ధిదారులకు 1,13,12,200 రూపాయల విలువ గల చెక్కులను స్వయంగా పంపిణీ చేసిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజల ఆరోగ్యం కాపాడటం, పేదలకు ఆర్థిక భరోసా కల్పించడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ అన్నారు. అనారోగ్యంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న పేద ప్రజలకు సీఎం సహాయనిధి ఒక వరప్రసాదం. ఇప్పటి వరకు వందలాది కుటుంబాలు ఈ పథకం ద్వారా లబ్ధి పొందాయి.
ప్రతి అర్హుడికి సహాయం అందేలా నిరంతరం కృషి చేస్తాను అని పేర్కొన్నారు. చెక్కులు అందుకున్న లబ్ధిదారులు సంతోషం వ్యక్తం చేస్తూ, ఈ ఆర్థిక సహాయం వల్ల మా కుటుంబానికి పెద్ద ఊరట లభించింది అని అన్నారు.ఈ చికిత్స ఖర్చుల భారాన్ని తగ్గించినందుకు ఎమ్మెల్యే కి, రాష్ట్ర ప్రభుత్వానికి ప్రత్యేక ధన్యవాదాలు అని అన్నారు.
ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, వివిద అనుబంధ సంఘాల నాయకులు, నియోజక వర్గ ముఖ్య నేతలు, మాజీ జెడ్పీటీసీలు, మాజీ ఎంపీపీలు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, యూత్ కాంగ్రెస్ నాయకులు,లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.




# మెగా హెల్త్ క్యాంప్ ను ప్రారంభించిన వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

లష్కర్ సింగారం లోని యు పి హెచ్ సి లో స్వస్త్ నారీ సశక్త్ పరివార్ అభియాన్ లో భాగంగా మెగా హెల్త్ క్యాంప్ ను వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ మహిళల ఆరోగ్య పరిరక్షణకు స్వస్త్ నారీ సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమం ఎంతో దోహదపడుతుందని ఎంపీ డా.కడియం కావ్య అన్నారు. ఈ నెల 17 నుంచి అక్టోబరు 2 వరకు ఆరోగ్య శిబిరాలు నిర్వహిస్తారని చెప్పారు. మహిళలకు వివిధ రకాల స్క్రీనింగ్ పరీక్షలను నిర్వహించి, అవసరమైన వారికి తగిన వైద్య సేవలను అందించాలని వైద్యఆరోగ్యశాఖ అధికారులను ఎంపీ డా.కడియం కావ్య ఆదేశించారు. ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. అనంతరం టి.బి పేషంట్లకు ఎంపీ న్యూట్రిషన్ కిట్ల ను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్, డీఎంహెచ్ఓ డాక్టర్ అప్పయ్య, ఇతర వైద్య అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా నరేంద్ర మోడీ జన్మదిన వేడుకలు

- ప్రభుత్వాసుపత్రిలో పలువురు రక్తదానం
- ఆసుపత్రిలోని పలువురు రోగులకు పండ్ల పంపిణీ
- కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పైడి ఎల్లారెడ్డి.

కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:



భారతదేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జన్మదినం సందర్భంగా ఎల్లారెడ్డి నియోజకవర్గంలోని లింగంపేట్ మండలం నుండి ర్యాలీగా ఎల్లారెడ్డి వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. ఎల్లారెడ్డి పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేశారు. ఎల్లారెడ్డి పట్టణంలోని భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు పెద్ద ఎడ్ల నర్సింలు, తెలంగాణ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పైడి ఎల్లారెడ్డి ఆధ్వర్యంలో ఎల్లారెడ్డి పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఈ రక్తదాన శిబిరంలో భారతీయ జనతా పార్టీ చెందిన పలువురు నాయకులు రక్తదానం చేశారు. ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న రోగులకు పండ్లను పంపిణీ చేసిన రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పైడి ఎల్లారెడ్డి. అనంతరం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పైడి ఎల్లారెడ్డి మాట్లాడుతూ, తెలంగాణ విమోచన దినోత్సవం ఎందుకు నిర్వహించాలన్న దానిపై ప్రజలకు వివరించనున్నారు. గత కొన్ని సంవత్సరాలుగా ఏటా తెలంగాణ విమోచన దినోత్సవాన్ని బీజేపీ నిర్వహిస్తుంది. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు సెప్టెంబర్ 17వ తేదీని విలీన దినంగా నిర్వహించేది. అయితే బీజేపీ మాత్రం విమోచన దినోత్సవంగానే నిర్వహించాలని నిర్ణయించింది.1948లో హైదరాబాద్ సంస్థానం ఇండియన్ యూనియన్ లో విలీనం అయింది. విలీనం అయిన సెప్టెంబర్ దినోత్సవాన్ని విమోచన దినోత్సవంగా జరుపుకోవాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. 1947 ఆగస్టు పదిహేనో తేదీన దేశానికి స్వాతంత్ర్యం వచ్చినప్పటికీ హైదరాబాద్ సంస్థానం మాత్రం భారత యూనియన్ లో విలీనం కావడానికి పదమూడు నెలల సమయం పట్టింది. నాడు సర్దార్ వల్లభాయ్ పటేల్ హైదరాబాద్ సంస్థానాన్ని విలీనం చేయడంలో కీలక భూమిక పోషించారని బీజేపీ గుర్తు చేస్తూ ఏటా సెప్టెంబరు 17న విమోచన దినోత్సవంగా నిర్వహిస్తుంది అని అన్నారు.ఈ కార్యక్రమంలో, నీలం చిన్న రాజులు,రాష్ట్ర నాయకులు మురళీధర్ గౌడ్, బాణాల లక్ష్మారెడ్డి, మర్రి బాలకిషన్, బాపురెడ్డి, బత్తిని దేవేందర్, హైమా రెడ్డి, జిల్లా జనరల్ సెక్రెటరీ రవీందర్ రావు, అసెంబ్లీ కన్వీనర్ లింగారావు, పట్టణ అధ్యక్షులు అగల్ దివిటి రాజేష్, మండల అధ్యక్షులు పెద్దేడ్ల నర్సింలు, మాజీ ఎంపీపీ నక్క గంగాధర్, మాజీ అధ్యక్షులు కుచులకంటి, సతీష్, ఎస్ఎన్, రెడ్డి సీనియర్ నాయకులు ప్యాలాల రాములు,శ్రీనివాస్ మహిళా మోర్చా అధ్యక్షురాలు సుజాత,హారిక,రజిత ప్రధాన కార్యదర్శులు కుచులకంటి,శంకర్, శ్రీను, పంతుల మహేందర్,జక్కుల అశోక్ ఉపాధ్యక్షులు వంగపల్లి కాశీనాథ్, అల్లం పందరి ,సాయిలు ,కార్యదర్శి బంజపల్లి శివ,మామిడి రమేష్, జనుముల, పోచయ్య కోశాధికారి గజానంద్ యువ నాయకులు హరికృష్ణ, జంగశివ వివిధ మండలాల అధ్యక్షులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# మిర్యాలగూడ సబ్ కలెక్టర్ ఆకస్మిక తనిఖీ ఇసుక ట్రాక్టర్ సీజ్

నీలగిరి వార్త/ మిర్యాలగూడ/ సెప్టెంబర్ 17

నల్గొండ జిల్లా మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్ బుధవారం ఇసుక రీచ్ లను ఆకస్మికంగా తనిఖీలు చేశారు. ఎలాంటి అనుమతి లేకుండా అక్రమంగా రవాణా చేస్తున్న ఒక ట్రాక్టర్ను సీజ్ చేశారు. వివరాలు ఇలా ఉన్నాయి మిర్యాలగూడ మండలం తడకమళ్ళ గ్రామం నుండి ఎలాంటి అనుమతి లేకుండా ఇసుక రవాణా చేస్తున్న ట్రాక్టర్ యాద్గారిపల్లి సమీపంలో పట్టుకున్నారు. రూరల్ పోలీసులకు అప్పగించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అక్రమ కార్యక్రమాల్లో పాల్గొనకూడదని భవిష్యత్తులో నియమాలను ఉల్లగించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. సహజ వనరులను సంరక్షించడంలో ప్రజలు సహకరించాలని కోరారు. వారి వెంట డీఎస్పీ రాజశేఖర్ రాజతోపాటు మిర్యాలగూడ తాసిల్దార్ సురేష్, రూరల్ ఎస్సై లక్ష్మయ్య తదితరులు ఉన్నారు



# మునగాలమండల కేంద్రంలోఘనంగా రాష్ట్రప్రజా పాలనదినోత్సవవేడుకలు

మునగాల ప్రతినిధి నీలగిరి వార్త: సెప్టెంబర్ 17:



మునగాల:మండలకేంద్రంలోని ప్రభుత్వ కార్యాలయాల్లో, గ్రామాల్లోని పంచాయతీ కార్యాలయాలల్లో రాష్ట్ర ప్రజా పాలన దినోత్సవ వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు ఈసందర్భంగా మువ్వన్నెల జెండాను ఆవిష్కరించి జాతీయగీతం ఆలపించారు, ఇందులో భాగంగా మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో మండల ఎంపీడీవో కుంటలరమేష్ దీన్ దయాల్, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ వి సరిత, స్థానిక పోలీస్ స్టేషన్ లో ఎస్సై బి ప్రవీణ్ కుమార్, జాతీయ జెండా ఆవిష్కరించారు, ఈకార్యక్రమంలో,ఎం.పి.ఓ. నరేష్, మునగాల సొసైటీ చైర్మన్ కందిబండ సత్యనారాయణ, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కొప్పుల జయపాల్ రెడ్డి, సిపిఐ మండలకార్యదర్శి చిల్లంచర్ల ప్రభాకర్, సామాజిక కార్యకర్త గంధం సైదులు, మాజీ సర్పంచ్ చింతకాయల ఉపేందర్, రెవిన్యూ ఇన్స్పెక్టర్ పి రామారావు, ఏపీవో శైలజ, ఏ,వో బి రాజు, పంచాయతీ సెక్రెటరీ టి చంద్రశేఖర్, వివిధ కార్యాలయాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు....

# తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా వ్యవసాయ కమిషన్ చైర్మన్ కి సన్మానం

కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:

తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా మాజీ శాసనసభ్యులు వ్యవసాయ కమిషన్ చైర్మన్ కోదండరెడ్డి కామారెడ్డి విచ్చేసిన సందర్భంగా జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సన్మానించిన కామారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాజీ మున్సిపల్ చైర్మన్ కైలాస్ శ్రీనివాస గుప్తా పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు, పండ్ల రాజు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి సీనియర్ కాంగ్రెస్ నాయకులు కారంగుల అశోక్ రెడ్డి, మాజీ కౌన్సిలర్లు సయ్యద్ అన్వర్ అహ్మద్, కోయల్కర్ కన్నయ్య, రవీందర్ గౌడ్, లడ్డు, షేరు, ప్రసన్న, జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు పంపరి లక్ష్మణ్, పట్టణ మైనార్టీ సెల్ అధ్యక్షులు సిరాజుద్దీన్, రఫిక్, సర్వర్ ,సిద్ధికి, వైద్య కిషన్రావు, లక్క పత్తిని గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.



# కామారెడ్డి జిల్లా కలెక్టరేట్ లో ఘనంగా తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం

కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:



తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా కామారెడ్డి జిల్లా కలెక్టరేట్ లో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై కామారెడ్డి పట్టణంలో తెలంగాణ అమరవీరుల స్థూపం వద్ద నివాళులు అర్పించి అనంతరం కలెక్టరేట్ లో పోలీసు వందనం స్వీకరించి జాతీయ పతాకావిష్కరణ గావించి ప్రజలను ఉద్దేశించి నిజాం నిరంకుశ రాజరిక పాలనలో తెలంగాణ ప్రాంత ప్రజలు అనుభవించిన బాధలనుండి తెలంగాణ సాయుధ పోరాటం మరియు ఇతర ప్రజా ఉద్యమాల ద్వారా విముక్తి పొంది 17 సెప్టెంబర్ 1948లో పోలీస్ చర్య ద్వారా హైదరాబాద్ సంస్థానం భారతదేశంలో విలీనమై తెలంగాణ ప్రజలు పొందిన స్వేచ్ఛ స్వాతంత్రం తీరు మరియు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజా పాలన ద్వారా రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలు జిల్లాలో అమలు గురించి జిల్లా ప్రజలనుద్దేశించి ప్రసంగించిన తెలంగాణ వ్యవసాయ మరియు రైతు కమిషన్ చైర్మన్ ఎం. కోదండరెడ్డి. ఈ సందర్భంగా వివిధ పాఠశాలల విద్యార్థులచే హాస్పిటల్ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్, జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర, జిల్లా అదనపు ఎస్పీ చైతన్య రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ చంద్రకాంత్ రెడ్డి, జిల్లా కలెక్టర్ లోకల్ బాడీస్ చందర్ నాయక్, కామారెడ్డి ఆర్డిఓ వీణ, వివిధ శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ మరియు వివిధ శాఖల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.